V3 NEWS

www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
# విశ్వంభర
అక్షరం సాక్షిగా..
ఆదివారం
08-06-2025
సంపుటి : 02 | సంచిక : 33 | పేజీలు : 12 | వెల : 5/-
తెలంగాణ / ఆంధ్రప్రదేశ్







# మీ తప్పుడు నిర్ణయాలు, కక్కుర్తి వల్లే తెలంగాణకు ఈ దుస్థితి..

### హరీష్ రావుపై మంత్రి ఉత్తమ్ కుమార్ ఫైర్



**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:** కాళేశ్వరం ప్రాజెక్టుకు మేడిగడ్డ గుండెకాయ అని చెబుతున్నారని.. ఆ బ్యారేజీ ఐదేళ్లలో కేవలం 162 టీఎంసీలే ఎత్తిపోశారని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ నేత టి.హరీశ్‌రావు అవాస్తవిక ప్రచారంపై స్పందించారు. 2019లో బ్యారేజీ నిర్మాణం పూర్తయిందని.. 201920లో 61 టీఎంసీలు, 202021లో 31.82 టీఎంసీలు, 202122లో 33 టీఎంసీలు, 202223లో 25.97 టీఎంసీలు, 202324లో 8.93 టీఎంసీల నీరు కలిపి 162 టీఎంసీలు మేడిగడ్డ నుంచి ఎత్తిపోశారని ఉత్తమ్ తెలిపారు. ఇందులో మళ్లీ వరదలు రాగానే సముద్రంలోకి వదిలిన నీరు 63 టీఎంసీలని, ఐదేళ్లలో 99 టీఎంసీలతో 22 లక్షల ఎకరాలకు నీళ్లు ఎలా ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. 2022 జూలైలో వరదలకు సిరిపురం (అన్నారం) పంప్‌హౌస్ నీట మునిగిందని, అదే సంవత్సరం కన్నెపల్లి (మేడిగడ్డ) పంప్ హౌస్ బ్రెస్ట్ వాల్ కూలిందని, పంప్‌హౌస్‌లోని మోటార్లన్నీ దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ఆ సంవత్సరం 25 టీఎంసీలే ఎత్తిపోశారని, 2023 అక్టోబరు 21వ తేదీన మేడిగడ్డ బ్యారేజీ కుంగిందని పేర్కొన్నారు.

**బేషరతుగా క్షమాపణ చెప్పాలి..**

ప్రాజెక్టు నిర్మాణంలో బీఆర్ఎస్ తీసుకున్న తప్పుడు నిర్ణయాలు, కమీషన్ల కక్కుర్తితో తెలంగాణకు శాశ్వత ఆర్థిక నష్టం జరిగిందని, రాష్ట్ర ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని ఉత్తమ్ డిమాండ్ చేశారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు ప్రతిపాదించింది బీఆర్ఎస్ హయాంలోనే అని, నిర్మాణం బీఆర్ఎస్ హయాంలోనే జరిగిందని, మేడిగడ్డ కుంగింది కూడా బీఆర్ఎస్ హయాంలోనే అని తెలిపారు. ఫరక్కా బ్యారేజీని నీటి మళ్లింపు కోసం కడితే.. కాళేశ్వరం బ్యారేజీలు నిధుల మళ్లింపు కోసం నిర్మించారని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబ అవినీతికి కాళేశ్వరం బ్యారేజీలే ప్రత్యక్ష సాక్ష్యమని తెలిపారు. కాళేశ్వరం బ్యారేజీ వైఫల్యానికి ప్రధాన కారకులు కేసీఆర్, హరీశ్‌రావులే అని తెలిపారు.

**ఎత్తిపోతల కాదు.. తిప్పిపోతల పథకం..**

తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లి దాకా నీటిని గ్రావిటీతో తరలించడానికి 100 కిలోమీటర్ల ఓపెన్ కెనాల్ నిర్మాణం జరిగిందని, తుమ్మిడిహెట్టి బ్యారేజీ కడితే 100 కిలోమీటర్ల దాకా గ్రావిటీతో నీళ్లు వచ్చేవి అని ఉత్తమ్ తెలిపారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకం కాదని.. తిప్పిపోతల పథకమని విమర్శించారు. ఐదేళ్లలో 162 టీఎంసీల నీటిని ఎత్తిపోసి.. 62 టీఎంసీలను తిరిగి సముద్రంలోకి వదిలేయడానికి కట్టిన పథకమని పేర్కొన్నారు. శ్రీరాంసాగర్, శ్రీపాద ఎల్లంపల్లి, లోయర్ మానేరు, అప్పర్ మానేరు, సింగూరు రిజర్వాయర్లు బీఆర్ఎస్ హయాంలో కట్టలేదని.. ఆ ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. రాష్ట్రం ఏర్పడే నాటికే ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టు కింద రూ.6,156 కోట్లను వెచ్చించడం జరిగిందని, 2016 నాటికి రూ.11,679 కోట్లను వెచ్చించారని తెలిపారు.

**నీటి లభ్యత లేదనడం పచ్చి అబద్ధం..**

తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదని ఏ రోజు కూడా సీడబ్ల్యూసీ చెప్పలేదని.. అది పచ్చి అబద్ధమని ఉత్తమ్ స్పష్టం చేశారు. పైసల కక్కుర్తి కోసం, గత కాంగ్రెస్ ప్రభుత్వానికి పేరు రావొద్దనే కారణాలతోనే తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు ప్రాజెక్టును మార్చారని ఆరోపించారు. తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ ప్రాజెక్టు రూ.38 వేల కోట్లతో పూర్తై.. ఇప్పటికే తుమ్మిడిహెట్టి నుంచి చేవెళ్ల దాకా 17 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరు అందేదని తెలిపారు. రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం కట్టారని, తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు కొనసాగించి ఉంటే.. రూ.62 వేల కోట్లు ఆదా అయ్యేవి అని తెలిపారు. వాటితో పాలమూరురంగారెడ్డి, కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, ఎస్ఎల్బీసీ, డిండి, సీతారామ ప్రాజెక్టు, దేవాదుల ప్రాజెక్టు, ఇందిరమ్మ ఫ్లడ్ ఫ్లో కెనాల్ పూర్తయ్యేవని పేర్కొన్నారు. కమీషన్ల కక్కుర్తితో నీటిపారుదలకు తీసుకున్న అప్పులకు ఏటా రూ.16 వేల కోట్ల వడ్డీ కట్టాల్సి వస్తుందని తెలిపారు. కాళేశ్వరం అన్ని పంపులు నడిచినప్పుడు విద్యుత్ భారమే ఏడాదికి రూ.10 వేల కోట్లు అని.. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు కట్టి ఉంటే విద్యుత్ భారం కేవలం రూ.1,000 కోట్లు అయ్యేదని తెలిపారు.



## ఘనంగా స్వాతి నక్షత్ర ఉత్సవం

**విశ్వంభర, సిద్దిపేట :** రూరల్ మండలం పుల్లూరు బండ శ్రీ స్వయంభూ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో శనివారం స్వాతినక్షత్ర ఉత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఉత్సవం దేవాలయ వంశపారంపర్య అర్చకులు కలకుంట్ల రంగాచార్య, పొడిచేటి శ్రీనివాసాచార్య, రామకృష్ణ, కలకుంట్ల వెంకట్, నచికేత, సంపన్ ముదుంబై రుత్విక్, సాయికృష్ణల ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం స్వయాభూ లక్ష్మీనరసింహస్వామికి నవకళశ అభిషేకం జరిపించారు. ఉత్సవంలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## పటిష్ఠ బందోబస్తు మధ్య బక్రీద్

**- మసీదులు, ఈద్గాల వద్ద పోలీసుల నిఘా**
**-జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు**



**విశ్వంభర, మెదక్ :** బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలోని పలు మసీదుల, ఈద్గాల పటిష్ఠ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తెలిపారు. ఈ సంధర్భంగా మెదక్ పట్టణంలోని నవబ్ పేట్ లో గల ఈద్గా వద్ద అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ ఆధ్వర్యంలో బందోబస్త్ నిర్వహించగా జిల్లా ఎస్పీ పరిశీలించారు. పటిష్టమైన బందొబస్త్ ఏర్పాట్లను చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ట్రాఫిక్ మరియు పలు అంశాల గురించి పోలీస్ అధికారులకు ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ డియస్పి ప్రసన్న కుమార్, టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు, ఆర్ఐ శైలందర్ తో పాటు పోలిసు సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం



**విశ్వంభర, ఘట్కేసర్ :** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శంకరయ్య అనే వ్యక్తి 62 ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయారు. కుటుంబ సభ్యులు ఇంట్లో పరిశీలించి చూడగా మూడు జతల బట్టలు బ్యాంకు పాస్ బుక్కు తీసుకుపోయినట్టు కుటుంబ సభ్యులు తెలియజేశారు. గతంలో ఇలాగే ఇంట్లో ఎవరికి చెప్పకుండా అప్పుల బాధతో ఇంట్లో నుండి ఎవరికి చెప్పకుండా ఆరు రోజుల తర్వాత తిరిగి వచ్చాడు. ఇప్పుడు తిరిగి రాకపోవడంతో స్థానిక ఘట్కేసర్ పోలీసులకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్



**విశ్వంభర, అనంతపురం జిల్లా :** కంబదూరు మండల కేంద్రంలోని ఈద్గా మైదానంలో బక్రీద్ పర్వదిన సందర్భంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు జరుపుకున్న ముస్లిం సోదరులు. తొలుత జామియా మసీద్ దగ్గరకు ముస్లిం సోదరులంతా చేరుకొని అక్కడి నుంచి ర్యాలీగా ఈద్గాం మైదానం కు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా బక్రీద్ పర్వదిన విశిష్టత గురించి యూసుఫ్ మౌలానా. ముస్లిం సోదరులకు తెలియజేశారు. అనంతరం బక్రీద్ పర్వదిన సందర్భంగా ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముత్తు వల్లి గోల్డ్ రఫీ, భాష, డ్రైవర్ రఫీ, టీ నజీర్, అల్లా బకాష్, వన్నూరు సాబ్ తదితర మత పెద్దలు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యల పాల్గొన్నారు.

## రైతుకు చక్రధర్ గౌడ్ చేయూత




**విశ్వంభర-, సిద్దిపేట :** ఏటీఎం డబ్బుల డ్రా పేరుతో మోసం పోయిన రైతుకు కాంగ్రెస్ నాయకుడు చక్రధర్ గౌడ్ చేయూతనిచ్చారు. గతనెల 24తేదీన సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన పయ్యావుల ఎల్లయ్య అనే రైతు వడ్లమ్మిన పైసలు విత్‌డ్రా చేయడానికి ఏటీఎంకు వెళ్లాడు. అక్కడే మాటు వేసుకుని ఉన్న ఓ దొంగ రైతు ఎల్లయ్య దృష్టి మరల్చి రూ.1,46,000 రూపాయలు విత్ డ్రా చేశారు. ఘటనపై రైతు పోలీసులకు ఫిర్యాదు చేసినా లాభం లేకుండా పోయింది. దీంతో సదరు రైతు శనివారం చక్రధర్ గౌడ్‌ను కలిసి తన గోడు వెళ్లబోసుకున్నాడు. స్పందించిన చక్రధర్ ఆర్థికసాయం చేస్తానని, న్యాయం జరిగేలా చూస్తానని హామీనిచ్చారు. ఏటీఎంల దగ్గర రైతులు, సామాన్య ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, బ్యాంక్ అకౌంట్, ఏటీఎం పిన్ సమాచారం ఎవరికీ ఇవ్వొద్దని చక్రధర్ సూచించారు.

## పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే మెరుగైన వైద్య సేవలు



**విశ్వంభర, మెదక్ :** జిల్లాలోని చిన్న శంకరంపేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీంచారు. పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజారోగ్య పరిరక్షణకు పటిష్ట ప్రణాళిక ద్వారా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఆసుపత్రిలో వైద్య సేవలపై ఆరా తీసి సిబ్బంది హాజరు పట్టిక, మందుల నిల్వల రిజిస్టర్, ఓపి రిజిస్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల. పనితీరు, ఆస్పత్రి సిబ్బంది సమయపాలన సీసీటీవీ కెమెరాల ద్వారా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా పర్యవేక్షణ చేయడం జరుగుతుందని, సిబ్బంది సమయపాలన పాటించాలని తెలిపారు. మలేరియా, డెంగీ ,టైఫాయిడ్ లాంటి సీజనల్ వ్యాధులు పొంచి ఉండే ప్రమాదం ఉన్నందున క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరీక్షలు చేయాలన్నారు. అంతే కాకుండా ప్రజలు వ్యక్తిగత పరిసరాల శుభ్రత పాటించాలని, కాచి చల్లార్చిన నీటి మాత్రమే తాగాలని, ప్రజల్లో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని చూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓఈసిడి సదస్సు నుంచి డైరెక్టర్ కేశవులను తొలగించాలి : రాజేష్ నాయక్



**విశ్వంభర, బషీర్ బాగ్ :** గత ప్రభుత్వ కాలం నుంచి తెలంగాణ సీడ్ సర్టిఫికేషన్ అథారిటీ ఎండిగా 10 ఏళ్లు కొనసాగిన డాక్టర్ కేశవులు అక్రమాలు, అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని గిరిజన జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ ధారావత్ డాక్టర్ రాజేష్ నాయక్ డిమాండ్ చేశారు. ఈనెల 9 నుంచి 13 వరకు జరిగే ఓఈసీడి అంతర్జాతీయ సదస్సు నుండి సైతం ఇతను తొలగించాలని ఆయన కోరారు. శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా పని చేస్తున్న డాక్టర్ కేశవులు నిబంధనలకు విరుద్ధంగా జీవోలు తెచ్చుకొని డిప్యూటేషన్ పై పదేళ్లుగా ఓఈసిడి(ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కోపరేషన్ అండ్ డెవలప్మెంట్) డైరెక్టర్ గా, సీడ్ కంపెనీ ఎండిగా కొనసాగుతున్నాడని తెలిపారు. గత ప్రభుత్వంలోని మంత్రులు పోచారం శ్రీనివాస్, నిరంజన్ రెడ్డి లకు లక్షలలో డబ్బులు ముట్ట చెప్పి ఈ పదవుల్లో కొనసాగినట్లు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇతని లీలలు తెలిసిన ముఖ్యమంత్రి, సీడ్ కంపెనీ ఎండి పదవిని తొలగించిన, ఓఈసిడి డైరెక్టర్ గా మాత్రం కొనసాగుతూనే ఉన్నట్లు తెలిపారు. ఈ సంస్థ సదస్సులు పేరిట దాదాపు 20 దేశాలు తిరిగి ప్రజల సొమ్మును దుర్వినియోగం చేశాడని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ ఘటనపై ప్రత్యేక దృష్టి సారించి విచారణ జరపాలని కోరారు.

## మల్టీ నేషనల్ కంపెనీలతోనే రైతులు ఆగం



**విశ్వంభర, సిద్దిపేట ;** నకిలీ సీడ్స్‌తోనే రైతులు నష్టపోతున్నారని.. మల్టీనేషనల్ కంపెనీల వల్ల రైతులు ఆగమవుతున్నారని రాష్ట్ర వ్యవసాయ, రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న రైతు మహోత్సవంలో భాగంగా రెండో రోజు శనివారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై వివిధ స్టాళ్లను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కోదండరెడ్డి మాట్లాడుతూ ములుగులో కొన్ని మల్టీనేషనల్ కంపెనీలు మొక్కజొన్న విత్తనోత్పత్తి చేసి రైతులను ఆగం చేశాయని.. ములుగు ఘటనపై ప్రభుత్వం సీరియస్‌గా ఉందని చెప్పారు. విత్తన చట్టం తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కమిటీ వేసిందన్న ఆయన ఆ కమిటీ ఆయా జిల్లాల్లో పర్యటించి రైతుల అభిప్రాయాలు సేకరిస్తుందని తెలిపారు. పసుపు పంటతో రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని, కానీ పసుపుతో కరోనా నుంచి చాలామంది బయటపడ్డారని చెప్పారు. ఈ విషయం ప్రధాని మోడీనే చెప్పారన్నారు. పసుపు రైతులు యాంత్రీకరణ వైపు అడుగులేయాలని సూచించారు. ఆనాడు వైఎస్ రుణమాఫీ చేస్తే, ఈనాడు రేవంత్ రెడ్డి రుణమాఫీ చేసి చరిత్రలో నిలిచారని కొనియాడారు.కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్, రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు భవాని, కేవీఎన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తి, ఏఎంసీ ఛైర్మన్లు, సింగిల్ విండో ఛైర్మన్లు, వ్యవసాయ, ఉద్యానవన, పట్టు పరిశ్రమ, పశు సంవర్ధక శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈత,తాటి చెట్లు నరికితే కఠిన చర్యలు




**విశ్వంభర, ఆమనగల్లు:** ప్రోహిబిషన్ , ఎక్సైజ్ స్టేషన్, ఆమనగల్ పరిధిలో ని 4 మండలాల్లో ఉన్న కడ్తాల్, తలకొండపల్లి , మాడుగులలో ఉన్న గ్రామీణ,పట్టణ శివారులో ఉన్న ఈత,తాటి చెట్ల నుంచి వచ్చే కల్లును గౌడ కులస్థులు విక్రయించి జీవనోపాధి పొందుతుంటారని ఎక్సైజ్ సీఐ బద్రీనాథ్ చౌహన్ తెలిపారు. అలాంటి చెట్లను తెలంగాణ ఎక్సైజ్ యాక్ట్ 1968 ప్రకారం ఎక్సైజ్ అధికారుల అనుమతి లేకుండా ఈత చెట్లు నరకడం నేరం. సొంత భూమిలో తాటి,ఈత చెట్లు ఉన్నా వాటిని తొలగించడానికి ఎక్సైజ్ శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. మొదట ఎక్సైజ్ జిల్లా శాఖ అధికారి అనుమతికి దరఖాస్తు చేసుకోవాలి.కలెక్టర్ పర్యవేక్షణలో ఉన్న త్రిసభ్య కమిటీ సభ్యులు ఆ దరఖాస్తును,స్థలంలో ఉన్న చెట్లను పరిశీలించి కలెక్టర్ కు నివేదిక అందజేస్తారు.కలెక్టర్ అనుమతితో తొలగించే ఒక్కో చెట్టుకు రూ.1968/రుసుం ప్రభుత్వానికి చెల్లించడంతో పాటు ఎక్సైజ్ అధికారులు సూచించిన ప్రాంతాల్లో కొత్తగా ఆ రకం చెట్లను నాటాలి. ఎక్సైజ్ శాఖ అనుమతి లేకుండా చెట్లను తొలగిస్తే మొదటి తప్పుగా మూడు నెలల జైలు శిక్ష, రెండో సారి తొలగిస్తే ఆరు నెలల జైలు శిక్ష,జరిమానాను కోర్టు విధించే అవకాశముందని అధికారులు తెలిపారు. ఎవరైనా తాట్టి , ఈత తొలగించడం, నరకటం చూసినట్టయితే ఎక్సజ్ స్టేషన్ ఫోన్ నెంబర్లకు 8712658742, 9000571671 తెలియజేయాలని ఎక్సజ్ సీఐ బాధ్యనాథ్ చౌహన్ తెలిపారు.

## మహేశ్వరంలో బక్రీద్ వేడుకలు



విశ్వంభర, మహేశ్వరం : మండలం కేంద్రంలోని అత్యంత భక్తి శ్రద్దలతో ఆనందోత్సాహాల నడుమ పండుగ జరుపుకొని ముస్లిం సోదర, సోదరీమణులందరికీ ఒకరికి ఒకరు కలిసి బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే ముస్లిం మత గురువుకు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు. ఎస్సై ప్రసాద్. ఎక్స్ వక్స్ బోర్డు చైర్మన్ ఎంఏ సమీర్. ఇమ్మమ్ సహాబ్ సయ్యద్ అహ్మద్ అలీ.ఎం ఏ ఫరీద్ . షేక్ అజాం. మోసిన్ ఖాన్. ఆదిల్ షేక్ అహ్మద్. ముస్తాక్ క్వాద్రి తో కలిసి మహేశ్వరం ఈద్గాలో ముస్లిం మత గురువులు ముస్లిం నాయకులు, మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లను సన్మానం చేయడం జరిగింది.

## త్యాగానికి, దాన గుణానికి నిదర్శనం బక్రీద్



**విశ్వంభర, మహేశ్వరం :** కందుకూరు మండలం నేదునూరు గ్రామంలో అత్యంత భక్తి శ్రద్దలతో ఆనందోత్సాహాల నడుమ ఈ పండుగ జరుపుకొని ముస్లిం సోదర, సోదరీమణులందరికీ బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమం లో మండల్ కోఆర్డినేటర్ యండి అఫ్జల్ బేగ్ గ్రామ సంగం అధ్యక్షులు నిజమోద్దీన్. ఫాసియొద్దీన్. అజారొద్దీన్. పర్వేజ్, ఫైజోద్దీన్. మున్వర్. ఆఫ్సర్. ఖలీం బేగ్. ఆమెర్ బేగ్. ఇబ్రహీం. కరీం బేగ్. సోహెల్ బేగ్. అఫ్రోస్ బేగ్. యాఫై. జిలాని. అవైస్. అమ్రూస్. కమాల్. జావీద్. జహంగీర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలి



**విశ్వంభర, హనుమకొండ జిల్లా :** విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసినప్పుడే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని మెగా కమల ఏరోబిక్స్ అండ్ డాన్స్ అకాడమీ నిర్వాహకుడు క్రాంతి కుమార్ తెలిపారు. శనివారం హనుమకొండలోని బిఆర్ అంబేద్కర్ భవన్ లో పదవ ఆనివర్సరీ సెలబ్రేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వెస్ట్రన్, క్లాసికల్, సంబంధించిన నృత్య కళాకారులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన నేషనల్ లెవెల్ డాన్స్ కాంపిటీషన్లో విద్యార్థుల ప్రతిపను కనబరిచారు. ఒక్కొక్క జట్టుగా వివిధ రకాలైన నృత్యాలు చేసి విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను కనబరిచారు. అనంతరం నిర్వాహకుడు క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తమ అకాడమీ నుండి డాన్స్ కాంపిటీషన్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థుల ప్రతిభను గుర్తించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు మెలుకువలు నేర్పించి ప్రోత్సహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మెగా కమల ఏరోబిక్స్ అండ్ డాన్స్ అకాడమీని మరింత విస్తరింపజేసి ప్రతి ఒక్కరికి అవకాశాలు కల్పిస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యక్తి కనబడుట లేదు




**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, వెల్లంకి గ్రామానికి చెందిన చేన్నోజు నరసింహచారి వయస్సు 50 సంవత్సరాలు గల వ్యక్తి తేది.06.06.2025 రోజు ఉదయం 10.30 గంటలకు తన పని గురించి చౌటుప్పల్ కు వెళ్లి వస్తానని చెప్పి వెళ్ళిన అతను సాయంత్రం వరకు ఇంటికి రాలేదని ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వస్తున్నదని తేది:07.06.2025 రోజు తెల్లవారుజామున 1.37 గంటలకు తన కొడుకు ఫోన్ చేస్తే నేను సికింద్రాబాద్ లో ఉన్నాను అని చెప్పి ఫోన్ కట్ చేసినాడని, తరువాత అతని గురించి అతని భార్య చేన్నోజు పద్మ బందువుల దగ్గర, చుట్టుపక్కల వెతికినా కూడా జాడ తెలియరాలేదని అతని భార్య చెన్నోజు పద్మ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని రామన్నపేట ఎస్సై ఒక ప్రకటనలో తెలిపారు.

## బక్రీద్ పండుగ సందర్భంగా పటిష్ట పోలీసు బందోబస్తు



**విశ్వంభర, గోరంట్ల ;** బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. మసీదులు ఈద్గా ప్రార్థనా స్థలాలు ఆయా పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఉంచి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా చర్యలు తీసుకున్నారు. బక్రీద్ సందర్భంగా ప్రజల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకుని ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టారు. ముఖ్యమైన పట్టణాలలో డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఉంచారు. జిల్లావ్యాప్తంగా బక్రీదు పండుగ ప్రశాంతంగా జరిగే విధంగా పోలీసులు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ వెంకటేష్ పాల్గొన్నారు.



**యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలోని జేపీ ఫంక్షన్ హాల్ లో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బందెల రాములు బామ్మర్ది గాదె ప్రభాకర్ వివాహము జరగగా, ఆ వివాహమునకు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు రామిని లక్ష్మణ్, లవణం రాము, బొడ్డు అల్లయ్య, గట్టు మల్లేశం, గాదె యాదయ్య, వంగాల యాదయ్య, బొడ్డు నరసింహ తదితరులున్నారు.**
**- విశ్వంభర, రామన్నపేట**

V3 NEWS
www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
విశ్వంభర
అక్షరం సాక్షిగా..
ఆదివారం
08-06-2025
సంపుటి : 02 | సంచిక : 33 | పేజీలు : 12 | వెల : 5/-
తెలంగాణ / ఆంధ్రప్రదేశ్






# కొత్తగా ముగ్గురికి చోటు

- అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్
- వివేక్, కవ్వంపల్లి, వాకిటి పేర్లు దాదాపు ఖరారు
- సామాజిక సమీకరణాలు, ప్రాంతాల వారీగా ప్రాధాన్యత
- నేడు తెలంగాణ మంత్రి వర్గ విస్తరణ
- ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహణకు గవర్నర్ జిష్ణుదేవ్‌శర్మకు ఇప్పటికే సమాచారం
- ఆదివారం పూర్తి స్పష్టత వచ్చే అవకాశం
- కేబినెట్‌లో మాకు అవకాశమివ్వాలి
- సీఎంను కలిసిన మాదిగ సామాజికవర్గం ఎమ్మెల్యేలు..

తెలంగాణలో మంత్రివర్గవిస్తరణపై.. చాన్నాళ్లుగా కొనసాగుతున్న సస్పెన్స్‌కు తెరపడింది.తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై ఇప్పటి వరకు వచ్చిన అనేక ఊహాగానాలు, మంత్రులుగా పదవులుకు రేసులో నిల్చిన వాళ్ల పేర్లను కాంగ్రెస్ అధిష్టానం పరిశీలించి చివరకు వడపోసింది. రేవంత్ రెడ్డి క్యాబినెట్లోకి మరో ముగ్గురు ఎమ్మెల్యేలకు పదవులు కల్పించేందుకు నిర్ణయం తీసుకుంది. ఇక ముగ్గురిలో ఇద్దరు దళిత సామాజికవర్గానికి చెందిన వారు కాగా..ఒకరు బీసీ నేతకు క్యాబినెట్ ర్యాంక్ కల్పిస్తోంది.

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ మంత్రి వర్గ విస్తరణపై నిరీక్షణకు తెరపడింది. కేబినెట్ విస్తరణకు కాంగ్రెస్ అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆదివారం మంత్రివర్గ విస్తరణ ఉండే అవకాశముంది. కొత్తగా ముగ్గురు లేదా నలుగురికి మంత్రివర్గంలో చోటు దక్కే అవకాశమున్నట్లు తెలుస్తోంది. రెడ్డి, బీసీ, ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలకు ఈ విస్తరణలో చోటు ఉంటుందని సమాచారం. ఓసీ సామాజిక వర్గానికి లేకుండా బీసీ, ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన వారికి మాత్రమే ఇచ్చే అవకాశం ఉందని కూడా ప్రచారం జరుగుతోంది. సుదర్శన్‌రెడ్డికి మంత్రివర్గంలో కచ్చితంగా చోటు ఇవ్వాల్సిందేనని కొందరు నేతలు పట్టుబడుతున్నట్టు సమాచారం.

ఇప్పటికే కసరత్తు చేసిన పేర్లను పార్టీ అధిష్ఠానానికి నివేదించినట్టు తెలుస్తోంది. ఆదివారం ఉదయానికి మంత్రివర్గంలోకి తీసుకునేవారి పేర్లపై స్పష్టత వచ్చే అవకాశముంది. ఆదివారం ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహణకు గవర్నర్ జిష్ణుదేవ్‌శర్మకు సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. రేపు నాలుగైదు ముహుర్తాలు ఖరారు చేసినట్లు సమాచారం. అయితే కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి పేర్లు నిర్ధరణ అయ్యాక.. ఏ ముహుర్తంలో ప్రమాణస్వీకారం ఉంటుందో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. పార్టీ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే పలు దఫాలుగా చర్చించారు.. మిగతా5లో...

# విచారణకు హాజరవుతాం..

- తప్పు చేయనప్పుడు ఎవరికీ భయపడేది లేదు
- ఈడీ, సీబీఐలా ఎన్‌డీఎస్‌ఏ వ్యవహరిస్తుంది
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దుష్ప్రచారాలను పటాపంచలు చేస్తాం
- 2 పిల్లర్లు కుంగితే మొత్తం ప్రాజెక్టు కూలినట్టు కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు
- తమ్మిడిహట్టి వద్ద నీళ్లు తక్కువ ఉంటాయని ప్రాజెక్టును మేడిగడ్డకు మార్చాం
- తెలంగాణ భవన్‌లో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన హరీష్‌రావు



**విశ్వంభర, హైదరాబాద్:** కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు హాజరవుతామని.. ఎవరికీ భయపడేది లేదని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. శనివారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో ఆయన కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రితో పాటు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు ఇతర ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. బీజేపీకి జేబు..

## నన్ను వివాదంలోకి లాగొద్దు

- రాజేందర్ అన్ని అబద్దాలు చెప్పారు
- సబ్ కమిటీ అంశాన్ని ప్రస్తావించారు
- ఈ కమిటీ కాళేశ్వరం నిర్మాణానికి అనుమతి ఇవ్వలేదు
- కాళేశ్వరం నిర్మాణానికి నాకు సంబంధం లేదు
- నేను సుమోటోగా జస్టిస్ పీసీ కమిషన్ ముందుకు వెళ్తా
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



5

## మేయర్ గద్వాల విజయలక్ష్మికి వేధింపులు

- అర్ధరాత్రి ఫోన్‌లు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్న దుండగుడు
- బోరబండలో చనిపోయిన సర్దార్‌కి సంబంధం ఉన్న వ్యక్తులమని అగంతకులు చెబుతున్నారన్న మేయర్
- పోలీసులకు ఫిర్యాదు.. దర్యాప్తు చేస్తున్న పోలీసులు



5

## యావత్ ప్రపంచం భారత్ వైపు చూస్తోంది

- దేశంలో గత 11 ఏళ్లగా సుపరిపాలన సాగుతోంది
- ప్రధాని మోదీ చేపట్టిన కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా వివరించాలి
- తెలంగాణ రాష్ట్రాన్ని రక్షించే పార్టీ బీజేపీ
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

5



## ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ ఎన్‌కౌంటర్

- ఐదుగురు మావోయిస్టులు మృతి
- ఘటనాస్థలిలో రెండు ఏకే 47 రైఫిళ్ళు, భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాల స్వాధీనం
- ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, కోబ్రా దళాలు
- మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు నేత మడావి హిడ్మా లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్

5




# రాజకీయ వారసత్వానికి కూతుళ్లు అనర్హులా?

“ఆస్తి విషయాలు మొదలు ఇతర అన్ని విషయాల్లో కుటుంబంలో మగవారికి ఉన్న ప్రాధాన్యత ఆడవారికి ఎప్పుడూ లేదు. కానీ అన్ని రంగాల్లో ఇప్పటికీ పురుష ఆధిపత్యమే కొనసాగుతున్నది. ఈ దేశ రాజకీయ వారసత్వ చరిత్రను గమనిస్తే ఈ మాట అనేక మార్లు నిరూపితమైంది కూడా. దేశ రాజకీయాల్లో కుటుంబ వారసత్వం సర్వసాధారణం మైన విషయం.అయితే దీనిలో పురుషులదే ఆధిపత్యం. దేశంలోని కమ్యూనిస్టు పార్టీలు, బీజేపీలు మినహా దాదాపుగా అన్నీ కుటుంబ పార్టీలుగానే ఉన్నాయి. కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ప్రాంతీయ పార్టీల్లో దీని పాలు ఎక్కువ. ఇటీవలి చరిత్ర ను కొంత గమనంలోకి తీసుకుంటే ఈ సత్యం కళ్లకు కట్టినట్లుగా ప్రత్యక్షమౌతుంది.ఆంధ్రప్రదేశ్ కు చెందిన వైఎస్ షర్మిల, తమిళనాడుకు చెందిన కని మొళి, తెలంగాణకు చెందిన కల్వకుంట్ల కవిత ఉదంతాలు ఈ సంగతిని చెప్పకనే చెబుతున్నాయి. తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు కవిత ఉదంతం ఒక హాట్ టాపిక్. తెలంగాణకు సంబంధించి కీలక రాజకీయ పార్టీ భారత రాష్ట్ర సమితిలో ఇప్పుడు వారసత్వ పోరు కొనసాగుతున్నది.కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు కుమారుడు కేటీఆర్-కవితల మధ్య పార్టీలో అధికార బాధ్యతల కోసం పోరాటం కొనసాగుతున్నది. ఈ పోరు ఎప్పటి నుంచో ఉన్నప్పటికీ కవిత తన తండ్రి కేసీఆర్‌కి రాసిన లేఖ లీక్ అవడం ద్వారా బట్టబయలైంది. మీడియా, సోషల్ మీడియా ఒక విస్తృత చర్చగా మారిపోయింది. అన్నా- చెల్లెళ్ల మధ్య వారసత్వ పోరు నడుస్తున్నదని తెలుసు. కానీ, వారి మధ్య ఇంత పెద్ద అగాధం ఉన్న సంగతి లేఖ లీక్ అయిన తరువాత మాత్రమే ప్రపంచానికి తెలిసింది.



తెలంగాణలో అపరిష్కృత సమస్యలు అనేకం ఉన్నప్పటికీ మీడియాలో సింహ భాగాన్ని ఈ అంశమే ఆక్రమించింది.

రాజకీయ పార్టీలు పౌర సమాజం సైతం ఇదే అంశాన్ని చర్చిస్తున్నది. బీఆర్ఎస్ వైరిపక్షాలైన కాంగ్రెస్, బీజేపీ లకు ఇది ఒక వినోదంగా మారిపోయింది. నలుగురు కలిసిన ప్రతి చోటా ఈ అంశం చర్చలో ఉంటున్నది.సమాజం సంగతి ఎలా ఉన్నా భారత రాజ్యాంగం ప్రకారం స్త్రీపురుషులు సమానులు.

కానీ సామాజికంగా ఈ సమాన న్యాయసూత్రం చెల్లుబాటులో లేదు. తండ్రి ద్వారా వారసత్వంగా జరిగే ఆస్తి పంపకాల్లో కుటుంబంలోని మగ పిల్లల తరువాత మాత్రమే ఆడపిల్లలకు స్థానం లభిస్తున్నది. కుటుంబ వారసత్వ ఆస్తి పంపకాల్లో చాలా ఇళ్లల్లో ఆడవారికి అసలు స్థానమే ఉండడం లేదు. మగ పిల్లల దయా దాక్షిణ్యమే ఆడపిల్లలకు కొంత వాటా దక్కుతున్నది.అది న్యాయమైన పంపకం అసలే కాదు.

మగ పిల్లలు అందరూ ఆస్తిని పంచుకొని వారంతా కలిసి ఏదో కొంత ఆస్తిని విదుల్చుతున్న సంఘటనలే అత్యధికం. కొద్ది మంది ఆడవారు కొంత చైతన్యంతో పోరాటం ద్వారా మాత్రమే కుటుంబ వారసత్వ ఆస్తిలో న్యాయమైనవాటాను పొందగలుగుతున్నారు. ఇలాంటి సంఘటనలు చాలా పరిమితమైన సంఖ్యలో మాత్రమే ఉంటాయి.మెజారిటీ ఇళ్లలో మగ పిల్లల దయా దాక్షిణ్యమే ఆడవారి దక్కుతున్నది.

చట్టం ప్రకారం ఇది అన్యాయమే అయినప్పటికీ దీనికి విస్తృత సామాజిక ఆమోదం లభిస్తున్నది.

అలాగే రాజకీయ వారసత్వం కూడా. తెలంగాణ ఉద్యమ కాలంలో జాగృతి పేరిటి కవిత నిర్వహించిన పాత్ర చాలా కీలక మైనది. జాతిని ముఖ్యంగా మెజారిటీ మహిళలను ఉద్యమంవైపునకు రప్పించ గలిగింది.కేసీఆర్ కుమారుడు కేటీఆర్ పాత్ర తక్కువది ఏమీ కాదు గాని, అది కవిత పాత్ర మాత్రం ప్రధానమైనది అని చెప్పాలి. ఆమె నిర్వహించిన పాత్రకు న్యాయమైన రాజకీయ వారసత్వాన్ని కవిత ఆశిస్తున్నారు. దీనిలో ఆమెను తప్పుబట్టనక్కర లేదు కూడా. కుమారుడు కేటీఆర్ వైపే మొగ్గు కనిపిస్తున్నట్లుగా తండ్రి కేసీఆర్ మౌనం చెబుతున్నది. ఇప్పటికే పార్టీకి కేటీఆర్ కార్యనిర్వాహక అధ్యక్షులుగా నియమితులయ్యారు. అదే కవిత కంటగింపునకు ఒక కారణం.

తనకు కూడా అధికారంలో ఆ స్థాయి వాటా కావాలనేది కవిత ఆకాంక్షగా కనపడుతున్నది. జాగృతి సంస్థ ద్వారా కవిత నిర్వహించిన పాత్రతో లెక్కిస్తే న్యాయమైన కోరికే అవుతుంది. లిక్కర్ అవినీతి కేసులో ఆవిడ జైలుకు కూడా వెళ్లి వచ్చారు. లిక్కర్ వ్యవహారంలో అవినీతి జరిగిందో లేదో అనేది ఇక్కడ అసందర్భం. అది మరో సందర్భంలో చర్చించాలి. ఇక్కడ రాజకీయ వారసత్వం మాత్రమే చర్చనీయమైన అంశం. ఆ అంశానికి మాత్రమే పరిమితమై చర్చించాలి. ఇలాంటిదే తమిళనాట జరిగింది. అక్కడ కీలక పార్టీ డీఎంకే (ద్రవిడ మున్నేట కజగం)లో కూడా రాజకీయ అధికార వారసత్వ పోరు చాలా కాలం నడిచింది. కరుణానిధి వారసులు స్టాలిన్ కనిమొళి మధ్య చాలా కాలం కొనసాగింది. ఆవిడ కూడా 2 G స్పెక్ట్రమ్ కేసులో జైలు జీవితం అనుభవించారు. తరువాతి కాలంలో దానిలో అవినీతి ఏమీ లేదని తేలిపోయింది. కానీ కరుణానిధి రాజకీయ వారసత్వంలో సింహ భాగం కుమారుడు స్టాలిన్‌కు మాత్రమే దక్కింది. ఇది కూడా న్యాయం కాదు కదా.

షర్మిల సంగతి చూద్దాం...వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి జైలులో ఉన్నప్పుడు పార్టీని కాపాడు కోవడంలో షర్మిల నిర్వహించిన పాదయాత్ర ఎంతో కీలక మైనది. తరువాత జగన్ అధికారంలోకి వచ్చారు. షర్మిలకు దక్కింది ఏమిటి?సరిగ్గా చెప్పాలి అంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార వాటా లో ఆమెకు దక్కింది గుండు సున్నా మాత్రమే అని చెప్పాలి.అదీ కాక తండ్రి ఆస్తి పంపిణీలో కూడా షర్మిలకు అన్యాయమే జరిగింది. రాజీవ్ కుమార్తె ప్రియాంక గాంధీ ఉదంతమే తీసుకుందాం. రాహుల్ లాగా ఆమె కూడా రాజీవ్ రాజకీయ వారసత్వానికి అర్హురాలే కదా. కానీ చాలా కాలం ఆవిడ పార్టీ అధికార వాటాకు దూరంగా ఉంచారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ దయనీయంగా మారిపోయిన స్థితిలో మాత్రమే పార్టీ బాధ్యతల్లో కొంత వాటాను మాత్రమే ఇచ్చారు. రాహుల్ ఖాళీ చేసిన స్థానంలో టికెట్ ఇచ్చారు. ఇది పార్టీ అనివార్య స్థితిలో మాత్రమే ఇది సంభవించింది. అంతే తప్ప ప్రియాంకకు న్యాయమైన రాజకీయ అధికార వాటా లభించలేదనే చెప్పాలి. దాదాపు దేశంలోని అన్ని కుటుంబ పార్టీల్లో మహిళల పరిస్థితి ద్వితీయ శ్రేణిలో మాత్రమే ఉన్నది. రాజ్యాంగం ఏమి చెప్పినా స్త్రీపురుషులు సమానులు కారు అనేది భారత సమాజం చెబుతున్నది. దాన్నే ఆచరిస్తున్నదని అర్థం కదా. ఇది అన్యాయమైన పంపిణీ కదా. ఎవరు ఏమి చెప్పినా స్త్రీ పురుషులు సమానులే అని రాజ్యాంగంలో రాసుకున్నా అన్ని రంగాల్లో స్త్రీకి న్యాయం అందడం లేదు. సరిగ్గా చెప్పాలి అంటే తరతరాలుగా అన్యాయమే జరుగుతున్నదని చెప్పాలి. మగ [పురుషాధిపత్య] సమాజంలో స్త్రీ ద్వితీయ శ్రేణి పౌరురాలు మాత్రమే అని అర్థం కదా.



- డాక్టర్ కాచం సత్యనారాయణ
వీ3 న్యూస్ చైర్మన్,
సీఎండీ విశ్వంభర తెలుగు దిన పత్రిక
హైదరాబాద్, సెల్ : 9441222429

# రాష్ట్ర రాజకీయాల్లో అచేతన స్థితిలో బీఆర్ఎస్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ఊపుమీదున్న పార్టీ భారత రాష్ట్ర సమితి (బి.ఆర్.ఎస్.) ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గట్టి ఎదురుదెబ్బ తిన్నది. 2014, 2018ల్లో అధికారాన్ని శాసించిన ఈ పార్టీ 2023 లో పరాజయం పాలయింది. దీనితో తెలంగాణ ప్రజల అభిప్రాయాలు, బి.ఆర్.ఎస్. భవిష్యత్తుపై ప్రశ్నలు ఎగసిపడుతున్నాయి. మరి ఈ సందర్భంలో ఈ పార్టీ తన పేరులో తెలంగాణ పదాన్ని తొలగించిన పార్టీ తెలంగాణకు ఇంకా అవసరమా? అని ఇంకా చర్చించుకుంటూనే ఉన్నారు. ఆ పార్టీ భవిష్యత్తు, ఓటమికి గల కారణాలు, కుటుంబ రాజకీయాలు ఎలా ప్రభావితం చేశాయి? అనే అంశాలను పరిశీలిద్దాం.

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దీర్ఘకాల పోరాటం చేసిన ఈ పార్టీ, ఆ తరువాత పాలనలో ప్రజల ఆశయాలను పూర్తిగా నిలబెట్టలేకపోయిన మాట వాస్తవం. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు కొనసాగించినప్పటికీ, సామాన్య జనాల్లో అసంతృప్తి పెరిగింది. ముఖ్యంగా యువతలో ఉపాధి సమస్య, ఉద్యోగ నియామకాల్లో మందగమనం, ముదుపు రాజకీయాలు, అధికారుల అరాచక పాలనపై పెరిగిన విమర్శలు గులాబీ పార్టీపై ప్రజాభిప్రాయాన్ని మార్చేశాయి. పార్టీని తెలంగాణ రాష్ట్ర సమితి నుండి భారత రాష్ట్ర సమితిగా పేరు మార్పు చేయడం, జాతీయ రాజకీయాల్లో అడుగుపెట్టాలని ప్రయత్నించడం మరో కీలక పొరపాటు. తెలంగాణ ఉద్యమానికి ప్రాణం పోసిన ‘తెలంగాణ’ అనే పదాన్ని పార్టీ పేరు నుంచి తొలగించడం, గులాబీ అభిమానుల హృదయాల్లో గాయాన్ని మిగిల్చింది. రాష్ట్ర స్థాయిలో బలమైన పట్టుకోసం పోరాడాల్సిన సమయంలో జాతీయ రాజకీయాల కలలు కనడం పార్టీని దారి తప్పించింది.

అంతేకాదు, బి.ఆర్.ఎస్.లో కుటుంబ పాలిటిక్స్పైన పెరిగిన విమర్శలు పార్టీకి పెద్ద గండిగా మారాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ తన కుమారుడు కేటీఆర్, మరిది హరీష్ రావు, కూతురు కవిత తదితరులను కీలక పదవుల్లో కొనసాగించడంతో, సామాన్య నాయకుల్లో, కార్యకర్తల్లో అసంతృప్తి ఎక్కువైంది. ‘ఇది ప్రజల పార్టీ కాదు.. ఒక కుటుంబ పార్టీ’ అన్న విమర్శ జనం నోట సాగింది. ఈ తరుణంలో ప్రత్యర్థి పార్టీల వ్యూహాలు బలంగా పని చేశాయి. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోని వ్యతిరేకతను సమర్థంగా ఉపయోగించుకొని, పాత ఉద్యమవీరుల్ని గుర్తు చేసి, పాలన లోపాలపై దృష్టిసారించింది. ఫలితంగా 2023లో గులాబీ జెండా సగం అచేతనమయింది.

"తెలంగాణ ఉద్యమం అనేది తాత్కాలికంగా వచ్చిన ఉద్యమం కాదు. అది ఒక ప్రజా ఉద్యమం. త్యాగాలతో నిండిన చరిత్ర. ఆ ఉద్యమాన్ని మరిచి, కుటుంబ రాజకీయం, వ్యక్తిగత అధికారం కోసం పోటీ పడితే — ప్రజల తీర్పు ఎంత ఘాటుగా ఉంటుందో 2023లోనే తేలిపోయింది. భవిష్యత్‌లో ఏ పార్టీ అయినా ఈ పాఠాన్ని గుర్తుంచుకోవాలి. ఉద్యమం పేరుతో వచ్చిన పార్టీ, ఆ ఉద్యమాన్ని అవమానిస్తే — అది ప్రజాస్వామ్యంలో శాశ్వతంగా నిలబడదు "..

ప్రధాన అవినీతి ఆరోపణలు...



2014లో రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం పాలన సాగిస్తుండగా, కొన్ని ప్రాజెక్టులు, నియామకాల విషయంలో అవినీతి ఆరోపణలు వచ్చినట్లు ప్రత్యక్ష, పరోక్ష ఆరోపణలు వినిపించాయి. ముఖ్యంగా:

1. కాళేశ్వరం ప్రాజెక్ట్..

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టు వ్యయానికి సంబంధించి పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. ప్రాజెక్టు ప్రారంభంలో రూ.38,000 కోట్లు అంచనా వేసినట్టు చెప్పి, తరువాత దాదాపు రూ.1,20,000 కోట్ల వరకు వ్యయం జరిగిందని విమర్శలు వచ్చాయి. నాణ్యత లోపాలు, నిధుల మళ్లింపు ఆరోపణలు, కొంతకాలానికి ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన పంప్‌హౌస్‌లు కొట్టుకుపోవడం వంటి ఘటనలతో అవినీతి అంశం మరింత ముదిరింది.

2. రియల్ ఎస్టేట్, భూముల కుంభకోణాలు..

హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో భూ ఆక్రమణ, భూ ధరలు అక్రమంగా పెంచడం, ముఖ్యమైన స్థలాలను అధికారపక్ష అనుచరులకు అప్పగించడంపై విమర్శలు వచ్చాయి.

3. ఉద్యోగ నియామకాలలో అవినీతి..

తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల నియామక ప్రక్రియ ఆలస్యం కావడం, అక్రమ నియామకాల ఆరోపణలు వచ్చాయి.

4. దశల వారీగా ఎలక్షన్లలో డబ్బు వినియోగం..

ప్రతి ఎన్నికలో అధికారపక్షం వేల కోట్ల రూపాయల్ని వెచ్చించి ఓటర్లకు డబ్బు, పన్ను మినహాయింపులు, సంక్షేమ పథకాల పేరుతో ఎలక్షన్ ముందు వాటిని అమలు చేసి ఓట్లు గెలుచుకోవడం జరిగిందని ప్రతి పక్షాల ఆరోపణ.

5. 'ఫ్యామిలీ రూల్ పై అసంతృప్తి..

కేసీఆర్ కుటుంబ పాలనపై విమర్శలు ఎక్కువయ్యాయి. ముఖ్యంగా కీలక పదవులు కుటుంబ సభ్యులకే కేటాయించడం, నిర్ణయాలు కుటుంబం ఆధారంగా తీసుకోవడం — దీనిని 'ఫ్యామిలీ రూల్'గా విపక్షాలు విమర్శించాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో (2023) కాంగ్రెస్ పార్టీ పెద్ద సంఖ్యలో గెలవడం కూడా ఈ అవినీతి ఆరోపణల వల్ల ప్రజలలో వున్న అసంతృప్తి ప్రతిఫలంగా భావించవచ్చు.

ఉద్యమ ప్రస్థానం మరిచి...

తెలంగాణ ఉద్యమం అనేది ఒక సామూహిక ప్రజా ఉద్యమం. అది ఒక్క కుటుంబానికి చెందిన ఉద్యమం కాదు. దాదాపు 60 ఏళ్ల పాటు కొనసాగిన ఉద్యమం వెనుక వేలాది మంది విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, మహిళలు, సామాన్య ప్రజలు ప్రాణ త్యాగాలివ్వగా.. వారి ఆకాంక్షలు నెరవేర్చినట్టు అధికారంలోకి వచ్చిన పార్టీ, అదే ఉద్యమ విలువలను విస్మరించటం ప్రారంభించడంతో అసంతృప్తి మొదలైంది. కేసిఆర్ నాయకత్వంలో పార్టీ ఏర్పడి ఉద్యమాన్ని విజయవంతంగా నడిపించటం గొప్ప విషయమే. కానీ ఉద్యమం విజయించిన వెంటనే పార్టీని కుటుంబ స్వార్థాలకు ఉపయోగించుకోవడం, ఉద్యమ కార్యకర్తలను పక్కన పెట్టడం నిజంగా ఉద్యమ ఆత్మను అవమానించడమే. "తెలంగాణ" అనే పదం ఒక భౌగోళిక గుర్తింపు మాత్రమే కాదు, అది ఒక భావోద్వేగం. వేలాది త్యాగాల ప్రతీక. టీఆర్ఎస్ అనే పేరులోని 'తెలంగాణ' పదాన్ని తొలగించి 'భారత రాష్ట్ర సమితి'గా మార్చడం, పార్టీ జాతీయస్థాయిలో ఎదగాలనే వ్యూహమని చెప్పుకున్నా, ఇది ఉద్యమ కార్యకర్తల గుండెల్లో కత్తిలా గుచ్చుకుంది. తెలంగాణ పేరును తీసివేయడం అంటే ఉద్యమ లక్ష్యాలను మరచిపోవడమే. ఉద్యమ సమయంలో అడిగిన "తెలంగాణ వచ్చాక మనకు ఏముంది?" అనే ప్రశ్నకు ఈ పేరు మార్పే సమాధానంగా కనిపించింది.

కేటీఆర్ వర్సెస్ హరీష్ రావు :

తెలంగాణ రాజకీయాల్లో కెసిఆర్ తర్వాత, సహజంగా నాయకత్వంలో కొత్త తరానికి మార్పు అవసరం అనిపించినా అది కుటుంబ వారసత్వ రాజకీయాల రూపంలో జరగడం ప్రజల అభిప్రాయానికి వ్యతిరేకంగా ఉంది. కేటీఆర్ కి పార్టీ బాధ్యతలలో, ప్రభుత్వ మంత్రిత్వ శాఖలలో అధిక అధికారం కేంద్రీకృతం కావడం, ఇతర నాయకులకు తగిన స్థానం ఇవ్వకపోవడం — ప్రజాస్వామ్య ధర్మాలకు విరుద్ధం. కేటీఆర్‌ను వారసుడిగా తయారు చేయటం, హరీష్ రావును పక్కన పెట్టడం, ఇతర నేతలకు అవకాశాలు తగ్గించటం, పార్టీని ఒక కుటుంబ సంస్థగా మలచింది. ప్రజాస్వామ్యంలో అధికార మార్పు అనేది ప్రజల చేతిలో ఉండాలి. కానీ తెలంగాణలో అధికార మార్పు కుటుంబ వారసత్వంగా కాకుండా ప్రజల తీర్పుల ద్వారా జరిగితే ..అది గౌరవప్రదంగా ఉండేది. కానీ తెరవెనుక అధికార మార్పిడి ప్రయత్నాలు ప్రజల్లో వ్యతిరేకతను పెంచాయి.ఉద్యమంలో ముందుండిన నేతలకు, కార్యకర్తలకు దక్కాల్సిన గౌరవం దక్కకపోవడం పార్టీ అంతర్గతంగా వ్యతిరేకతను పెంచింది. ఈ కుటుంబ పాలన ధోరణి వల్ల, అభివృద్ధి కార్యక్రమాలు చేసినా కూడా ప్రజల నమ్మకం కోల్పోయారు.ఇదంతా ఈ కుటుంబ పాలన ధోరణి పట్ల ప్రజలు వ్యక్తీకరించిన నిరసనే.

బి.ఆర్.ఎస్ మళ్లీ నిలబడాలంటే ?

ప్రస్తుతం కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి, పార్టీలో నేతల మధ్య అంతర్గత రాజకీయాలు బహిర్గతమవుతున్న పరిస్థితి. కేటీఆర్‌హరీష్ రావు వర్గాల మధ్య గోప్యంగా సాగుతున్న గందరగోళం, నాయకత్వ పునర్వ్యవస్థాపనపై అస్పష్టత, బి.ఆర్.ఎస్. భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చింది.తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ప్రజలు ఇప్పుడు ఒక స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారు. కుటుంబ పాలన, వారసత్వ రాజకీయం కాదు. ఉద్యమ కార్యకర్తల, సామాన్యుల పాలన కావాలని కోరుకుంటున్నారు. ప్రస్తుతంగా బి.ఆర్.ఎస్.కి తెలంగాణకు అవసరం ఉందా? అనే ప్రశ్నకు స్పష్టమైన సమాధానం అవసరం ఉంది , కానీ కొత్త తరం నాయకత్వం, ప్రజలతో సంబంధాన్ని తిరిగి నిర్మించుకుంటే మాత్రమే మళ్లీ నిలబడే అవకాశం ఉంటుంది. గెల్చుకునేది. ప్రజల అభిమానం కోల్పోయిన పార్టీలు గతంలో కూడా తిరిగి రావడం చూశాం. టీడీపీ, డీఎంకే , అన్నా డీఎంకే, కాంగ్రెస్ లాంటివి ఉదాహరణలు, బీఆర్ఎస్ పార్టీలో పునఃనిర్మాణం అవసరం. కాని అది పాత శైలిలో కాదు. కొత్త తెలంగాణ మద్దతుతో, ప్రజల ఆకాంక్షలతో సాగితేనే మనుగడ సాధ్యం, అయితే పార్టీని ఉద్యమ విలువలతో పునరుద్ధరించాలి. కుటుంబ రాజకీయం, అధికారం వంశపారంపర్యంగా కొనసాగించాలనే ధోరణిని పారద్రోలాలి. తెలంగాణ ఆత్మగౌరవం, ఉద్యమ భావజాలంకి వ్యతిరేకంగా జరిగే ప్రతి చర్యకూ ప్రజల నుండి తిరస్కారం తప్పదు.



- డాక్టర్. కేశవులు భాషవత్తిని,
ఎండి. సైకియాట్రీ.
చైర్మన్, తెలంగాణ మేధావుల సంఘం.
ఫోన్ : 85010 61659

## చైతన్యానికి నిలువుటద్దం

# వైశ్య వికాస వేదిక

ఉన్నత వర్గమే అయినప్పటికీ సామాజిక రంగంలో అంటీ ముట్టనట్లు ఉండే వైశ్య కులంలో చైతన్యం తీసుకు రావడంలో వైశ్య వికాస వేదిక కీలక భూమికను పోషిస్తున్నది. అన్ని వర్గాలకు అనేక విధాలుగా సహకారం అందిస్తూ కూడా ఎలాంటి ప్రతిఫలం పొందలేని స్థితి నుంచి కులాన్ని వెలుపలికి తీసుకు వచ్చే ప్రయత్నాలను చేపట్టింది. అందుకోసం విద్యార్థులు, యువతను ఎంచుకుంది వేదిక.

వైశ్య విద్యార్థుల్లోని ప్రతిభ సామర్థ్యాలను ప్రపంచానికి పరిచయం చేసే పనికి పూనుకుంది వేదిక. 2017 లో సామాజిక సేవకుడు, రాజకీయ నాయకుడు కాచం సత్యనారాయణ వేదికకు ఊపిరి పోసారు. ప్రతిభ కనపరచిన పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులను ఎంపిక చేసి వారికి ప్రశంసా పత్రాలు అందజేసి ప్రోత్సహించడం ప్రారంభించారు సత్యనారాయణ. 128 సభ్యులతో ప్రారంభమైన వేదిక ఇప్పటివరకు 7,000 మందికి పైగా విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేసింది. రెండు వేల మంది ఉపాధ్యాయులను సముచితంగా గౌరవించింది. ఇంజినీరింగ్ సీటు పొంది ఆర్థిక స్తోమత లేని ఒక విద్యార్థిని చదువు బాధ్యతను స్వీకరించింది. ఈ యేడాది అతను ఇంజనీరింగ్ పూర్తి చేయబోతున్నాడు. పది మంది పాలిటెక్నిక్ విద్యార్థుల చదువుకు వేదిక ఆర్థిక సహకారం అందిస్తున్నది. కోవిడ్ మహమ్మారి కాలంలో లాక్ డౌన్ క్రమంలో 45 రోజుల పాటు పోలీసు సిబ్బందికి మూడు పూటలూ భోజనాలను అందజేసింది. 50 మంది ఆటో డ్రైవర్లకు నెల రోజుల నిత్యావసర సరుకులను అందజేసింది. NDA ప్రభుత్వం తీసుకు వచ్చిన వన్ నేషన్ వన్ టాక్స్ అనే సరికొత్త టాక్స్ పద్ధతి జీ ఎస్ టీకి సంపూర్ణ మద్దతును తెలిపింది. సదరు టాక్స్ పద్ధతిపై పలు అవగాహనా కార్యక్రమాలను నిర్వహించింది. ఈ కార్యక్రమాలు వ్యాపార వర్గాలకు ఎంతో ఉపకరించాయి. దసరా పండుగ సమయాల్లో అలై బలై కార్యక్రమంతో సమయానికి మరింత చేరువైంది. సామాజిక స్మగ్లర్లు వైశ్యులు అంటూ వైశ్య కులంపై విషం కక్కిన కంచె ఐలయ్య వాదనను తిప్పి కొట్టింది. ఆయన రాసినవి పచ్చి అబద్ధాలు మాత్రమే అని వివరిస్తూ కులంలో చైతన్యం తీసుకు వచ్చింది. టెలివిజన్ డిబేట్ల ద్వారా అవి అబద్ధాలు మాత్రమే అని ప్రపంచానికి వివరించింది. కుల జాగృతికి దోహదపడింది. వైశ్య కులం సమాజానికి చేస్తున్న గుప్త సేవలను వివరించింది. ఐలయ్యపై పెద్ద న్యాయ పోరాటమే చేసింది. ఆయన రాతలను నిరసిస్తూ పలు ఆందోళనా కార్యక్రమాలను నిర్వహించింది. ఆయన దిష్టిబొమ్మలను సైతం దగ్ధం చేసింది.

ఆయన రాతల్లోని అబద్ధాలు అసంబద్ధతను వివరిస్తూ వేదిక వ్యవస్థాపకులు,అధ్యక్షులు కాచం సత్యనారాయణ పుస్తక రూపంలో సమగ్ర వివరణను రాసి, విడుదల చేసి ఐలయ్య చెప్పిన అబద్ధాలను పటా పంచలు చేశారు. వైశ్య కులంలో అనాదిగా ఉన్న అంటీ ముట్టని ధోరణి దూరం చేసే అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. సమాజంలో వైశ్య కులం పాత్ర, బాధ్యత , హక్కులపై చైతన్యం తీసుకు వచ్చే కృషి చేస్తున్నది. రాజకీయ రంగంలో వివక్షకు గురౌతున్న వైనాన్ని వివరిస్తూ కులంలో రాజకీయ చైతన్యాన్ని రగిలించింది. ఇంకా అనేక సామాజిక కార్యక్రమాలతో వ్యవస్థాపక అధ్యక్షులు కాచం సత్యనారాయణ సారథ్యంలో ప్రధాన కార్యదర్శి నగునూరు రమేష్, ట్రెజరర్ కండె రామ్ రమేష్ లు వేదిక కార్యక్రమాల్లో సహకరిస్తూ ముందుకు నడిపిస్తున్నారు. హైదరాబాద్ కేంద్రంగా తెలంగాణ అంతటా సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న వేదికకు ఇతర సామాజిక వర్గాల మద్దతు సైతం విశేష స్థాయిలోనే లభిస్తున్నది.



- కండె రాంనరేష్
వైశ్య వికాస వేదిక కోశాధికారి

## నన్ను వివాదంలోకి లాగొద్దు..



**విశ్వంభర, తెలంగాణ బ్యూరో :** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో జస్టిస్ పీసీ ఘోష్ కమీషన్ ఎదుట మాజీ మంత్రి, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఇచ్చిన వాంగ్మూలం అసత్యాలతో కూడుకున్నదని ఆయన అన్ని అబద్ధాలు చెప్పారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈటల ఇచ్చిన సమాధానాలు వాస్తవదూరంగా ఉన్నాయన్నారు. వాంగ్మూలం ఈటల అనాలోచితంగా ఇచ్చారా? లేదంటే ఆ రకంగా ఇవ్వాల్సిన పరిస్థితులు ఆయనకు ఏమైనా దాపురించాయా అని కౌంటర్ ఇచ్చారు. శనివారం సచివాలయంలో మీడియాతో మాట్లాడిన తుమ్మల.. కాళేశ్వరం వివాదంలోకి నన్ను లాగుతున్నారని తప్పుడు ప్రకటనలతో ఎక్కువ రోజులు మభ్యపెట్టలేరని మండిపడ్డారు. ఈటల సబ్ కమిటీ అంశాన్ని ప్రస్తావించారని ఈ సబ్ కమిటీ కాళేశ్వరం నిర్మాణం కోసం వేసింది కాదన్నారు. మేడిగడ్డ బ్యారేజీకి అనుమతులు ఇచ్చాక 15 రోజులకు ఈ రాష్ట్రంలో ఉన్న ఆన్ గోయింగ్ ప్రాజెక్టులపై ఈ సబ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పెండిగ్ ప్రాజెక్టులు ఎస్టిమేషన్ రేట్లకే కాంట్రాక్టర్లు పనులు పూర్తి చేస్తారా? పనులు చేస్తే ఏం చేయాలి? చేయకుంటే ప్రభుత్వం ఏం నిర్ణయం తీసుకోవాలని అనే అంశంపై సబ్ కమిటీ వేశారని చెప్పారు. ఈ కమిటీ కాళేశ్వరం నిర్మాణానికి అనుమతి ఇవ్వలేదని ఈ ప్రాజెక్టుపై సబ్ కమిటీ ఎప్పుడూ నివేదిక ఇవ్వలేదన్నారు. కేబినెట్ అప్రూవల్ కు కాళేశ్వరం ప్రాజెక్టు ఎప్పుడు రాలేదని ఇది కేబినెట్ అప్రూవల్ పొందలేదని స్పష్టం చేశారు. ప్రాణహితపై మాత్రమే స్టేటస్ రిపోర్టు ఇచ్చాం. పెండింగ్ ప్రాజెక్టులపై మాత్రమే తెలంగాణ ప్రభుత్వం కమిషన్ వేసింది.''అని తుమ్మల స్పష్టం చేశారు. కాళేశ్వరం నిర్మాణానికి నాకు సంబంధం లేదని నేను సుమోటోగా జస్టిస్ పీసి కమిషన్ ముందుకు వెళ్తానని, కమిషన్ దృష్టికి వివరాలన్నీ తీసుకువెళ్తానని తుమ్మల స్పష్టం చేశారు.

## విచారణకు హాజరవుతాం..


సంస్థలా ఎన్‌డిఎస్‌ఏగా మారిందని కామెంట్ చేశారు. ఈడీ , సీబీఐలా ఎన్‌డీఎస్ఏ వ్యవహరిస్తుందని ఆరోపించారు. మేడిగడ్డ పిల్లర్ కుంగితే మూడు రోజుల్లోనే ఎన్‌డీఎస్ఏ రిపోర్టు ఎలా వచ్చిందో చెప్పాలన్నారు. తాము కాళేశ్వరం కమిషన్ ముందుకు వెళ్లేందుకు భయపడుతున్నామని రేవంత్ రెడ్డి అంటున్నాడని.. అసలు ఎవడు చెప్పిండు నీకు భయపడుతున్నామని ఫైర్ అయ్యారు. తాము ఖచ్చితంగా కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరవుతామని.. తప్పు చేయనప్పుడు ఎవరికీ భయపడేది లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను చేస్తున్న దుష్ప్రచారాలను తప్పకుండా పటాపంచలు చేస్తామని హరీష్ రావు తెలిపారు.

2 పిల్లర్లు కుంగితే మొత్తం ప్రాజెక్టు కూలినట్లు చెబుతున్నారు..

మేడిగడ్డ బ్యారేజీలోaaaaaaaaaa2 పిల్లర్లు కుంగితే మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టు కూలినట్లు కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. మొత్తంగా ప్రాజెక్టు ద్వారా 20.33 లక్షల ఎకరాలకు నీరు అందించామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మహారాష్ట్ర అభ్యంతరం చెప్పకుండా చర్చలు జరిపామని, ప్రభుత్వం ఏర్పడిన 45 రోజులకే మహారాష్ట్రకు వెళ్లి చర్చించి ఒప్పించామన్నారు. ''కాళేశ్వరం అంటే 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్‌స్టేషన్లు, 21 పంప్‌హౌస్‌లు, 203 కి.మీ సొరంగాలు, 1,531 కి.మీ గ్రావిటీ కాలువలు, 98 కి.మీ ప్రెజర్ మెయిన్స్, 141 టీఎంసీల స్టోరేజీ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తుకు నీటి ఎత్తిపోతలు. తమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి నీరు ఎత్తిపోసేలా మొదట రూపకల్పన చేశారు. తమ్మిడిహట్టి వద్ద నీళ్లు తక్కువ ఉంటాయని ప్రాజెక్టును మేడిగడ్డకు మార్చాం. మేడిగడ్డ బ్యారేజీని 7 బ్లాకులుగా 85 పియర్లుగా నిర్మించారు. కాళేశ్వరం లేకుండా పంటలు పండాయని కాంగ్రెస్ చెబుతోంది. ఈ ప్రాజెక్టు వల్లనే యాసంగిలోనూ పంటలు పండాయి. ఈ ప్రా(మూడవ పేజీ తరువాయి) లభ్యత ఉంది. ఆ నీటితో వేలాది చెరువులు నింపొచ్చు. మేడిగడ్డ నుంచి మల్లన్న సాగర్ వరకు నిర్మించినవన్నీ వాడకంలోనే ఉన్నాయి. కాళేశ్వరం కింద కాలువ ద్వారానే 90 వేల ఎకరాలకు నీరు అందించొచ్చు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణకు గోదావరి జలాల్లో 940 టీఎంసీలు కేటాయించారు. తెలంగాణ గోదావరి జలాలను ఏనాడూ 400 టీఎంసీలకు మించి వాడుకోలేదు. ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టుకు కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగేళ్లలో అనుమతులు కూడా సాధించలేదు. ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించకుండానే కాలువల తవ్వకం పనులు చేపట్టారు. 2007లో ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టు వ్యయాన్ని రూ.17 వేల కోట్లుగా చెప్పారు. ప్రాజెక్టు ప్రారంభించకముందే 2011నాటికి అంచనా వ్యయాన్ని రూ.40 వేల కోట్లకు పెంచారు''అని హరీశ్‌రావు అన్నారు.

## కొత్తగా ముగ్గురికి చోటు

(మూడవ పేజీ తరువాయి)



**ఆ ముగ్గురికి మంత్రి పదవులు..**

తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో మరో ముగ్గురికి కొత్త మంత్రులుగా చోటు దక్కింది. పదేళ్ల తర్వాత పార్టీ అధికారంలోకి రావడంతో ఇప్పటి వరకు ఉన్న మంత్రులతో పాటు మరికొందరికి అవకాశం కల్పించింది పార్టీ హైకమాండ్. సామాజిక సమీకరణాలు, ప్రాంతాల వారిగా ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని దళిత, వెనుకబడిన సామాజికవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలను కొత్త మంత్రి పదవులకు ఎంపిక చేసింది. ఇక చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌ను మాల సామాజికవర్గం నుంచి మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ(మాదిగ)తో పాటు బీసీ నేత ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని కూడా కొత్త మంత్రుల జాబితాలో చేర్చింది.వీరిపేర్లు దాదాఫ/ ఖరారైనట్లు తెలుస్తోంది.

**కేబినెట్‌లో మాకు అవకాశమివ్వండి..**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో పలువురు మాదిగ సామాజిక వర్గానికి ఎమ్మెల్యేలు కలిశారు. మంత్రివర్గంలో తమ సామాజిక వర్గానికి అవకాశం కల్పించాలని కోరారు. వీరు ఇంతకు ముందే దిల్లీలో ఏఐసీసీ నేతలను కూడా కలిసి మంత్రివర్గంలో ఎస్సీ మాదిగ సామాజికవర్గం ఎమ్మెల్యేలకు అవకాశం కల్పించాలని విన్నవించారు. అనంతరం ఆ ఎమ్మెల్యేలు హైదరాబాద్‌కు తిరిగివచ్చి సీఎం రేవంత్‌రెడ్డిని కూడా కలిసి ఇదే అంశంపై విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన వారిలో ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఉన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ ఎన్‌కౌంటర్..



**విశ్వంభర, చర్ల :** ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యం గత కొన్ని రోజులుగా కాల్పుల మోతతో దద్దరిల్లుతోంది. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్‌లో జరుగుతున్న ఆపరేషన్‌లో మూడో రోజు మరో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందారు. వారి మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఘటనాస్థలిలో రెండు ఏకే 47 రైఫిళ్లు, భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డీహైడ్రేషన్, పాముకాటు, తేనెటీగలు దాడి చేయడంతో కొందరు జవాన్లకు అస్వస్థత కలిగింది. గాలింపు సమయంలో మరికొందరు జవాన్లకు గాయాలయ్యాయి. గత మూడు రోజులుగా నేషనల్ పార్క్‌లో మావోయిస్టులకు వ్యతిరేకంగా ఆపరేషన్ కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. గడిచిన రెండు రోజుల్లో మావోయిస్టు అగ్రనేతలు సుధాకర్, భాస్కర్ మృతి చెందారు. సుధాకర్‌పై రూ.కోటి, భాస్కర్‌పై రూ.25లక్షల రివార్డ్ ఉంది. ప్రస్తుతం ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని భద్రతా బలగాలు వెల్లడించాయి.

80 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న నేషనల్ పార్క్ అటవీ ప్రాంతాన్ని మావోయిస్టులు తమకు సురక్షిత ప్రాంతంగా భావించారు. ఈ విస్తీర్ణంలో ఒక్క పోలీస్ స్టేషన్ గానీ.. క్యాంప్ గానీ లేదు. దాన్ని మావోయిస్టులు అవకాశంగా తీసుకుని ఇక్కడ స్థావరం ఏర్పాటు చేసుకున్నారు. నిఘా వర్గాల పక్కా సమాచారంతో పోలీసులు ఈ ప్రాంతాన్ని చుట్టుముట్టినట్లు సమాచారం. ఈ ఆపరేషన్‌లో డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, కోబ్రా దళాలు పాల్గొన్నాయి.కర్రెగుట్టల నుంచి మొదలుకొని అబూజ్‌మడ్ పర్వతాలతోపాటు నేషనల్ పార్కులో అణువణువూ జల్లెడ పడుతుండటంతో మావోయిస్టు పార్టీకి కోలుకోలేని ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. కొద్దిరోజుల క్రితం పార్టీ దళపతి బస్వరాజ్ ఎదురుకాల్పుల్లో మృతిచెందగా.. నేషనల్ పార్కులో ఇప్పుడు అగ్ర కమాండర్లు మరణిస్తున్నారు. ఇదే ప్రాంతంలో భారత బలగాలకు మోస్ట్ వాంటెడ్ అయిన మావోయిస్టు నేత మడావి హిడ్మా కూడా ఉన్నట్లు సమాచారం. అతడి లక్ష్యంగానే ఆపరేషన్ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

## కాళేశ్వరంపై కాంగ్రెస్, బీజేపీవి నాటకాలు: కేటీఆర్



**విశ్వంభర, హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కాంగ్రెస్, బీజేపీలు నాటకాలు ఆడుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఇవాళ హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై వాస్తవాలను ప్రజలకు చెప్పేందుకు హరీశ్ రావు ఏర్పాటు చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. నీటి పారుదల శాఖలో ఏ మంత్రి పనిచేయనంత ఉధృతంగా పదేళ్ల కేసీఆర్ పాలనలో హరీశ్ రావు పని చేశారని అన్నారు. మిషన్ కాకతీయతో పాటు ప్రాజెక్టులను శరవేగంగా పూర్తి చేసి తెలంగాణలో కోటి ఎకరాల మాగాణిని సృష్టించిన ఘనత వారిద్దరికే దక్కిందని తెలిపారు. నేటి పవర్ పాయింట్ చూస్తుంటే.. సీడబ్ల్యూసీ మాజీ సభ్యులు ఆర్.విద్యాసాగర్ గుర్తుకొస్తున్నారని కామెంట్ చేశారు.

కాంగ్రెస్‌వి నిందలు, దందాలు, చందాలు..

తెలంగాణకు సాగు నీటి రంగంలో తెలంగాణకు జరిగిన అన్యాయం ఆనాడు 'నీళ్లునిజాలు' అనే పుస్తకం ద్వారా వెలుగులో తీసుకొచ్చారని గుర్తు చేశారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో నీళ్లు, నిధులు, నియామకాలకు పెద్దపీట వేసి వాటిని ఫుల్‌ఫిల్ చేశామని అన్నారు. పాలమూరురంగారెడ్డితో పాటు సీతారామ ప్రాజెక్ట్‌లను 90 శాతం పూర్తి చేశామని అన్నారు. నేడు నీళ్లు, నిధులు, నియామకాల ట్యాగ్‌లైన్ ఎక్కడో పోయిందని.. ప్రస్తుతం నిందలు, దందాలు, చందాలు రాజ్యం నడుస్తోందని అన్నారు. బీఆర్ఎస్ మీద నిందలు, బిల్డర్లుకాంట్రాక్టర్లతో దందాలు, రాహుల్ గాంధీకి చందాలు అన్న విధంగా కాంగ్రెస్ పాలన కొనసాగుతోందని సెటైర్లు వేశారు. కాంగ్రెస్, బీజేపీలు కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో నాటకాలు ఆడుతున్నారని, నీళ్ల విషయంలో చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అని తెలిపారు. గుజరాత్‌లోని మార్బిలో పెద్ద వంతెనల కూలి 140 మంది చినిపోయినా.. ఎన్డీఎస్ఏ ఎందుకు పోలేదన్నారు. బిహార్‌లో ప్రతి నాలుగు రోజులకు ఒకసారి బ్రిడ్జిలు కూలుతున్నా అడిగే నాథుడే లేడని ఫైర్ అయ్యారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా.. సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలి రూ.100 కోట్లు నష్టం వాటిల్లినా ఇదే ఎన్డీఎస్ఏ ఎక్కడికి పోయిందని అన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్లో 8 మంది ప్రాణాలు కోల్పోయినా.. నేటికి ఆ ప్రాజెక్ట్‌ను పునరుద్ధరిస్తారా అన్న విషయంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్, సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడటం లేదని అన్నారు.

ఆ రెండు పార్టీల తీరు సిగ్గుచేటు..

కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో కేసీఆర్‌తో పాటు హరీశ్ రావు వంద సార్లు చెప్పారని.. కాళేశ్వరంలో వంద కంపోనెంట్లు ఉంటే ఒక్క బ్యారేజీ అని.. అందులో మూడు బ్యారేజీలు, 19 రిజర్వాయర్లు, 21 పంప్ హౌజ్‌లు, 100 కి.మీ సొరంగ మార్గాలు ఉన్నాయని అన్నారు. ఆ వంద కంపోనెంట్లలో ఒక్కటి మేడిగడ్డ అని.. మూడు బ్యారేజీల్లో 371 పిల్లర్లు ఉంటే.. అందులో రెండు పిల్లర్లలో ఒకటి క్రాక్ వచ్చిందని అన్నారు. ఆ విషయాన్ని పట్టుకుని దున్నపోతు ఈనిందని కాంగ్రెస్ అంటే.. దుడ్డెను కట్టెయ్ అని బీజేపీ నేతలు మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. బ్యారేజీ కుంగిన రెండు రోజుల్లోనే NDSA రిపోర్టు బీజేపీ ఆఫీసులో తయారు చేసి వండివార్చరని ఫైర్ అయ్యారు. కానీ, అనూహ్యంగా మేడిగడ్డతో పాటు పార్లమెంట్ భవనాన్ని నిర్మించిన ప్రముఖ నిర్మాణ సంస్థ ఎల్అండ్‌టీ ఎన్డీఎస్ఏ రిపోర్టును తిరస్కరిస్తున్నామని చెప్పడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెంపపెట్టని అన్నారు. కాళేశ్వరం విషయంలో ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని.. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయమని కేటీఆర్ అన్నారు.

# చేప ప్రసాదం పంపిణీకి సర్వం సిద్ధం

**- ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయి**



**విశ్వంభర, హైదరాబాద్:** ఆస్తమా రోగులకు బత్తిన సోదరులు ప్రతీ ఏటా ఉచితంగా సరఫరా చేసే చేప ప్రసాదం పంపిణీకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఈరోజు, రేపు రెండు రోజుల పాటు జరిగే చేప ప్రసాదం పంపిణీకి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ తెలిపారు. చేప ప్రసాదం నిర్వాహకుడు బత్తిని గౌరీశంకర్ గౌడ్‌తో కలిసి ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. రోగులు, వారి సహాయకుల కోసం భోజనం, వసతి, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్న స్వచ్ఛంద సంస్థలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు.మృగశిర కార్తె సందర్భంగా బత్తిన సోదరులు పంపిణీ చేసే చేప ప్రసాదం పంపిణికి నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆదివారం ఉదయం 11 గంటల స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని, అలాగే పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ తో పాటు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొంటారని తెలిపారు.

ఈ చేప ప్రసాదం పంపిణీకి కేవలం తెలుగు రాష్ట్రాల ప్రజలే కాకుండా కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, బీహార్, ఉత్తర ప్రదేశ్, ఒడిసా, చత్తీస్‌ఘఢ్ తదితర రాష్ట్రాల నుంచి అస్తమా బాధితులు వస్తుంటారు. ఫిష్ మెడిసిన్ తీసుకునేందుకు గాను ఇప్పటికే ఎగ్జిబిషన్ మైదానానికి ఉబ్బస వ్యాధిగ్రస్తులు రావడం మొదలు కాగా వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఆర్ అండ్ బీ అధికారులు షెడ్లు, ఫ్లడ్ లైట్లు, క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంచారు. జీహెచ్ఎంసీ అధికారులు శానిటేషన్, జల మండలి మంచినీటి సరఫరా ఏర్పాట్లకు సన్నాహాలు చేస్తున్నారు. చేప ప్రసాదం పంపిణీని దివంగత బత్తిన హరినాథ్ గౌడ్ కుమారుడు అమర్ నాథ్ గౌడ్, సోదరుడు గౌరీశంకర్ లు పంపిణీ చేయనున్నారు.

## హైదరాబాద్‌లో రఫేల్ తయారీ..

# రక్షణ ఉత్పత్తి కేంద్రంగా భారత్

**వివరాలు వెల్లడించిన కిషన్ రెడ్డి**



**విశ్వంభర, హైదరాబాద్:** రఫేల్ యుద్ధ విమానాల్లో ప్రధాన భాగమైన ఫ్యూజ్‌లాజెస్ వ్యవస్థ హైదరాబాద్‌లో తయారు కానుందని కేంద్ర మంత్రి, బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు తన ఎక్స్ అధికారిక ఖాతా ద్వారా వివరాలు షేర్ చేశారు. హైదరాబాద్‌లో రఫేల్ తయారీయ అనేది ఫ్రాన్స్ బయట ఏర్పాటు చేసే తొలి కేంద్రం కావడం విశేషమని తెలిపారు. దీనివల్ల తెలంగాణలో విమాన తయారీ పరిశ్రమ విస్తరించేందుకు, దేశీయ సంస్థలు అత్యాధునిక తయారీ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు వీలు కలుగుతుందని వెల్లడించారు. ఫ్రెంచి సంస్థ దసో ఏవియేషన్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ (టీఏఎస్ఎల్)తో ఒప్పందం కుదుర్చుకుందని పేర్కొన్నారు. దీనితో భారత్, ప్రపంచ రక్షణ ఉత్పత్తుల సరఫరా చేయిన్‌లో బలమైన స్థానాన్ని పొందనుందని తెలిపారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దార్శనిక నాయకత్వంలో భారత రక్షణ ఎగుమతులు అమాంతం పెరిగాయి. 201314లో రూ. 686 కోట్లు నుంచి 202425 నాటికి రూ. 23,622 కోట్లకు చేరి, 80కి పైగా దేశాలకు మన రక్షణ ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయని వెల్లడించారు. భారత్ విశ్వసనీయమైన ప్రపంచ రక్షణ ఉత్పత్తి కేంద్రంగా ఎదుగుతోందని హర్షం వ్యక్తం చేశారు. ఇప్పుడు మనం దిగుమతిదారులం కాదు.. మనమే తయారు చేస్తాం.. మనమే ఎగుమతి చేస్తాం.. అని కేంద్ర మంత్రి కొనియాడారు. ఈ మేరకు టాటా సంస్థ ఒప్పంద పత్రం ప్రకటన ఎక్స్ వేదికగా పంచుకున్నారు. కాగా, భారత వైమానిక దళంలో కీలకంగా వ్యవహరిస్తున్న రఫేల్ యుద్ధవిమానాల తయారీకి సంబంధించి టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్, ఫ్రాన్స్‌కు చెందిన దసో ఏవియేషన్ సంస్థల మధ్య తాజాగా కీలక ఒప్పందం కుదిరింది. రఫేల్ యుద్ధ విమానాలకు చెందిన ప్రధాన భాగాలు హైదరాబాద్‌లో తయారు చేయాలని రెండు సంస్థలు ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం చొరవతో హైదరాబాద్ నగరానికి ప్రతిష్టాత్మక కంపెనీ వచ్చినట్లైంది.



## మేయర్ గద్వాల విజయలక్ష్మికి వేధింపులు

**విశ్వంభర, హైదరాబాద్ :** హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మికి కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి వేధింపులకు గురిచేశారు. అర్ధరాత్రి ఫోన్‌లు చేస్తూ బెదిరింపులకు పాల్పడ్డాడు. ఈ మేరకు ఆమె బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రోజూ అర్ధరాత్రి ఫోన్లు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని వాపోయారు. నాతో పాటు, నా తండ్రి కే.కేశవరావు అంతు చూస్తా అంటూ బెదిరించడంతో పాటు అసభ్యకరమైన పదజాలంతో బూతులు తిడుతున్నారని ఆమె కంప్లైంట్‌లో పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకున్న బంజారాహిల్స్ పోలీసులు.. దర్యాప్తు ప్రారంభించారు. బోరబండలో చనిపోయిన సర్దార్‌కి సంబంధించిన వ్యక్తులమని అగంతకులు చెబుతున్నారని మేయర్ అన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## యావత్ ప్రపంచం భారత్ వైపు చూస్తోంది

**విశ్వంభర, హైదరాబాద్:** దేశంలో గత 11 ఏళ్లుగా సుపరిపాలన సాగుతోందని, అందుకే యావత్ ప్రపంచం భారత్ వైపు చూస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ చేపట్టిన కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా వివరించాలని, వ్యతిరేక ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణకు కేంద్రం అన్ని రంగాల్లో నిధులిచ్చిందని తెలిపారు. ''ఉగ్రవాదుల చేతుల్లో వందలమంది చనిపోతే గతంలో కాంగ్రెస్ స్పందించలేదు. ఉగ్రవాదులు పర్యాటకులను చంపితే 'ఆపరేషన్ సిందూర్' పేరుతో దాడులు చేశాం. తెలంగాణ రాష్ట్రాన్ని రక్షించే పార్టీ బీజేపీ. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ప్రజలకిచ్చిన హామీలను మరిచిపోయాయి'' అని కిషన్ రెడ్డి విమర్శించారు.

## కేటీఆర్, హరీశ్‌తో ఎంపీ వద్దిరాజు



**విశ్వంభర, హైదరాబాద్:** మాజీ మంత్రులు కే.టీ.రామారావు, తన్నీరు హరీష్ రావు, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్, మండలిలో బీఆర్ఎస్ పక్ష నేత సిరికొండ మధుసూదనాచారి తదితర ప్రముఖులతో కలిసి తెలంగాణ భవన్ లో శనివారం జరిగిన సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పాల్గొన్నారు.ఈ సందర్భంగా హరీష్ రావు, కేటీఆర్ లు కాళేశ్వరం సాగునీటి పథకం నిర్మాణంతో తెలంగాణ బీడు భూములు ఏ విధంగా సస్యశ్యామలంగా రూపాంతరం చెందాయో వివరించారు.

## రాజీవ్ స్వగృహ ఫ్లాట్ల వేలానికి కసరత్తు



**విశ్వంభర, హైదరాబాద్:** రాష్ట్రంలో రాజీవ్ స్వగృహ హౌసింగ్ బోర్డు ఫ్లాట్లు, స్థలాలు విక్రయంపై సర్కారు ప్రత్యేక దృష్టి సారించింది. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి అవసరమైన నిధుల సమీకరణలో భాగంగా పలు ప్రాంతాల్లో ఉన్న ఖాళీ స్థలాలు, ఫ్లాట్లు బహిరంగ వేలం వేయాలని హౌసింగ్ బోర్డు, రాజీవ్ స్వగృహ సంస్థలు నిర్ణయించాయి. ఇందుకు సంబంధించి గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాశ్, హౌసింగ్ బోర్డు కమిషనర్ వీపీ గౌతం సిద్ధం చేసిన ప్రతిపాదనలకు వనరుల సమీకరణపై ఏర్పాటైన మంత్రి వర్గ ఉపసంఘం ఆమోదం తెలిపింది. ఈనెల 20వ తేదీ నాటికి ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేయాలని, అందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని నిర్ణయం తీసుకున్నారు.రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో పలు జిల్లాల్లోని 11 ప్రాంతాల్లో ఇప్పటికే పూర్తయి, పాక్షికంగా పూర్తయిన అపార్ట్ మెంట్ల ఫ్లాట్లతో పాటు, ఓపెన్ ప్లాట్లు, హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో నాలుగు ప్రాంతాల్లోని ఓపెన్ ప్లాట్లు, ఖాళీ స్థలాలు బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నారు. ఎటువంటి వివాదాలు లేని భూములు, మంచి అందుబాటులో ఉండే సరసమైన ధరలతో నిర్మించిన అపార్ట్‌మెంట్లు, ఫ్లాట్లు కొనుగోలు చేసుకునేందుకు ఆసక్తి ఉన్నవారు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని గృహ నిర్మాణ సంస్థ కమిషనర్ గౌతం విజ్ఞప్తి చేశారు. ఈ విక్రయాల ద్వారా వచ్చిన ఆదాయంతో ఓఆర్ఆర్ పరిసరాలు, ఇతర జిల్లాల్లోనూ సాధారణ ప్రజలకు అందుబాటులో ఉండేలా హౌసింగ్ పథకాలు చేపట్టాలని భావిస్తున్నారు. వీటిని బహిరంగ వేలం ద్వారా విక్రయించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రాజీవ్ స్వగృహకు సంబంధించినంత వరకు గాజులరామారం, పోచారం, ఖమ్మం పోలేపల్లి ప్రాంతాల్లో అసంపూర్తిగా ఉన్న టవర్లలో... ఒక్కో దానిలో సుమారు 100 నుంచి 150 వరకు ఫ్లాట్లు ఉన్న టవర్ యూనిట్ ఏక మొత్తంగా విక్రయించనున్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచక పాలన కొనసాగిస్తుంది

## ప్రభుత్వ గోశాల ఏర్పాటుకు సాగు భూములను స్వాధీనం చేసుకుంటున్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగిన సబితా ఇంద్రారెడ్డి

**విశ్వంభర, మొయినాబాద్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచక పాలన కొనసాగిస్తుంది అని ప్రభుత్వ గోశాల ఏర్పాటుకు సాగు భూములను స్వాధీనం చేసుకుంటున్నందుకు బాధిత రైతులకు మాజీ మంత్రి,మహేశ్వరం శాసన సభ్యురాలు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గం పరిధి మొయినాబాద్ మున్సిపాలిటీ లో ఎనికెపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని 99.14 ఎకరాల సాగు భూములను ప్రభుత్వం గోశాల ఏర్పాటుకు స్వాధీనం చేసుకుంటున్నందుకు నిరసనగా " పేద రైతులకు మద్దతుగా" భూమిని కోల్పోయిన పేద రైతులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులతో సందర్శించి బాధిత రైతులకు భరోసా కల్పించారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచక పాలన కొనసాగిస్తుందని, గత 17 నెలలుగా రాష్ట్రంలోనే వివిధ నియోజకవర్గంలో ముఖ్యముగా మహేశ్వరం లోని కందుకూరు ఘటన, కొడంగల్ లోని లగచర్ల, నిన్న గద్వాల్, నేడు ఎనికెపల్లి వరుస ఘటనలు బాధిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.భూమిని కోల్పోతున్న రైతులుకు మద్దతుగా స్థానిక అధికారులకు ఫోన్ చేసి వివరణ కోరగా వారు ప్రభుత్వ భూమి అని చెప్పడం జరిగినది. 1998 వరకు ఆ భూమి వాళ్ల పేరు మీద ఉన్నది, వాళ్ళు సిస్తులు కట్టి అట్టి భూమిని వ్యవసాయంగా సాగు చేసుకుంటున్నారని తెలిపారు. ఆ భూమి వాళ్ళ అధీనంలో ఉన్నది వాళ్ళకి హక్కులు ఉన్నాయి కదా 70 ఏళ్ల నుంచి వాళ్ళు సాగు చేసుకున్నారు కాబట్టి వాళ్ళకి ఆ భూమి హక్కు ఉన్నది అని తెలిపారు.. 1998లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ల్యాండ్ ఫోలింగ్ విషయంలో గవర్నమెంట్ అని కాలంలో వచ్చిందని తెలిపారు. రైతులకు ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఈ విధంగా భూములు లాక్కోవటం అన్యాయమని అధికారులకు నిలదీశారు . ఈ ప్రభుత్వం నిజంగా భూమిని పులింగ్ చేయాలంటే ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన చట్ట ప్రకారం చేయాలని కోరుతూ, మొయినాబాదులో వెయ్యి ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నది దాంట్లో ఏర్పాటు చేయండి అని తెలిపారు. ఈ సందర్భంగా భూములు కోల్పోతున్న రైతులకు భరోసా కల్పిస్తూ ఇన్చార్జి మంత్రి తో మాట్లాడుతాను. న్యాయపోరాటం చేద్దామని అన్నారు. బిఆర్ఎస్ స్థానిక నాయకులు మీకు అందుబాటులో ఉంటారు అని వాళ్ళకి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో వేలాదిగా భూమి కోల్పోయిన రైతులు ,వివిధ పార్టీల నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## త్యాగానికి ప్రతీక బక్రీద్

**విశ్వంభర, ఆమనగల్లు:** కల్వకుర్తి నియోజకవర్గం లోని అన్ని మండలాల ముస్లీం,మైనార్టీ సోదరులకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగను నియోజకవర్గంలోని అన్ని మండలాల ముస్లీం, మైనార్టీ సోదరులతో పాటు కుల, మతాలకు అతీతంగా ప్రజలు సోదరాభావంతో జరుపుకోవాలని కోరారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని నియోజకవర్గంలో మసీదులు ఈద్గాలలో పర్యటించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా సహనం, త్యాగం, జాలి, దయ, సేవాగుణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు. బక్రీద్ పండుగ మతసామరస్యానికి ప్రతీక అని హిందూ ముస్లింల మధ్య ఆనందం వెల్లివిరియాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆకాంక్షించారు. కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, మాజీ ఎంపీపీ అనిత విజయ్,మండల అధ్యక్షుడు జగన్, ఆదిపాల్గొన్నారు కృష్ణ నాయక్, ఐ ఎన్ టి యు సి ప్రసాద్, మైనార్టీ నాయకులు ఖాదర్, మెకానిక్ బాబా, రహీం, తదితరులు పాల్గొన్నారు.



## నైనాల బడిబాట లో 10 అడ్మిషన్లు


**విశ్వంభర, నెల్లికుదురు:** మానుకోట జిల్లా నెల్లికుదురు మండల నైనాల యుపిఎస్ హెచ్ఎం సంజీవరావు ఆధ్వర్యంలో చేపట్టిన బడిబాటలో 2రోజుల్లో 10 మంది బాల బాలికలు అడ్మిషన్లు పొందారు.శనివారం నిర్వహించిన బడిబాటలో హెచ్ఎం తో పాటు ఉపాధ్యాయులు గ్రామంలో ఇల్లి ల్లు తిరిగారు. ఉపాధ్యాయుల అంకితభావం,ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు, డిజిటల్ విద్య పై తల్లిదండ్రులకు చెప్పడంతో ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న బొమ్మగాని శ్రీకాంత్ ముగ్గురు పిల్లలు రుత్విక్,ప్రణవ్, లాస్యల తో పాటు మరో ముగ్గురు తమ పాఠశాలలో చేర్పించినట్లు హెచ్ఎం సంజీవరావు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మండల రాజు బృందం తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు



**విశ్వంభర, సంగారెడ్డి:** పటాన్ చెరు పట్టణ కేంద్రంలో అతి పవిత్రంగా భావించే బక్రీద్ పండగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. పటాన్ చేరు మండల కేంద్రంలోని శనివారం ఉదయాన్నే ముస్లిం సోదరులు నూతన దుస్తులు ధరించి ఈద్గాల్లోవద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రార్థనకు వచ్చేవారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా మజీద్ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. అల్లాపై ఉన్న విశ్వాసాన్ని చాటుతూ త్యాగాలకు మారుపేరుగా ఈ పర్వదినాన్ని జరుపుకుంటున్నట్లు వారు తెలిపారు. బక్రీద్ వేడుకలు ప్రజల మధ్య శాంతి సామరస్యాన్ని,సోదర భావాన్ని పెంచుతుందనీ అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటాన్ చేరు సి.ఏ వినాయక్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో బందోబస్తు మధ్య బక్రీద్ వేడుకలు ప్రశాంతంగా పూర్తయ్యాయి.

## చతుర్దశ వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న చిలుక మధుర ఉపేందర్ రెడ్డి



**విశ్వంభర, సరూర్ నగర్ :** మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్ పరిధిలోని సౌభాగ్య పురం కాలనీలోని అలివేలుమంగ పద్మావతి గోదా సమేత వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానము (కంచి కామకోటి పీఠమువారి ఆధ్వర్యంలో) చతుర్దశ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి. ఈ సందర్భంగా వేద పండితులు వారిని మంత్రోచ్ఛారణతో దీవించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ చంద్ర శేఖర్, వైస్ ప్రెసిడెంట్ రమణయ్య, ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి, కోశాధికారి మూర్తి, సౌభాగ్య పురం కాలనీ సెక్రటరీ నరసింహా రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా సోమయ్య జన్మదిన వేడుకలు



**విశ్వంభర, హైదరాబాదు :** అన్నా అనగానే నేనున్నాను అనే పలికే సహోదరుడు సోమన్న. గత కొన్ని సంవత్సరాలుగా జర్నలిజంలో కొనసాగుతూ తాను బాగుపడితే చాలు అనుకోకుండా తోటి జర్నలిస్టును సైతం ఆ దిశగా తీసుకువెళ్లాలని నిరంతరం తపనపడే మహోన్నత వ్యక్తి సోమన్న. సీనియర్ జర్నలిస్టు మామిడి సోమయ్య జన్మదిన వేడుకలు నగరంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఘనంగా సీనియర్ జర్నలిస్టు సోమన్న జన్మదిన వేడుకలు, పలువురు జర్నలిస్టుల శుభాకాంక్షల తో నూతన ఉత్సాహం తో కనిపించిన సోమయ్య.

## నిరాశ వద్దు..నెల రోజుల్లో మళ్లీ ఇందిరమ్మ ఇండ్లు

**- ఎమ్మెల్యే డా.మురళీ నాయక్**



**విశ్వంభర, ఇనుగుర్తి:** ఇందిరమ్మ ఇండ్లు రాని అర్హులైన పేదలు నిరాశ చెందవద్దని మళ్లీ నెల రోజుల్లో 2వ, విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరవుతాయని ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ అన్నారు. మండలంలోని చిన్న ముప్పారంలో శనివారం ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారునికి భూమి పూజ చేసి నిర్మాణ పనులు ప్రారంభించిన అనంతరం ఇనుగుర్తి రైతు వేదికలో ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ, సీఎంఆర్ ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గానికి రెండో విడత సైతం మరో 3500 ఇండ్లు రానున్నట్లు తెలిపారు. సంవత్సరానికి 3500 ఇండ్లు వస్తాయన్నారు. అర్హులందరికీ విడతల వారీగా ఇండ్లు ఇవ్వడమే సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. బేస్మెంట్ లెవెల్ పూర్తికాగానే రూ.1లక్ష, గోడలు స్లాబ్ లెవెల్ పూర్తికాగానే మరో లక్ష, స్లాబు, ఇతర పనులు పూర్తికాగానే పూర్తి బిల్లు చెల్లించబడుతుందని చెప్పారు.కార్యక్రమంలో ఎంపీడీవో హరిప్రసాద్, ఏఎంసి, పిఏసిఎస్ డైరెక్టర్లు కొట్టం రాము, శ్రీను నాయకులు కూరెల్లి సతీష్,బైరు అశోక్ గౌడ్, రాజేందర్ రెడ్డి,తమ్మడ పెల్లి కుమార్,కట్టయ్య,జనార్ధన్,మురళి,ప్రశాంత్,తుమ్మన పల్లి సతీష్,కొయ్యడి యాకాంతం,బైరు శ్రీనివాస్, బొమ్మెర రమేష్,దుర్గ స్వామి వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి పోలింగ్ బూత్ లో మొక్కలు నాటండి : డాక్టర్ ఎన్ గౌతమ్ రావు



విశ్వంభర, హైదరాబాదు : భారతీయ జనతా పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పాటు చేసి 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి డివిజన్లో నిర్వహించాల్సిన కార్యక్రమాల పైన జిల్లా కార్యక్రమాల కన్వీనర్ ఏడెల్లి అజయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కార్యాశాల కార్యక్రమాలకి రాష్ట్ర పార్టీ తరపున ముఖ్యఅతిథిగా బిజెపి సీనియర్ నాయకుడు డాక్టర్ ఎన్.గౌతమ్ రావు విచ్చేసి జూన్ 9 నుంచి జూన్ 25 ఎమర్జెన్సీ రోజు వరకు పార్టీ చేపట్టాల్సినటువంటి కార్యక్రమాల పైన వివరంగా తెలపడం జరిగింది. డివిజన్లలో సంకల్ప సభలు, శక్తి కేంద్రాల వారిగా రచ్చబండలు,జిల్లా స్థాయిలో ప్రొఫెషనల్ మీట్, డిజిటల్ ప్లాట్ ఫామ్స్ పైన (మై గావ్ పోర్టల్ లో) ఏడిటోరియల్స్ బ్లాక్స్, వివిధ రకాల పోటీలను నిర్వహించాలని కోరారు. ప్రతి పోలింగ్ బూత్ లో మొక్కలు నాటే విధంగా చర్యలు చేపట్టాలని జూన్ 23న డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ గారి బలిదాన్ దివస్ దివస్ను పురస్కరించుకొని ప్రతి డివిజన్లో పోలింగ్ బూతుల వారిగా కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలియజేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు మాజీ మంత్రి సి.కృష్ణ యాదవ్, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి, రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి ఎన్ వి సుభాష్, రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షులు జి ఆనంద్ గౌడ్, నంద కిషోర్ యాదవ్, సి.కృష్ణ గౌడ్ కార్పొరేటర్ ఉమా రమేష్ యాదవ్, బుజేందర్ కుమార్, పి ప్రసాద్, ప్రేమ్ కుమార్, రాఘవరెడ్డి సెంట్రల్ హైదరాబాద్ జిల్లా డివిజన్ బిజెపి అధ్యక్షులు, జిల్లా బిజెపి పదాధికారు నియమించిన కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## సొంతింటి నిర్మాణ కల నెరవేరుతోంది

**- ఎమ్మెల్యే మురళి నాయక్**



విశ్వంభర, నెల్లికుదురు: పేదలు ఇల్లు నిర్మించుకునే కల సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలోనే నెరవేరుతోందని ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ అన్నారు. మండలంలోని హనుమాన్ నగర్(తారా సింగ్ బావి) తండాలో ఇందిరమ్మ లబ్ధిదారు ఇల్లుకు శనివారం ఎమ్మెల్యే భూమి పూజ నిర్మాణ శంకుస్థాపన చేశారు.అనంతరం నెల్లికుదురు అమూల్య గార్డెన్లో జరిగిన సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని అల్లుడు వస్తే ఎక్కడ పడుకుంటాడని అవాకులు చవాకులు పేలుతూ 10 సం.ల పాటు అధికారంలో ఉండి ఒక్క నిరుపేదకు సైతం ఇల్లు ఇవ్వలేదని విమర్శించారు. పైగా ఖజానా ఖాళీ చేసి అప్పుల పాలు చేశారన్నారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నదని తెలిపారు. 6 గ్యారంటీలను అమలు చేస్తూ పలు సంక్షేమ పథకాలను అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తహసిల్దార్ చంద నరేష్,ఎంపీడీవో బాలరాజు, పిఎసిఎస్ ఏఎంసీ డైరెక్టర్లు గుగులోతు బాలాజీ నాయక్,బెల్లి నరసయ్య,నరేందర్,భాస్కర్, యాకసాయులు కాంగ్రెస్ జిల్లా మండల గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన

**అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్**



**విశ్వంభర, కేసముద్రం :** మండలంలోని కల్వల గ్రామపంచాయతీలో ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమం కేసముద్రం మండల కల్వల మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ యొక్క బడి బాట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ.. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధనతో పాటు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం జరుగుతుందని, ఉచిత పాఠ్య పుస్తకాలు, డిజిటల్ విద్యాబోధన, స్కూల్ యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం, అటల్ టింకరింగ్, ల్యాబ్ వంటి అత్యాధునికమైన సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు.కావున గ్రామాలలో ఉన్న పేద ప్రజల పిల్లలకి నాణ్యమైన విద్య ను అందించడానికి వసతి గృహాల్లో డైట్ చార్జీలు పెంచి వారికి అన్ని విధాలుగా అందుకుంటూ వారిని ఉత్తములుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం కావున ప్రతి ఒక్క పిల్లాడు ప్రభుత్వ పాఠశాలలో చదివించండి కార్పొరేట్ విద్యకు ధీటుగా ప్రభుత్వ స్కూల్ లలో అందిస్తున్నాం అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణ చంద్రమోహన్ నాగరాజు నరసయ్య లలిత సురేందర్ రమ్య నాయకులు, గండి శీను మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### అన్నప్రసాద వితరణలో పాల్గొన్న ఉప్పల



**విశ్వంభర, గచ్చిబౌలి :** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా మహిళ విభాగ్ ఆధ్వర్యంలో మనికొండ మర్రిచెట్టు దగ్గర ఐ వి ఎఫ్ రంగారెడ్డి జిల్లా మహిళ విభాగ్ అధ్యక్షురాలు బండ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో టి పీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ,టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ,అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ , రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త , ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ప్రథమ మహిళ ఉప్పల స్వప్న లు ముఖ్య అతిథులుగా హాజరు అయ్యారు.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కన్న అన్నప్రసాద వితరణ కార్యక్రమం గొప్పది అని ఆయన అన్నారు.అన్నప్రసాద వితరణ ద్వారా అనేక మంది కి ఆకలి తీర్చిన వారిని అవుతాము అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా విభాగ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ అనూష , కోశాధికారి శ్వేత, అడిషనల్ జనరల్ సెక్రెటరీ లావణ్య , మాధురి, స్వప్న , కటకం శ్రీనివాస్ గుప్త , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంజుల, అర్చన, జూబ్లీ హిల్స్ మహిళ విభాగ్ అధ్యక్షురాలు స్వాతి , చింతల రజినీకాంత్ గుప్త, లోకేష్, శ్రీనివాస్, ఆర్య వైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిద్ధేంద్ర అకాడమీ వార్షికోత్సవాలు



**విశ్వంభర, హైదరాబాద్;** రవీంద్రభారతిలో శుక్రవారం సాయంత్రం సిద్ధేంద్ర ఆర్ట్స్ అకాడమీ 43వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం సిద్ధేంద్ర ఆర్ట్స్ అకాడమీ జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ దేవసేన (జర్నలిస్ట్) ఆధ్వర్యంలో నిర్వహింపబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా చిన్నారులు పలు పాటలకు నృత్యాలు చేసి వేడుకకు వచ్చిన వారందరిని వారి నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జిల్లా జడ్జి మాలాద్రి, మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి, శంకర్ శర్మ పాల్గొన్నారు. ఈ సిద్ధేంద్ర అకాడమీ ఇలాంటి వార్షికోత్సవాలు మరెన్నో చేసుకోవాలని మనస్ఫూర్తిగా విన్నవించుకుంటున్నామని తెలిపారు.

## గిరిజన హక్కుల సంఘం నూతన సంస్థ ఆవిర్భావం



**విశ్వంభర, హైదరాబాదు:** గిరిజన హక్కుల కోసం, గిరిజనుల గోసను ప్రభుత్వాన్ని తెలియజేసేందుకు, గిరిజనుల సామాజిక బాధ్యతపై రాష్ట్రంలో ఒక కొత్త సంస్థ ఏర్పడడం శుభ పరిణామం అని సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి అన్నారు. హైదరాబాద్ బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రాష్ట్రంలో గిరిజన హక్కుల సంఘం నూతన సంస్థ ఏర్పాటు కార్యక్రమం జరిగింది. ఈ సంస్థ. ను ముఖ్య అతిథిగా సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, పౌర హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి నారాయణ రావు ప్రారంభించారు. సంస్థ ముఖ్య సలహాదారులు గూగుల్ కిషన్ నాయక్, దేశభక్త ప్రజాతంత్ర సంస్థ రాష్ట్ర అధ్యక్షులు రాజు, గిరిజన కుల సంఘం రాష్ట్ర కన్వీనర్ బానోతు రామారావు , రాష్ట్ర కో కన్వీనర్ బాలునాయక్, భూక్య శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు సంతోష్ , రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## స్టీవెన్ సన్ వెంకన్న లకు తెలంగాణ ఐకాన్ అవార్డ్స

### గుడిసె రూబీ స్టీవెన్ సన్ కు తెలంగాణ ఐకాన్ అవార్డు



**విశ్వంభర, హైదరాబాదు:** తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబర్ పేటకు చెందిన రూబీ స్టీవెన్సన్ కు ప్రధాన కార్యదర్శి పిండిగ వెంకన్న లకు తెలంగాణ ఐకాన్ అవార్డు లభించింది. సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంలోని సిటీ కల్చర్ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో నిర్వహకులు తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించినందుకు ఆయనకు తెలంగాణ ఐకాన్ అవార్డు ప్రధానం చేశారు కార్యక్రమంలో ఉప్పు సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులకు ఎన్ఎఫ్ హెచ్సి గైడె న్స్



**విశ్వంభర, ఇనుగుర్తి:**సామాజికంగా వెనుకబడిన గ్రామీణ ప్రతిభావంతులైన విద్యార్థులకు విద్యా దిశగా మార్గనిర్దేశనం చేయడమే లక్ష్యంగా ఎన్ఎఫ్హెచ్సి ఫౌండేషన్ ఇండియా స్వచ్ఛంద సంస్థ, జేఈఈ 2025 అర్హత పొందిన విద్యార్థుల కోసం ఉచిత మెంటార్షిప్, వెబ్ కౌన్సిలింగ్ సేవలు అందిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శాస్త్రవేత్త మోహన్ నిట్, వరంగల్ పూర్వ విద్యార్థి, డైరెక్టర్ నరేష్ నిట్ దుర్గపూర్ పూర్వ విద్యార్థి, జనరల్ సెక్రటరీ జయకృష్ణ శనివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు ఐఐటి,నిట్ పూర్వ విద్యార్థులచే వ్యక్తిగత మెంటార్షిప్ పరిశ్రమ అనుభవజ్ఞులచే కెరీర్ మార్గదర్శకత్వం వెబ్ కౌన్సిలింగ్, కోర్సు ఎంపిక, జోసా ఆప్షన్ల ఎంపికపై సహాయం పూర్తిగా ఉచితంగా అందించబడుతుందని పేర్కొన్నారు. తమ పేర్లు నమోదు కొరకు వాట్సాప్ నెంబరు 78927 82387, ఇంకా సమాచారం కోసం 95737 76171, 81793 44090, 63038 29113 మొబైల్ సంప్రదించాలని తెలిపారు.

# గిరిజన హామీల అమలుకు రాష్ట్రవ్యాపిత ఉద్యమం

**- తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో నేతల పిలుపు**



**విశ్వంభర, హైదరాబాదు :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కావస్తున్నా చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో గిరిజనులకు ఇచ్చిన 16 రకాల హామీలలో ఒక్క హామీలు కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తూ గిరిజనులను మోసం చేస్తోందని ఆరోపించారు. తక్షణం గిరిజన హామీలపై మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసి అమలకు కార్యాచరణ ప్రకటించాలని లేకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని చేపడతామని శనివారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం ధర్మా నాయక్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో నేతలు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరాం నాయక్, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సహాయ కార్యదర్శులు భూక్యా వీరభద్రం, గుగులోత్ భీమా సాహెబ్,ఎం.బాలు నాయక్,చందు నాయక్, అశ్వినీ,భూక్యా హరి,ఎర్రా నాయక్, అమర్ సింగ్,బాల్యా నాయక్,గోపి,దీప్లా, రాంకుమార్,మహిపాల్ నాయక్,వెంకట్రామ్ నాయక్ తదితరులతోపాటు అన్ని జిల్లాల నుండి రాష్ట్ర,జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే గిరిజన హామీలను అమలు చేస్తామని ఆనాడు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో జరిగిన బహిరంగ సభలో ప్రకటించారని గుర్తు చేశారు.

అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా అమలు చేయకుండా కాలయాపన చేస్తూ గిరిజనులను మోసం చేస్తోందని విమర్శించారు.

గిరిజన హామీలు ఎప్పుడు అమలు చేస్తారని గిరిజన ప్రజలు ఆశతో ఎదురు చూస్తున్నారన్నారు. హామీల అమలు ఆలస్యం కావడం వల్ల గిరిజనులకు తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు.గిరిజన సంక్షేమ శాఖ రాజ్యాంగబద్ధ అధికారాలు కలిగిన 5వ షెడ్యూల్ ప్రాంతంతోపాటు గిరిజనులకు అనేక హక్కులు, చట్టాలు అమల్లో ఉన్నాయన్నారు. గిరిజన ఎమ్మెల్యేలలతో కూడిన గిరిజన సలహామండలిని, గిరిజన శాఖామంత్రిని ఇప్పటివరకు నియమించకుండా గిరిజనులను అవమాన పరుస్తోందని ఆరోపించారు.



## ఇనుగుర్తి ఈద్గాలో బక్రీద్ ప్రార్థనలు

**విశ్వంభర, ఇనుగుర్తి:** మండల కేంద్రం ఇనుగుర్తి లో ముస్లింలు బక్రీద్ పండుగ పురస్కరించుకొని శనివారం స్థానిక ఊరు చివర గల ఈద్గావద్ద ఈదుల్ అజ్ హా ప్రార్థనలను భక్తిశ్రద్ధలతో చేశారు.అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.కార్యక్రమంలో మజీద్ ఏ అక్సా మోలిసాబ్ అబ్దుల్ రహమాన్, సదర్ ఎండి నబి, నాయిబ్ సదర్ ఎండి అమీర్, కమిటీ సభ్యులు తాజుద్దీన్ ఖాన్, యాకుబ్ పాషా, ఖలీల్, రహీం, సలీం, అబ్దుల్ హకీం,జలీల్,జుల్ఫేకర్ మత పెద్దలు తదితరు పాల్గొన్నారు.

## ముజిబ్ కు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన టిఎన్జీవోస్ నేతలు..



**విశ్వంభర, బషీర్ బాగ్:** బక్రీద్ పర్వదిన సందర్భంగా టిఎన్జీవో సెంట్రల్ యూనియన్ జనరల్ సెక్రటరీ డాక్టర్ ఎస్ ఎం హుసేని ముజీబ్ కు టీఎన్జీవోస్ స్కూల్ ఎడ్యుకేషన్ సెంట్రల్ ఫోరం ప్రెసిడెంట్ కె ఆర్ రాజ్ కుమార్, టీఎన్జీవోస్ యూనియన్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పర్వతాలు వారి బృందం మర్యాదపూర్వకంగా కలిసి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపి వారిని బొకే శాలువాతో సత్కరించారు, ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ పబ్లిసిటీ సెక్రటరీ వైదిక శాస్త్రి, ఐటిఐ శ్రీ సత్యనారాయణ, టీఎన్జీవోస్ యూనియన్ స్కూల్ ఎడ్యుకేషన్ సెంట్రల్ ఫోరం జాయింట్ సెక్రటరీలు సుదర్శన్, శ్రీనివాస్ బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ శివ, ఈసీ మెంబర్స్ శివరాజ్, శ్రీ బాలాజీ గోస్వామి, మహేష్ గౌడ, శ్రీ పురుషోత్తం, బంగారయ్య, హనుమంతు, చౌష్ పాల్గొన్నారు.

## ప్రపంచ ఆహార భద్రత దినోత్సవం సందర్భంగా అన్నదానం



**విశ్వంభర, బిఎన్ రెడ్డి నగర్ :** ప్రపంచ ఆహార భద్రత దినోత్సవం సందర్భంగా మదర్ తెరిసా చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో మదర్ ల్యాంపులో మానసిక వికలాంగులకు అన్నదానం చేపట్టారు సామాజిక కార్యకర్త చేపూరి శంకర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఆహారం అందక ఎంతోమంది ప్రజలు చనిపోతున్నారనీ, అలాగే చాలా ఫంక్షన్ లో లెక్కలు లేనంత అన్నం వృధా కూడా అవుతుంది. కావున మనకున్న సమయంలో సేవా మార్గంలో నడిచి వృద్ధులను అనాధలను, మానసిక వికలాంగులను, పేదవారిని, బీదవారిని ఆదుకోవలసిన సామాజిక బాధ్యత ఎంతో ఉందని పుట్టినరోజులు ఈ పుణ్యస్థలంలో జరుపుకోవాలని కోరారు. దాతలు అయినా సర్కిల్ ఇన్స్పెక్టర్ కర్నాటి స్వామి గౌడ్, కర్నాటి కావ్య లకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యోగిత మదర్ లాంప్ ఇంచార్జ్ మమత సందీప్ మానసిక వికలాంగులు పాల్గొన్నారు.

## ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలో ముస్లిం సోదరులు త్యాగానికి ప్రతీకగా ఘనంగా జరుపుకునే బక్రీద్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ఎస్కే చాంద్ నివాసంలో తేనీటి విందు స్వీకరించి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీటీసీలు గొరిగే నరసింహ, ఎండి అమీర్, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు కోనూరు శ్రీనివాస్, వంగాల యాదయ్య, బొడ్డుపల్లి రాజు, ఎండి మోసబ్, ఎండి అంజాద్, సయ్యద్ రహన్, ఎండి ముజాహిద్ ఖాన్, ఎండి లతీఫ్, మథిన్, యాకూబ్, సోయల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



**సింగరేణి మండలం కారేపల్లి గ్రామంలో నీ వై ఎస్ ఎన్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో జరిగిన మదగాని నాగమణి - నాగేశ్వరరావు , దంపతుల కుమారుడు శరత్ యాదవ్ - జాహ్నవిల వివాహ రిసెప్షన్ కి నేషనల్ హ్యూమన్ రైట్స్ చిల్డ్రన్ అండ్ ఉమెన్స్ ఎంపవర్మెంట్ ఆర్గనైజేషన్ సంస్థ చైర్మన్, జాతీయ నాయకులు మహమ్మద్ మొహీనుద్దిన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు . ఆయన వెంట తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఆదేర్ల రాధా, గోవిందు , హన్మకొండ జిల్లా అధ్యక్షులు విన్న కోట గోవర్ధన్, మహబూబాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు సంపత్ కుమార్ , అడ్వయిజర్ కె.భూపాల్ , తదితరులున్నారు.**

**- విశ్వంభర, ఖమ్మం**

## కేశవరావు హత్య తీరు కొత్తతరాన్ని కమ్యూనిజం వైపు ఆకర్శిస్తుంది

**- సంతాప సభలో పి ప్రసాద్**



**విశ్వంభర, శ్రీకాకుళం:** గుండెకోట ఎన్కౌంటర్లో అమరుడైన మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి కా. నంబాల కేశవరావు సంతాపసభ ఈరోజు శనివారం శ్రీకాకుళం క్రాంతి భవన్ (సిపిఐ జిల్లా ఆఫీస్) లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్ అధ్యక్షతన వివిధ వామపక్షాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగింది. సభకు ముందు కేశవరావు చిత్ర పటానికి అమర వీరుల బంధు మిత్రసంఘం నాయకులు జోగి కోదండం పూల మాల వేసి సభ మౌనం పాటించింది. వేదిక పైకి వక్తల్ని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి వంకల మాధవరావు ఆహ్వానించారు. ఈ సభలో ప్రధాన వక్తగా పాల్గొన్న సిపిఐ (ఎంఎల్) న్యూడెమాక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పి ప్రసాద్ మాట్లాడుతూ కా.నంబాల కేశవరావును మోడీ ఫాసిస్టు ప్రభుత్వం హత్య చేయడమే కాక మృత దేహాన్ని గానీ, అస్తికలు, చితాభస్మం గానీ కుటుంబ సభ్యులకు యివ్వకపోవడం మోడీ ప్రభుత్వ అభద్రతనూ, భయభీతుల్ని వెల్లడి చేస్తోందన్నారు. తాను హిందూ మత పక్షపాతిగా చెప్పుకునే మోడీ సర్కార్ హిందూ ధర్మం ప్రకారం కర్మకాండ చేసుకునే వీలు కూడా ఆ కుటుంబానికి లేకుండా చేయడం హిందూ మతం పట్ల వాళ్ళ కపట ప్రేమను వెల్లడిస్తోందన్నారు. కేశవరావు, సుధాకర్ వంటి విప్లవ యోధుల్ని భౌతికంగా చంపిన మోడీ సర్కార్ విప్లవ రాజకీయ శక్తుల్ని నిర్మూలించినట్లు మురిసిపోవడం భ్రమగా మిగలక తప్పదన్నారు.


ఈ సభలో సిపిఐ పార్టీ నుండి కా.తిరుపతిరావు, సిపిఐ (యం) నుండి కె.మోహనరావు, సిపిఐ (యంయల్) నుండి కా.తాండ్ర అరుణ మాట్లాడుతూ తాము వేర్వేరు రాజకీయ పార్టీలకి చెందినా మోడీ సర్కార్ హత్యకాండకు వ్యతిరేకంగా ఐక్యంగా నిలబడతామనన్నారు. భౌతికంగా ఈ సభకు హాజరుకాలేక పోయినా తమ భాగస్వామ్యం ఉన్నట్లు భావించాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్, సోషలిస్టు యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా నాయకులు సందేశాలు పంపారు.

## దేశంలో విద్యారంగాలో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం



**విశ్వంభర, హైదరాబాదు :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జాతీయ కమిటీ సమావేశాలు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్ష కార్యదర్శులు వీపీ సాను మయుక్ బిస్వాస్ మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారు. దేశంలో విద్యారంగంలో మతోన్మాదాన్ని జపిస్తూ నూతన విద్యా విధానం 2020 పేరుతో విద్యలో మతం పేరుతో సిలబస్ పెడుతున్నారు. అదేవిధంగా ఎన్సీఈఆర్టీ పుస్తకాల్లో దేశ స్వాతంత్ర ఉద్యమంలో పోరాడిన మహనీయుల చరిత్రలను తొలగిస్తున్న పరిస్థితి ఉంది బిజెపి మత ఉన్మాదాన్ని పెంచి పోషిస్తుంది. యూనివర్సిటీలలో విద్యలో మత విద్వేషాలు సృష్టించే విధంగా తనకు అనుగుణంగా ఉన్న వైస్ ఛాన్స్ లను పెడుతున్నారు అదేవిధంగా నూతన విద్యా విధానం పేరుతో దేశంలో విద్యను ప్రైవేటీకరణ చేస్తున్నారు. అదే విధంగా సి బి ఎస్ సి మరియు సెంట్రల్ యూనివర్సిటీలలో ఫీజులు అధికంగా పెంచుతున్నారు. దీనివల్ల బడుగు బలహీన వర్గ విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో విద్యలో పోటీపడే స్థాయిలో దేశంలో విద్య వ్యవస్థ ఉండాలి కానీ విద్యార్థుల మధ్య వైశ్యమ్యాలు సృష్టించే విధంగా విద్యా విధానాలను బిజెపి ప్రభుత్వం క్రియేట్ చేస్తుంది. దీనివలన విద్యారంగానికి తీవ్ర నష్టం కలుగుతుంది. మరియు బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన విద్యా విధానం రద్దు చేయాలి మరియు సెంట్రల్ యూనివర్సిటీల భూముల పరిరక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలి అదే విధంగా విద్య కార్పొరేటీకరణ ప్రైవేటీకరణ మత ఉన్మాదాన్ని ప్రోత్సహించద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షురాలు డిప్సిత దార్, నితీష్ నారాయణ ,దినిత్ దేంట,అశోక్, జాతీయ సహకార దర్శి ఆదర్శ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్. రజనీకాంత్ .టి నాగరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ పాల్గొన్నారు.

## వైభవంగా జరిగిన కుర్తాళ పీఠం ఉత్తరాధికారి పట్టాభిషేక మహోత్సవం



**విశ్వంభర, హైదరాబాద్ :** తమిళనాడు కుర్తాళం లోని ప్రసిద్ధి చెందిన శ్రీ సిద్ధేశ్వరి పీఠం పీఠాధిపతులు జగద్గురువులు సిద్ధేశ్వరానంద భారతి మహాస్వామి వారిచే పీఠం ఉత్తర పీఠాధిపతులుగా దత్తేశ్వరానందభారతి స్వామి వారి పట్టాభిషేకము వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పీఠం మేనేజర్ మూర్తి రాజు మాట్లాడుతూ తెలుగు వారైనా శ్రీ మౌనస్వామి స్థాపించిన శ్రీ సిద్ధేశ్వరి పీఠంలో ఎందరో ఋషులు మునులు తపస్సు , సాధన చేసిన ప్రదేశమని భారత దేశం నలుమూలల నుండి ప్రతినిత్యం భక్తులు వచ్చి ఇక్కడ సాధన చేస్తారని తెలిపారు. పీఠ పురోహితులు మాచవోలు రమేష్ శర్మ ఆధ్వర్యంలో జరిగిన పట్టాభిషేకం మహోత్సవాలలో గత ఐదు రోజులుగా పీఠ దేవతలకు విశేష అభిషేకము, పూజలు, అర్చనలు, హోమాలు, లలితా కామేశ్వరుల కళ్యాణోత్సవములు నిర్వహించామని తెలిపారు. శ్రీ సిద్ధేశ్వరానంద భారతి మహాస్వామి వారు కుర్తాళ యోగుల విశిష్టతను తెలుపుతూ, ఉత్తర పీఠాధిపతి శ్రీ దత్తేశ్వరానంద భారతి స్వామి వారు కుర్తాళ పీఠ వైభవాన్ని ముందుకు తీసుకు వెళతారని కొనియాడారు. దత్తేశ్వరానంద భారతి స్వామి వారు మాట్లాడుతూ డాక్టర్ గా వైద్య వృత్తిని వదులుకొని భక్తి మార్గంలో సాధన చేస్తున్న సమయంలో శ్రీ మౌన స్వామి వారి అనుగ్రహంతో వచ్చిన ఈ అవకాశం ద్వారా ధర్మ ప్రచార కార్యక్రమాలు చేస్తూ, పీఠం ద్వారా భక్తులకి సేవలందిస్తూ పీఠం వైభవాన్ని ముందుకు తీసుకు వెళతానని తెలియజేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ సురభి వాణి దేవి, ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన కర్త అనంతలక్ష్మి, శ్రీ మా శర్మ, స్థానిక బిజెపి నాయకులు, స్వామి వారి దగ్గర సన్యాస దీక్ష తీసుకున్న యతులు, భారతదేశము నలుమూలల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

**- కలెక్టర్ రాహుల్ రాజ్**



**విశ్వంభర, మెదక్ :** ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలో మత్స్యకార సంఘాల ఆర్థిక అభివృద్ధి ధ్యేయంగా చేపట్టిన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి ఉపయోగనికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపునిచ్చారు. శనివారం మెదక్ జిల్లా లోని చిన్న శంకరంపేట్ మండలం మదూర్ గ్రామంలోని ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన చేప కొలనులు కేంద్రం నిర్మాణాల పనులను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు పనులలో పాల్గొనాలని, మండల వారిగా నిర్దిష్టమైన లక్ష్యాల ద్వారా ఫిష్ పాండ్స్ పెద్ద ఎత్తున నిర్మాణం చేపట్టడంతో పాటు నీటి సంరక్షణ చర్యలు చేపట్టవచ్చున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో ఉత్సాహంగా పనిచేస్తూ భూమిలేని నిరుపేదకు ఆత్మీయ భరోసా పథకాన్ని అర్హత పొందాలన్నారు. ఉపాధి హామీ పథకం పనిచేసే దగ్గర తాగునీటి, ఇతర సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ఫిష్ పాండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి గ్రౌండింగ్ చేసుకున్నట్లయితే చేపల పెంపకంతో మత్స్యకార సంఘాలకు ఆర్థిక భరోసా చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు స్తంభాన్ని ఢీ కొట్టిన కారు

**ఇద్దరు సాఫ్ట్వేర్ ఉద్యోగులు మృతి**

**విశ్వంభర, ఘట్కేసర్ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఘట్కేసర్ మున్సిపాలిటీ ఎదులాబాద్ లో శనివారం తెల్లవారుజామున విద్యుత్ స్తంభాన్ని కారు ఢీకొని అందులో ప్రయాణిస్తున్న ఇద్దరు సాఫ్ట్వేర్ ఉద్యోగులు మృతి చెందగా మరొకరి పరిస్థితి విషమంగా ఉంది.సంఘటన వివరాల్లోకి వెళితే...కుంట్లూరుకు చెందిన భార్గవ్ యాదవ్, సైనిక్ పురి కి చెందిన వర్షిత్, ఓల్డ్ అల్వాల్ కి చెందిన ప్రవీణ్, వైజాగ్ కు చెందిన దినేష్ వీరంతా యాక్సెంచర్ కంపెనీకి చెందిన సాఫ్ట్వేర్ఉద్యోగులుగా తెలుస్తోంది. వీరు ఎదులాబాద్ లోని విహారి ఫామ్ హౌస్ లో బస చేసి శుక్రవారం అర్ధరాత్రి టి ఎస్ 08 హెచ్ ఈ 5796 కారులో తిరిగి వెళ్తుండగా ఎదులాబాద్ నుంచి మాదారం క్రాస్ వద్దకు రాగానే కారు విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. ప్రమాదంలో భార్గవ్ యాదవ్, వర్షిత్ లు అక్కడికక్కడే మృతి చెందారు. డ్రైవింగ్ చేస్తున్న ప్రవీణ్ కు తీవ్ర గాయాలయ్యాయి. దినేష్ కు ఎలాంటి గాయాలు కాలేదు. సంఘటన స్థలానికి చేరుకున్న ఘట్కేసర్ పోలీసులు ప్రవీణ్ ను చికిత్స కోసం ఆస్పత్రికి తరలించగా, మృతదేహాలను గాంధీ మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.



## బిఆర్ఎస్ పదేండ్లలో సాధించింది ఏమీ లేదు

**విశ్వంభర, కడ్తాల్:** పదేళ్ల పాలనలో పథకాలు ,ప్రాజెక్టుల పేరుతో బిఆర్ఎస్ నాయకులు రాష్ట్రాన్ని దోచుకొని దాచుకున్నారని ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ్మ, డిసిసి ప్రధాన కార్యదర్శి నేనావత్ బిక్యా నాయక్ , మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్య నాయక్ ఆరోపించారు. రాష్ట్ర సంపధను కొల్లగొట్టిన అవినీతిపరులను కాంగ్రెస్ ప్రభుత్వం ఉపేక్షించ బోదు అన్నారు . కడ్తాల మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాలేశ్వరం అవినీతి అక్రమాలపై కమిషన్ నోటీసులు ఇస్తేనే మాజీ సీఎం కేసీఆర్, బిఆర్ఎస్ నాయకులు తట్టుకోలేకపోతున్నారని అన్నారు. బిఆర్ఎస్ లో దెయ్యాలు ఉన్నాయని స్వయంగా కేసీఆర్ కూతురు కవిత పేర్కొన్న నేపథ్యంలో ఫామ్ హౌస్ లో ఉన్న కేసీఆర్ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వం పథకాలు అందిస్తుందని చెప్పారు. అవినీతి, అప్రజ స్వామికి విధానాలతో ప్రజా విశ్వాసం కోల్పోయి అధికారానికి దూరమైన బి ఆర్ ఎస్ నాయకులు తట్టుకోలేక ప్రభుత్వంపై విష ప్రచారాలకు ఒడిగట్టారని శ్రీనివాస్ రెడ్డి, నరసింహ, బిక్య నాయక్, బిచ్యా నాయక్ ఆరోపించారు. అర్హులైన నిరుపేదలందరికీ విడతలవారీగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుంది అన్నారు. విలేకరుల సమావేశంలో మాజీ ఉపసర్పంచ్ జగన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు



**విశ్వంభర, ఆమనగల్లు:** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఆమనగల్లు మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు వీటాయిపల్లిలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు పర్వతాలు, రవీందర్, గాస్య నాయక్ శనివారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం లబ్దిదారులకు ప్రొసీడింగ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లబ్దిదారులు నిబంధనల మేరకు ఇళ్లు నిర్మించుకోవాలని అన్నారు. ప్రజాపాలనలో ఇల్లు లేని నిరుపేదలకు ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు వస్తాయని స్పష్టం చేశారు. నియోజకవర్గానికి మొదటి విడతగా 3,500 ఇళ్లు మంజూరయ్యాయన్నారు. దశల వారీగా అర్హులందరికీ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. రాష్ట్రాభివృద్ధికి, పేదరిక నిర్మూలనకు సీఎం రేవంత్ రెడ్డి ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. ప్రజా ప్రభుత్వం కులమతాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, పర్వతాలు, రాగ్య నాయక్, శారద, వెంకటేశ్వరరెడ్డి, తిరుమలేష్, జంగయ్య, కీమా నాయక్ ,రాజేష్ తదితరులున్నారు.

## కారు బైక్ ఢీ వ్యక్తి మృతి



**విశ్వంభర, పెద్ద శంకరంపేట :** ఎదురుగా వస్తున్న కారు బైక్ ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన పెద్ద శంకరంపేట మండల పరిధి లోని ఉత్తులూర్ శివారులో చోటు చేసుకుంది. పేట ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. టేక్మాల్ మండలం వేల్పుగొండ గ్రామానికి చెందిన కోటగిరి శివగౌడ్ (49) పెద్ద శంకరంపేట నుండి సొంత గ్రామమైన వేల్పుగొండకు బైక్ పై వెళుతుండగా ఉత్లులూర్ నుండి ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టడంతో అతనికి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే సంగారెడ్డి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పేర్కొన్నారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారని పేర్కొన్నారు.మృతుని కుమారుడు సాకేత్ గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేట ఎస్సై తెలిపారు.

**ఉచిత విద్యుత్ బకాయిలు**

## తక్షణమే ప్రభుత్వం చెల్లించాలి



**విశ్వంభర, హైదరాబాద్ :** ఈ నెల 17న హైదరాబాద్ లో ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కరపత్రం ఆవిష్కరించారు. జనగామ జిల్లా పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి మదార్ మాట్లాడుతూ జూన్ 17న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాని జయప్రదం చేయాలని, గత ప్రభుత్వం రజకులకు 250 విద్యుత్తును కేటాయించారు. ఈ ప్రభుత్వం రజకులకు చెందినటువంటి విద్యుత్ బకాయిలు సకాలంలో చెల్లించకపోవడం వేల కు వేలుగా బిల్లులు పెరిగిపోయాయి తక్షణమే ప్రభుత్వం చెల్లించాలి డిమాండ్ చేశారు. రజకులకు ఇందిరమ్మ ఇళ్లలో ముఖ్య ప్రాధాన్యత ఇవ్వాలని 50 సంవత్సరాల నిండిన రజకులకు పెన్షన్ ఇవ్వాలని రాజీవ్ యువ వికాసంలో రజకులకు ముఖ్య ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జ్యోతి, యాదగిరి, గూడూరు గ్రామ అధ్యక్షుడు లోంక రజాక్ కార్యదర్శి జ్యోతి, అంజయ్య, లోంక పరశురాములు, జ్యోతి, సోమయ్య లోంక ఈశ్వరయ్య లోంక పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 7 రోజుల్లో కోటి మందికి పైగా రేషన్ సరుకులు అందించాం

## మంత్రి నాదెండ్ల మనోహర్

**విశ్వంభర, అమరావతిః**

ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ షాపుల్లో సరుకుల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుంది. ప్రతి నెల 1వ తేదీ నుంచి 15 వరకు రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ షాపుల్లోనే సరుకులు పంపిణీ చేయనున్నారు. ఈ క్రమంలో ఈ నెల(జూన్) 1వ తేదీన ప్రారంభమైన రేషన్ సరఫరా ఏడవ రోజుకు చేరుకుంది. ఇప్పటి వరకు విజయవంతంగా 72 శాతం పంపిణీ పూర్తైనట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజా పంపిణీ చరిత్రలో ఒక గొప్ప మైలు రాయిగా 7 రోజుల్లో కోటి మందికి పైగా రేషన్ సరుకులు అందించడం గర్వకారణమని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన పౌర సరఫరా విధానంలో భాగంగా జూన్ 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా 29,796 చౌక ధరల దుకాణాల ద్వారా 1,46,21,232 మంది రేషన్ కార్డుదారులకు సరుకుల పంపిణీ ప్రారంభమైంది. ఈ ఏడు రోజుల వ్యవధిలో 1,05,27,767 లబ్ధిదారులకు రేషన్ అందజేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా 98,77,670 మంది కార్డుదారులకు పంచదార పంపిణీ చేశారు. ఇది 67.56% అని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ క్రమంలో 65 సంవత్సరాల పైబడిన వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఇంటి వద్దకే సరుకులు అందించే సేవను అందుబాటులోకి తీసుకొచ్చామని, ఇప్పటివరకు 11,05,439 మందికి ఈ విధంగా పంపిణీ చేసినట్లు వెల్లడించారు. రేషన్ తీసుకునే కుటుంబాల సంఖ్యలో గణనీయమైన పెరుగుదల కనిపిస్తోందన్నారు. "ఇంటింటికీ సేవ" లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది. ప్రతి నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు, లబ్ధిదారులు ఉదయం నుంచి సాయంత్రం వరకు తమకు అనుకూల సమయంలో రేషన్ సరుకులు తీసుకునే వెసులుబాటు కల్పించామని మంత్రి తెలిపారు. రేషన్ షాపుల్లో వినియోగదారుల కోసం మరింత సౌకర్యవంతమైన వ్యవస్థను ఏర్పాటు చేశామని, గతంలో ఉన్న పాత రేషన్ విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టామని మంత్రి నాదెండ్ల మనోహర్ గుర్తు చేశారు. సరఫరా వ్యవస్థలో పొరపాట్లకు తావు లేకుండా, సేవా దృక్పథంతో డీలర్లు పనిచేయాలని సూచించారు. పారదర్శకంగా, బాధ్యతతో, ప్రజల సౌకర్యం



కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

## పార్టీ, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే ఎవరినైనా వదులుకుంటాం: సీఎం చంద్రబాబు

**విశ్వంభర, అమరావతి:**



రాష్ట్రాభివృద్ధిలో ఏడాది కాలంలో స్పష్టమైన మార్పు చూపించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. తెదేపా నేతలతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. "పార్టీలో ప్రతి ఒక్కరి పనితీరుపై సర్వేలు చేయిస్తున్నాం. బాగా పనిచేసిన వారికి ప్రోత్సాహం ఉంటుంది. పార్టీ, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే ఎవరినైనా వదులుకుంటాం. మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు మరింత బాధ్యతగా పనిచేయాలి. ప్రజలు, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండాలి. వన్‌టైమ్ ఎమ్మెల్యేలుగా మిగిలిపోకూడదనేది నా ఆలోచన. ప్రజలు అన్నీ గమనిస్తారు.. జాగ్రత్తగా ఉండాలి గత ప్రభుత్వంలో రాష్ట్రమంతా నిరాశ, నిస్పృహ, చీకటి అలముకుంది. భయంకర పరిస్థితులను రాష్ట్ర ప్రజలు చూశారు. రాష్ట్రం పేరు వింటేనే దగ్గరకు వచ్చే పరిస్థితి లేకుండా చేశారు. అసమర్థ పాలనతో ఏపీని ఆర్థికంగా పాతాళానికి తొక్కేశారు. మనం తీసుకునే నిర్ణయాలతోనే మంచి ఫలితాలు వస్తున్నాయి. గత ప్రభుత్వాన్ని భరించలేకే ప్రజలు ఏకపక్షంగా మనల్ని గెలిపించారు. ప్రతి 6 నెలలకు ఒకసారి ఎంపీలు, ఎమ్మెల్యేల పనితీరుపై సర్వేలు, నివేదికలు ఉంటాయి. మంచి చేస్తే అభినందిస్తా.. తప్పు చేస్తే దూరం పెడతా. త్వరలోనే ఒక్కో ఎమ్మెల్యేతో ముఖాముఖి భేటీలు నిర్వహిస్తా. ఎవరు ఎంత అడ్డుపడినా రాష్ట్ర పునర్నిర్మాణ యజ్ఞం ఆగదు. ఈ నెల 12 లేదా 14 లోపే తల్లికి వందనం నగదు తల్లులకు అందిస్తాం" చంద్రబాబు తెలిపారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో ఏడాది పాలనపై 12న నియోజకవర్గాల్లో విజయోత్సవ ర్యాలీలు చేయాలని నిర్ణయించారు. అదే రోజున సాయంత్రం ఎన్డీయే పక్షాలు, అధికార యంత్రాంగంతో సమీక్ష నిర్వహించనున్నారు. వచ్చే నాలుగేళ్లలో చేపట్టే కార్యక్రమాలపై ఇక్కడ చర్చించనున్నారు.

## నాయకులపై విచారణ తర్వాతే టీడీపీలో చేరికలు: పల్లా శ్రీనివాసరావు

**విశ్వంభర, అమరావతి:**



పార్టీలో చేరికలపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పలు సూచనలు చేశారు. పార్టీ అధినేత, సీఎంచంద్రబాబు ఆదేశానుసారం ఇతరులను చేర్చుకునే ముందు తప్పనిసరిగా పార్టీ కేంద్ర కార్యాలయానికి తెలపాలన్నారు. పార్టీలోకి వస్తామనే వారిపైపూర్తిగా విచారణ చేశాకే ఆహ్వానించాలని చెప్పారు. వివిధ హోదాల్లో ఉన్న నాయకులు అంతా ఈ విషయం గమనించాలని సూచించారు. ఈమేరకు పల్లా శ్రీనివాసరావు ప్రకటన విడుదల చేశారు.

## ఏపీ సెక్రటేరియట్‌లో ఉద్యోగాల పేరుతో రూ.53 లక్షలు టోకరా..



### నిందితుల అరెస్టు

**విశ్వంభర, విజయనగరం :**

ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్‌లో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి ఏడుగురు నిరుద్యోగుల నుంచి రూ. 53 లక్షలు వసూలు చేసిన ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. నకిలీ అపాయింట్‌మెంట్ ఆర్డర్లను సృష్టించి నిందితులు రూ.53 లక్షలు కాజేశారు. ఈ మేరకు నలుగురిని ఒకటో పట్టణం పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.6 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలను విజయనగరం డీఎస్పీ ఎం.శ్రీనివాసరావు శనివారం మీడియాకు వెల్లడించారు. జిల్లా కేంద్రంలోని ప్రదీప్‌నగర్‌కు చెందిన నిందితుడు కె.సాయి వెంకట్ సుజిత్.. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని, ఆసక్తి ఉన్నవారు తనను సంప్రదించాలని ఫేస్‌బుక్‌లో పోస్టు పెట్టాడు. దానిని చూసిన విజయనగరం, విశాఖపట్నం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి ప్రాంతాలకు చెందిన ఏడుగురు నిరుద్యోగ యువకులు సుజీత్‌ను సంప్రదించారు. విజయవాడలోని సెక్రటేరియట్‌లో పలు ప్రభుత్వ విభాగాల్లో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగాలు వేయిస్తామని చెప్పి వారి నుంచి రూ.53 లక్షలు తీసుకొని మోసం చేశాడు. నకిలీ అపాయింట్‌మెంట్ ఆర్డర్లు సృష్టించి వారికి అందించారు. ఏడుగురు బాధితులను విజయవాడ తీసుకొచ్చి నెల రోజుల పాటు అక్కడే ఉంచారు. తొందర్లోనే మీకు సమచారం ఇస్తామని చెప్పి వారిని వెళ్లిపొమ్మన్నారు. ఎంతకీ ఎలాంటి సమాచారం రాకపోవడంతో బాధితుల్లో ఒకరైన ఎస్.కోటకు చెందిన ఎస్.వినోద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సీఐ ఎస్.శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుల్లో ఐదుగురు ఏపీ వాసులు, నలుగురు హైదరాబాద్‌కు చెందిన వారు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వారిపై కేసు నమోదు అయిందనే విషయం తెలిసిన వెంటనే నిందితులు పరారయ్యారు.

**ఇలా పట్టుబడ్డారు..**

ముఠాలో కీలక నిందితుడైన సాయి వెంకట్ సుజిత్‌కు ఆరోగ్యం బాగోలేదని చూసేందుకు మిగతా నిందితులు సీహెచ్ మహేష్, రూబిన్ కుమార్, జాన్, యాకూబ్ విజయనగరం వస్తున్నట్లు పోలీసులకు సమాచారం వెళ్లింది. అప్రమత్తమైన పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో మాటువేసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితులు నేరం చేసినట్లు అంగీకరించారు. హైదరాబాద్‌లో నకిలీ ఐడీ కార్డులు, అపాయింట్‌మెంట్ ఆర్డర్లు తయారు చేసినట్లు విచారణలో తేలింది. పరారీలో ఉన్న మిగిలిన నిందితులనూ త్వరలోనే పట్టుకుంటామని డీఎస్పీ తెలిపారు. ప్రధాన నిందితుడు సుజిత్ కోలుకోగానే అరెస్ట్ చేస్తామన్నారు. కేసు ఛేదించినందుకు సీఐ శ్రీనివాస్, ఎస్ఐ ప్రసన్నకుమార్, సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

## మహిళలను అవమానపరిచిన జగన్ క్షమాపణలు చెప్పాలి: మంత్రి లోకేశ్

**విశ్వంభర, అమరావతి:**



అమరావతిపై విషం చిమ్మేందుకు జన్మనిచ్చిన అమ్మలను, జన్మంతా మనతో నడిచిన మహిళా లోకాన్ని కించపరిచిన జగన్‌రెడ్డి గ్యాంగ్‌ని ఎట్టి పరిస్థితుల్లో క్షమించబోమని ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. మహిళల్ని అవమానపరుస్తూ క్షమించరాని నేరానికి పాల్పడిన జగన్‌రెడ్డి బేషరతుగా మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళల జోలికి వచ్చినా, ఆడపిల్లలను అల్లరి చేసినా, అఘాయిత్యాలకు పాల్పడినా వారికి అదే చివరి రోజని సీఎం చంద్రబాబు పదే పదే హెచ్చరించారని గుర్తు చేశారు. "మందుల్లేని మహమ్మారితో బాధపడుతున్న జగన్ మాయరోగం నయం చేస్తాం. మహిళలను అవమానించిన వారు కాలగర్భంలో కలిసిపోవడం ఖాయం. అమరావతిపై విషయం చిమ్మితే అది వెళ్లి తాడేపల్లి ప్యాలెస్‌లో పడుతుంది. మహిళల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన వారిని చట్ట ప్రకారం శిక్షిస్తాం" అని లోకేశ్ హెచ్చరించారు.

## రాబోయే రెండేళ్లలో 10 వేల మంది ఇంజినీరింగ్ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ: సీఎం చంద్రబాబు

**విశ్వంభర, అమరావతి:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బలమైన ఏఐ వ్యవస్థ నిర్మాణానికిఒప్పందం కుదుర్చుకున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈమేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ నాయకత్వంలో ఎన్‌విడియాతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు చెప్పారు. ఈ సంస్థ మద్దతులో నైపుణ్య శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. రాబోయే రెండేళ్లలో 10 వేల మంది ఇంజినీరింగ్ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందిసామన్నారు. ఏపీ నుంచి 500 ఏఐ స్టార్టప్‌లు ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు. విద్య, నైపుణ్యం నుంచి పరిశోధన, ఆవిష్కరణ వరకు ఏపీ పునాది వేస్తోందని చంద్రబాబు వివరించారు.

## కూటమి ప్రభుత్వంలో వ్యవస్థలన్నీ నాశనమయ్యాయి: సజ్జల రామకృష్ణా రెడ్డి

**విశ్వంభర, అమరావతి:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో వ్యవస్థలన్నీ నాశనమయ్యాయని వైసీపీ నేత సజ్జల రామకృష్ణా రెడ్డి ఆరోపించారు. శాతవాహన కాలేజీని కూల్చివేత, తెనాలిలో యువకులపై పోలీసుల దాడి ఘటనపై ఆయన మాట్లాడుతూ.. ఏపీలో రెడ్ బుక్ పాలన నడుస్తోందని, ప్రశ్నించే గొంతులను తొక్కేస్తున్నారని మండిపడ్డారు. అలాగే రాష్ట్ర పోలీసులే ఆర్గనైజ్డ్ క్రైమ్ చేస్తున్నారని, జగన్ పాలనలో ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేశామని, ప్రజలను రక్షించేవారే అరాచక శక్తులు గా మారారంటూ.. సజ్జల రామకృష్ణా రెడ్డి తీవ్రమైన ఆరోపణలు చేశారు. భూముల కోసం శాతవాహన కాలేజీని కూల్చేశారని, ఎమ్మెల్సీని కిడ్నాప్ చేసినట్టు వార్తలు వచ్చాయని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో సమర్థులైన అధికారులను వీఆర్‌లో ఉంచుతున్నారని, తెనాలిలో యువకులపై బహిరంగంగా దాడి చేసిన పోలీసులపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని సజ్జల రామకృష్ణా రెడ్డి మండిపడ్డారు.

## విశాఖ ఉక్కు పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటాం: ఎంపీ శ్రీభరత్

**విశ్వంభర, విశాఖః**



కూటమి ఏడాది పాలనలో అద్భుతమైన విజయాలు సాధించిందని విశాఖఎంపీ ఎం.శ్రీభరత్ అన్నారు. తెదేపా కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ కార్యక్రమాలు ఆరంభం కాబోతున్నాయి. ఇందులో భాగంగా ఇప్పటికే జీఎం నియమితులయ్యారు. విశాఖ ఉక్కు పునరుద్ధరణ కోసం చర్యలు తీసుకుంటున్నాము. ఏయూలో సంస్కరణలు తీసుకొచ్చాము" అని ఆయన తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్సీ చిరంజీవిరావు, పార్టీ అధ్యక్షులు గండి బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ మళ్లీ సీఎం అయ్యాక మూడు రాజధానుల జోలికి వెళ్లం: జోగి రమేష్

**విశ్వంభర, అమరావతిః**

మూడు రాజధానులపై వైసీపీ పార్టీ యూ టర్న్ తీసుకున్నట్లు తెలుస్తుంది. ఈ మేరకు ఆ పార్టీ మాజీ మంత్రి జోగి రమేష్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మరాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపై ఆయన స్పందించిన వీడియో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఆ వీడియోలో జోగి రమేష్ ఏపీ రాజధాని అమరావతి.. ఇక నుంచి రాష్ట్రానికి సింగిల్ రాజధాని అని, గతంలో 3 రాజధానుల సిద్ధాంతం వల్ల వైసీపీ తీవ్రంగా నష్టపోయిందని చెప్పుకొచ్చారు. రాష్ట్ర ప్రజలు ఇంతటి తీర్పు ఇచ్చిన తర్వాత మేం మూడు రాజధానుల జోలికి వెళ్లమని, జగన్ మళ్లీ సీఎం అయ్యాక అమరావతిలోనే రాజధాని నిర్మాణం కొనసాగిస్తామని చెప్పుకొచ్చారు. అలాగే రాజధాని కోసం పాదయాత్ర చేస్తున్న అమరావతి రైతులపై దాడులు తప్పేనని తమకు ఆ విషయం ఇప్పుడు తెలిసొచ్చిందని అన్నారు. అలాగే రాష్ట్ర అసెంబ్లీలో చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి పై చేసిన కామెంట్స్ కారణంగా తన భార్య తనను నిలదీసిందని,అసెంబ్లీకి వెళ్లేది ఇటువంటి పనికిమాలిన మాటలు మాట్లాడేం దుకేనా..? చంద్రబాబు సతీమణిపై అలా మాట్లాడొచ్చా..? అని మమ్మల్ని ప్రశ్నించిదని, తాము అలాంటి మాటలు మాట్లాడటం తప్పేనని జోగి రమేష్ అంగీకరించారు. తాము అసెంబ్లీలో మాజీ సీఎం భార్యపై చేసిన వ్యాఖ్యలు కూడా వైసీపీ ఓటమికి ఓ కారణమని ఆయన వెల్లడించారు. దీంతో ఆ వీడియోపై స్పందిస్తున్న నెటిజన్లు.. చాలా లేటుగా జోగి రమేష్ రియలైజ్ అయ్యాడని కామెంట్స్ చేస్తున్నారు. అలాగే.. మాజీ మంత్రి జోగి రమేష్.. వైసీపీ పార్టీపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను.. సానుభూతిగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నాడని మరికొందరు కామెంట్లు పెడుతున్నారు.

## ఆన్‌లైన్‌లో తిరుమల లడ్డు.. టీటీడీ సీరియస్ వార్నింగ్

**విశ్వంభర, తిరుమలః**



తిరుమల లడ్డూకు ఎంత క్రేజ్ ఉంటుందో తెలిసిందే.ఎవరైనా తిరుమల వెళితే వాళ్లను మొదట అడిగేది లడ్డూనే. అక్కడకు వెళ్లిన భక్తులు సైతం గంటలు గంటలు క్యూలో నిలబడి లడ్డూ కోసం వెయిట్ చేస్తారు. అలాంటి తిరుమల లడ్డూలను ఆన్లైన్‌లో విక్రయిస్తున్నాం అంటూ 5 ఈకామర్స్ సంస్థలు ప్రచారం చేస్తున్నాయి. దీంతో ఆ సంస్థలకు టీటీడీ నోటీసులు ఇచ్చింది.పుష్‌మైకార్ట్‌తో పాటూ మరో నాలుగు సంస్థలు తిరుమల లడ్డూల ఫోటోలను ఆన్‌లైన్‌లో పెట్టి డెలివరీ చేస్తామంటూ ప్రకటించుకుంటున్నాయి. దీంతో టీటీడీ నోటీసులు ఇవ్వడంతో పాటూ క్రిమినల్ చర్యలు తీసుకుంటాం అని వార్నింగ్ ఇచ్చింది. తిరుమల లడ్డూకు ఎంతో ప్రత్యేకతతో పాటూ పవిత్రమైనది అన్న సంగతి తెలిసిందే. కాబట్టి ఆన్లైన్‌లో అందుబాటులో ఉంది అంటే భక్తులు కొనుగోలు చేసి మోసపోయే అవకాశం ఉంది. కాబట్టి టీటీడీ అలర్ట్ అయ్యి వెంటనే నోటీసులు అందజేసింద్ని.

## పవన్‌ను దూషించిన కేసులో పోలీసుల అదుపులో యువకుడు

**విశ్వంభర, నరసరావుపేట:**



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను దూషించిన కేసులో ఓ యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నరసరావుపేట మండలం ములకలూరుకు చెందిన షేక్ ఇర్ఫాన్‌ను నరసరావుపేట గ్రామీణ పోలీసులు పట్టుకున్నారు. స్థానిక జనసేన నేత లక్ష్మీనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

**విశ్వంభర, కాకినాడ:**



జూన్ 21తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కాకినాడలో 5000 మంది ఉపాధ్యాయులతో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి టైటాన్ షోరూం వరకు, పాత బస్టాండ్ వద్దనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్, సినిమా రోడ్డులో గల సూర్య కళామందిర్ వంటి ప్రాంతాల్లో యోగాంధ్ర కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో కలెక్టర్ శాన్మోహన్ సగిలి, కాకినాడ ఎమ్మెల్యే కొండబాబు, జెసి రాహుల్ మీనా ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## జగన్ మాటలు.. దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది: యనమల

**విశ్వంభర, అమరావతి:**



ప్రజాస్వామ్యంలో నియంత పాత్ర పోషించి, గత ప్రభుత్వంలో పాలనను జగన్ పూర్తిగా దెబ్బతీశాడని తెలుగుదేశం సీనియర్ నేత యనమల రామకృష్ణుడు ధ్వజమెత్తారు. ఈమేరకు 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. జగన్ వైఫల్యాలంటూ కొత్త నాటకానికి తెరలేపారని విమర్శించారు. ఇలా మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని దుయ్యబట్టారు. విమర్శించడం ప్రతిపక్ష నాయకుల హక్కు అన్నారు. కానీ వాస్తవికత లేని విమర్శలను నాయకుల కంటే ప్రజలు బాగా గ్రహిస్తారని వివరించారు.

# జనగణన ఆలస్యం కేంద్రం పన్నుతున్న దుష్ట పన్నాగమే: స్టాలిన్

**విశ్వంభర, నేషనల్ బ్యూరో:**

దేశంలో జనాభా లెక్కింపు 2027 మార్చి 1 నుంచి జరగనుందని కేంద్ర అధికార వర్గాలు ఇటీవల వెల్లడించాయి. దీంతోపాటు కుల గణన కూడా నిర్వహించనున్నట్లు తెలిపాయి. ఈవిషయంపై తమిళనాడు సీఎం ఎంకే. స్టాలిన్ స్పందిస్తూ.. కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కేంద్ర ప్రభుత్వం అన్ని లెక్కలు వేసుకొని కావాలనే జనగణన, నియోజకవర్గాల పునర్విభజనను ఆలస్యం చేస్తోందని ధ్వజమెత్తారు. జనగణన ఆలస్యం దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం పన్నుతున్న దుష్టపన్నాగమేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాల హక్కులను నిర్వీర్యం చేస్తోందని స్టాలిన్ విమర్శించారు. జనగణన ఆలస్యం అప్పటికప్పుడు తీసుకొన్న నిర్ణయం కాదని.. నియోజకవర్గాల పునర్విభజన ప్రణాళిక యాదృచ్ఛికం కాదని వ్యాఖ్యానించారు. పునర్విభజన వల్ల ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్య కొనసాగినా.. 848కి పెంచినా జనాభాను నియంత్రించిన రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గుతుందని పునరుద్ఘాటించారు. ఇది తమిళనాడుకు మాత్రమే కాకుండా దక్షిణాది రాష్ట్రాలకు ప్రమాదకరమని పేర్కొన్నారు. దీనివల్ల ప్రభావితమయ్యే రాష్ట్రాల డిమాండ్లను పరిష్కరిస్తామని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ప్రకటించినప్పటికీ అవి అస్పష్టమైన వ్యాఖ్యలుగానే మిగిలిపోయాయని స్టాలిన్ అన్నారు. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని అక్కడి ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఎన్నిసార్లు కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నప్పటికీ అది కేంద్ర పాలిత ప్రాంతంగానే మిగిలిపోయిందని అన్నారు. కశ్మీర్‌లో ఎన్నికలు జరిగినా,రాష్ట్ర హోదా విషయంలో సుప్రీంలో హామీలు ఇచ్చినా ఏమీ లాభం లేకుండా పోయిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం 2027 జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజనను చేపడితే దేశంలో ప్రజాస్వామ్య శక్తి బలహీనం అవు తుందని స్టాలిన్ హెచ్చరించారు. దీనివల్ల భవిష్యత్తులో దక్షిణాది రాష్ట్రాలకు ముప్పు వచ్చే అవకాశం ఉందన్నారు. అన్నాడీఎంకే వంటి పార్టీల ద్రోహులు తమ రాజకీయ మనుగడ కోసం భాజపా ముందు మోకరిల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. వారు ఎన్ని కుట్రలు పన్నుతున్నప్పటికీ డీఎంకే నేతృత్వంలోని తమిళనాడు ప్రజలు రాష్ట్రపురోగతిని అడ్డుకోవడాన్నిఎప్పటికీ ఉపేక్షించరని అన్నారు.సాధారణంగా పదేళ్లకోసారి జనాభా లెక్కలు నిర్వహిస్తారు. చివరిసారి 2011లో దీన్ని నిర్వహించారు. 2021 జనాభా లెక్కలకు సంబంధించి 2020లోనే ఈ ప్రక్రియ చేపట్టాల్సింది. కానీ.. కొవిడ్ కారణంగా వాయిదాపడింది. ఎప్పుడు నిర్వహిస్తారనే దానిపైనా స్పష్టత లేకుండా పోయింది. 16 ఏళ్ల తర్వాత తొలిసారి 2027 మార్చి 1న జనాభా గణన నిర్వహించనున్నట్లు ఇటీవల కేంద్ర అధికార వర్గాలు వెల్లడించాయి.



# బాధితులతో దుష్టులు సమానం కాదు.. పాక్‌పై జైశంకర్ ధ్వజం

**విశ్వంభర, నేషనల్ బ్యూరో:**



భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ పాకిస్థాన్‌పై విరుచుకుపడ్డారు. దుష్టులు బాధితులతో సమానం కాదని.. భారత్ ఉగ్రవాదాన్ని ఎన్నటికీ సహించబోదని అన్నారు. బ్రిటన్ విదేశాంగశాఖ మంత్రి డేవిడ్ లామీతో ఆయన ఢిల్లీలో భేటీ అయ్యారు. ఈసందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన బ్రిటన్ ప్రభుత్వానికి జైశంకర్ ధన్యవాదాలు తెలిపారు. "ఉగ్రవాదాన్ని మేం ఎన్నటికీ సహించబోం. ఉగ్రవాదాన్ని సహించకూడదనే విధానాన్ని భారత్ అనుసరిస్తోంది. చెడుకు పాల్పడే వారిని, దానివల్ల బాధితులయ్యే వారిని సమానంగా చూస్తామంటే మేం ఎన్నటికీ అంగీకరించబోం. ఇది మా భాగస్వామ్య దేశాలు కూడా అర్థం చేసుకోవాలని ఆశిస్తున్నాం" అని జై శంకర్ అన్నారు. ఈ భేటీ సందర్భంగా ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలు, వాణిజ్య పరమైన చర్చలు జరిపినట్లు జాతీయ మీడియా పేర్కొంది. ఇదిలాఉండగా.. పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన మారణహోమాన్ని ప్రపంచ దేశాలు ఖండించాయి. భారత్‌కు మద్దతు ప్రకటించాయి. ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ బాధిత కుటుంబాలకు సంఘీభావం తెలిపాయి. ఈ ఘటన తర్వాత భారత్ 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌పై దాడులు చేసింది. కాల్పుల విరమణ అనంతరం పాకిస్థాన్ ప్రాయోజిత తీవ్రవాదం, ఆపరేషన్ సిందూర్‌పై వివిధ దేశాలకు వివరించడానికి అఖిలపక్ష బృందాలు ఆయా దేశాలకు వెళ్లిన సంగతి తెలిసిందే.

# డిప్యూటీ సీఎం పర్యటన ఆలస్యం..

**విమానం నడపడానికి పైలట్ నిరాకరణ**

**విశ్వంభర, నేషనల్ బ్యూరో**



మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందేకు చేదు అనుభవం ఎదురైంది. ఆయన ప్రయాణించాల్సిన విమానం దాదాపు గంటపాటు ఆలస్యమైంది. ఇందుకు కారణం పైలట్ విమానం నడిపేందుకు నిరాకరించడమే. సీఎం పర్యటన ఆలస్యం కావడం వల్లే పైలట్ విమానాన్ని నడపేందుకు అంగీకరించలేదని తెలుస్తోంది.అసలేం జరిగిందంటే.. ఏక్‌నాథ్ శిందే, మంత్రి గిరీశ్ మహాజన్, గులాబ్‌రావ్ పాటిల్‌లు జలగావ్‌లో ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. అయితే, ఈ పర్యటనకు ఆయన దాదాపు రెండున్నర గంటలు ఆలస్యంగా వచ్చారు. అనంతరం తిరిగి ముంబయికి వెళ్లేందుకు అక్కడి విమానాశ్రయానికి చేరుకున్నారు. అయితే, తన పని గంటలు ముగిశాయని చెప్పి పైలట్ విమానం నడిపేందుకు నిరాకరించాడు. దీంతో మంత్రులు విమాన సంస్థ ప్రతినిధులతో మాట్లాడి దాదాపు 45 నిమిషాలు అతడిని ఒప్పించేందుకు ప్రయత్నించారు. ఆ తర్వాత పైలట్ అంగీకరించడంతో విమానం ముంబయికి బయలుదేరింది. పైలట్‌కు ఆరోగ్యం సరిగా లేనందువల్లే ఇలా జరిగిందని గిరీశ్ తర్వాత ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

**కిడ్నీ బాధితురాలికి లిఫ్ట్ ఇచ్చిన శిందే..**

ఇదిలాఉండగా.. కిడ్నీ శస్త్రచికిత్స కోసం మంబయికి వెళ్తున్న ఓ మహిళకు శిందే లిఫ్ట్ ఇచ్చారు. శీతల్ పాటిల్ అనే మహిళ తన భర్తతో కలిసి ముంబయికి ప్రయాణించాల్సి ఉంది.అయితే, వారు ఎక్కాల్సిన విమానం అప్పటికే వెళ్లిపోయింది. ఈ క్రమంలోనే శిందేకు వారి గురించి తెలిసి వారికి లిఫ్ట్ ఇచ్చారు. అంతేకాక వారి కోసం ముంబయి విమానాశ్రయంలో ఆంబులెన్స్‌ను సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకున్నారు. ఈసందర్భంగా వారు శిందేకు కృతజ్ఞతలు తెలిపారు.

# మ్యాచ్‌ఫిక్సింగ్ అంటూ రాహుల్ గాంధీ పోస్టు.. తీవ్రంగా స్పందించిన బీజేపీ



**విశ్వంభర, నేషనల్ బ్యూరో**

మహారాష్ట్రలో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు కమలం పార్టీ మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడిందని ఆరోపించారు. ప్రజాస్వామ్య రిగ్గింగ్‌కు ఆ ఎన్నికలు ఓ ఉదాహరణ అని వ్యాఖ్యానించారు. బిహార్‌లోనూ అదే పరిస్థితి పునరావృతం అవుతుందని విమర్శించారు. దీనిపై బీజేపీ కౌంటర్ ఇచ్చింది. ఎన్నికల్లో అక్రమాలు ఎలా..? అంటూ ఎక్స్ వేదికగా రాహుల్ గాంధీ సుదీర్ఘ పోస్టు పెట్టారు. "ప్రజాస్వామ్య రిగ్గింగ్‌కు 2024లో జరిగిన మహారాష్ట్ర ఎన్నికలు ఒక ఉదాహరణ. ఎన్నికల కమిషన్ నియామకం, నకిలీ ఓటర్ల నమోదు, పోలింగ్‌లో అవకతవకలు, ఆధారాలను దాయడం వంటి చర్యలకు పాల్పడ్డారు. భాజపా ఎందుకు అలా ప్రవర్తించిందో అర్థం చేసుకోవడం పెద్దకష్టం కాదు. రిగ్గింగ్ అనేది మ్యాచ్ ఫిక్సింగ్ లాంటిది. మోసం చేసే పార్టీ ఆటలో గెలవొచ్చు. కానీ అలాంటి గెలుపు వ్యవస్థలను దెబ్బతీస్తుంది. ఎన్నికల ఫలితాలపై ప్రజల విశ్వాసాన్ని నాశనం చేస్తుంది. ప్రజలంతా ఆధారాలను గమనించి సమాధానాల కోసం డిమాండ్ చేయాలి. ఎందుకంటే మహారాష్ట్ర తర్వాత బిహార్ ఎన్నికలు ఉన్నాయి. ఆ తర్వాత భాజపాకు ఓటమి భయం ఎక్కడుంటుందో అక్కడ ఇవే పునరావృతం అవుతాయి. మ్యాచ్‌ఫిక్సింగ్ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి విషం లాంటివి" అంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఇవే అంశాలను ఆయన ఓ జాతీయ మీడియా కాలమ్‌లో ప్రస్తావించారు. ఈ ఆరోపణలపై భాజపా తీవ్రంగా స్పందించింది. ఈసీ చాలాసార్లు వివరంగా చెప్పినా.. రాహుల్ గాంధీ మళ్లీ దేశంలోని వ్యవస్థలను బూచిగా చూపే పనిలో ఉన్నారని మండిపడింది. మహారాష్ట్ర శాసనసభకు 288 సీట్లు ఉన్నాయి. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో భాజపా, శివసేన(శిందే), ఎన్‌సీపీ(అజిత్ పవార్) కూటమి 235 సీట్లు గెల్చుకుంది. ఒక్క కమలం పార్టీకే 132 స్థానాలు దక్కాయి. మరోవైపు ఈ ఏడాది చివర్లో బిహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే.

# ఢిల్లీ విమానాశ్రయంలో ఈనెల 15 నుంచి రోజుకు 114 దేశీయ విమాన సర్వీసులు రద్దు

**విశ్వంభర, నేషనల్ బ్యూరో:**



ఢిల్లీలో ఈనెల 15 నుంచి సెప్టెంబర్ 15 వరకు ప్రతిరోజు 114 దేశీయ విమాన సర్వీసుల రాకపోకలను రద్దు చేస్తున్నట్లు దిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయ లిమిటెడ్ (%ణ×ూూ%) ప్రకటించింది. దిల్లీ విమానాశ్రయ రన్ వే ఆధునికీకరణలో భాగంగా వీటిని రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. మరో 86 విమానాలను తిరిగి రీషెడ్యూల్ చేయనున్నట్లు తెలిపారు. వాటాదారులతో విస్తృత చర్చలు జరిపిన తర్వాత దీనిపై నిర్ణయానికి వచ్చినట్లు డయల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ విదేహ్ కుమార్ జైపురియార్ పేర్కొన్నారు. ఇక్కడ 4 రన్‌వేలు ఉండగా, ప్రయాణికుల కోసం రోజుకు 1,450 విమాన సర్వీసులు ఉంటాయి. తాజాగా పలు విమాన సర్వీసులను రద్దు చేయడంతో ప్రయాణికులకు కొంతమేర అసౌకర్యం కలిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. విమానాల రద్దు వల్ల ప్రయాణికులకు ఇబ్బందులు రాకుండా.. రద్దీ వేళల్లో అందుబాటులో ఉండే విమానాలను సాధారణ సమయాల్లోనూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు జైపురియార్ తెలిపారు. ఇందులోభాగంగా ప్రముఖ విమానయాన సంస్థలైన ఇండిగో, ఎయిర్ ఇండియాలు రోజుకు 33, 25 విమాన సర్వీసులను రద్దు చేసుకునే అవకాశం ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. దిల్లీ విమానాశ్రయంలో విమాన సర్వీసుల రద్దు వల్ల దేశంలోని పలు ప్రధాన విమానాశ్రయాలోని విమానాలపై స్వల్ప ప్రభావం పడుతుందన్నారు. ముంబయి విమానాశ్రయం నుంచి రాకపోకలు 56 నుంచి 54కు తగ్గుతాయని, కోల్‌కతాలో 22 నుంచి 21కి, అహ్మదాబాద్‌లో 21 నుంచి 19కి, బెంగళూరులో 38 నుంచి 36కి, చెన్నైలో 20 నుంచి 19కి, పట్నాలో 13 నుంచి 12కి తగ్గుతాయని వివరించారు.

# యూట్యూబర్ల తీగ లాగితే గూఢచర్యం డొంక కదులుతోంది



**విశ్వంభర, నేషనల్ బ్యూరో:**

పాకిస్థాన్‌కు గూఢచర్యం కేసులో యూట్యూబర్ జస్బీర్ సింగ్ ను పంజాబ్ పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా అధికారులు అతడిని విచారించి కీలక విషయాలు రాబట్టారు. గూఢచర్య నెట్‌వర్క్‌కు సూత్రధారి అయిన పాక్‌కు చెందిన మాజీ పోలీసు అధికారి గురించి జస్బీర్ పోలీసులకు తెలిపాడు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. నాసిర్ ధిల్లాన్ పాక్‌కు చెందిన మాజీ సబ్ ఇన్‌స్పెక్టర్. ఇతడు గూఢచర్యం వ్యవహారాల్లో సూత్రధారిగా ఉన్నాడు. ప్రస్తుతం యూట్యూబ్ ఛానెల్ నిర్వహిస్తున్న ధిల్లాన్‌కుఐఎస్ఐతో సంబంధాలు ఉన్నాయనేఆరోపణలు ఉన్నాయి. ఐఎస్ఐ అధికారులకు జస్బీర్‌ను పరిచయం చేసింది ధిల్లానే. పాక్‌కు గూఢచర్యం కేసులో ఇటీవల అరెస్టయిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాతో కలిసి 10 రోజులు లాహోర్‌లో ఉన్నట్లు జస్బీర్ విచారణలో పేర్కొన్నాడు. ఆ సమయంలో ధిల్లాన్ భారత్ యూట్యూబర్లను పాక్ రాయబార కార్యాలయ అధికారి ఎహసాన్ ఉర్ రహీం అలియాస్ డానిష్‌కు పరిచయం చేశాడు. అక్కడ డానిష్ గూఢచర్యం గురించి వారికి వివరించాడు. కాగా.. భారత్ యూట్యూబర్లను గూఢచర్యంలోకి లాగే వ్యవహారంలో పాక్‌కు చెందిన అనేక మంది మాజీ పోలీసులు ఉన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. పహల్గాంలో ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్థాన్‌తో సంబంధం ఉన్న గూఢచర్య నెట్‌వర్క్‌పై అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఈక్రమంలోనే పాక్‌కు గూఢచర్యం చేస్తున్నాడనే ఆరోపణలతో 'జాన్ మహల్' అనే పేరుతో ఓ యూట్యూబ్ ఛానెల్ నిర్వహిస్తున్న జస్బీర్‌సింగ్‌ను అధికారులు అరెస్టు చేశారు. డానిష్‌తో పాటు, పాక్‌కు చెందిన మరికొందరు అధికారులతో జస్బీర్‌కు సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. కాగా.. 2020, 21, 24లలో శత్రుదేశంలో పర్యటించాడు. ఇక, పాకిస్థాన్ నిఘా సంస్థలకు భారత్‌కు చెందిన సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నారన్న ఆరోపణలపై జ్యోతి మల్హోత్రా అరెస్టయిన సంగతి తెలిసిందే.


# బాలీవుడ్ నటుడికి సమన్లు జారీ చేసిన ఈడీ

**విశ్వంభర, నేషనల్ బ్యూరో:**

వచ్చే వారం ఏజెన్సీ ముందు హాజరు కావాలని బాలీవుడ్ నటుడు డినో మోరియాకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సమన్లు జారీ చేసింది. ఈ సమన్లు రూ.65 కోట్ల విలువైన మిథి నది పూడికతీత కుంభకోణం తో సంబంధం కలిగి ఉన్నాయి. ఇది మనీలాండరింగ్, ప్రజా నిధుల దుర్వినియోగం ఆరోపణలను కలిగి ఉంది. ఈ కేసులో డినో మోరియా, అతని సోదరుడు సాంటినో మోరియా బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, కాంట్రాక్టర్లు, మధ్యవర్తులకు చెందిన అనేక ప్రాంతాల్లో జూన్ 6న ఈడీ దాడులు నిర్వహించింది. ఈ దాడులు ముంబై, కొచ్చిలోని వివిధ ప్రదేశాలలో జరిగాయి. ఇవి ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ కింద నిర్వహించబడ్డాయి. ఈ 2017-2023 మధ్య మిథి నది పూడికతీత కాంట్రాక్టుల్లో అక్రమాలను పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో ఈడీ అధికారులు రంగంలోకి దిగారు. ఈ అక్రమాల వల్ల బీఎంసీకి రూ.65.54 కోట్ల నష్టం వాటిల్లింది. కాంట్రాక్టర్లు, బీఎంసీ అధికారులు కుమ్మక్కై ఊత పరికరాలు, డ్రెడ్జింగ్ యంత్రాల అద్దెకు సంబంధించిన టెండర్లను కొన్ని నిర్దిష్ట సరఫరాదారులకు అనుకూలంగా మార్చారని, ఊత రవాణా కోసం నకిలీ బిల్లులను సమర్పించారనే ఆరోపణలు ఉన్నాయి. డినో మోరియా, అతని సోదరుడు సాంటినో మోరియా ఈ కేసులో ప్రధాన ఆరోపితుడైన మధ్యవర్తి కేతన్ కదమ్‌తో తరచూ ఫోన్ లో మాట్లాడినట్లు ఆధారాలు లభించాయి. దీంతో మే 26న డినో మోరియాను ఈవోడబ్ల్యూ దాదాపు ఎనిమిది గంటలపాటు ప్రశ్నించింది. ఈడీ ఇప్పుడు ఈ కేసులో ఆర్థిక లావాదేవీలు, డినో మోరియా యొక్క ప్రమేయాన్ని మరింత లోతుగా విచారిస్తోంది. ఇందులో భాగంగానే నటుడికి వచ్చేవారం విచారణకు హాజరు కావాలని ఈడీ అధికారులు నోటీసులు ఇచ్చారు.

# సయోధ్య కుదురుస్తా.. స్టార్‌లింక్ షేర్లు ఇస్తారా? మస్క్-ట్రంప్ వైరంపై రష్యా మాజీ అధ్యక్షుడు

**విశ్వంభర, నేషనల్ బ్యూరో:**



అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మధ్య సామాజిక మాధ్యమాల వేదికగా సాగిన మాటల యుద్ధం ప్రపంచవ్యాప్తంగా ప్రకంపనలు రేపింది. దీనిపై రష్యా మాజీ అధ్యక్షుడు దిమిత్రి మెద్వెదెవ్ స్పందించారు. ఘర్షణకు దిగవద్దని వారిద్దరికీ సూచించారు. వారి మధ్య శాంతి ఒప్పందం కుదర్చడానికి ముందుకు వచ్చారు."డీ (డొనాల్డ్ ట్రంప్), ఈ (ఎలాన్ మస్క్) మధ్య శాంతి ఒప్పందాన్ని ఒక కొలిక్కి తీసుకురావడానికి కొంచెం ఫీజ్ తీసుకుంటాం. స్టార్‌లింక్ షేర్లను ఆ ఫీజు కింద తీసుకోవడానికి సిద్ధమే. మీరు కొట్టుకోవద్దు" అని మెద్వెదెవ్ పోస్టు పెట్టారు. శాంతి కుదర్చడానికి స్టార్‌లింక్ షేర్లు అడగటంతో నవ్వుతున్న ఎమోజీతో మస్క్ రిప్లై ఇచ్చారు. ట్రంప్, మస్క్ పోట్లాటపై ఇంతకుముందు రష్యా నేత దిమిత్రి నొవికోవ్ వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. మస్క్ ఒకవేళ రాజకీయ శరణార్థిగా రావాలనుకుంటే తమ దేశం ఆశ్రయం కల్పిస్తుందని పేర్కొన్న సంగతి తెలిసిందే.ట్రంప్-మస్క్ మధ్య విభేదాలు తీవ్రమైన సంగతి తెలిసిందే. బహిరంగంగానే వీరిద్దరూ పరస్పరం తీవ్ర ఆరోపణలు చేసుకుంటున్నారు. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయానికి తానే కారణమని మస్క్ చేసిన వ్యాఖ్యలను ట్రంప్ తోసిపుచ్చారు. తానెవరి సాయం లేకుండా నెగ్గానని సమాధానమిచ్చారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ(డోజ్) నుంచి తప్పించినందుకే మస్క్‌కు అంత ఆక్రోశమని అధ్యక్షుడు పేర్కొన్నారు. ఇదే సమయంలో టెస్లా అధినేత కూడా సంచలన ఆరోపణలు చేశారు. లైంగిక వేధింపుల నిందితుడు జెఫ్రీ ఎప్‌స్టెన్ కేసులో ట్రంప్ పాత్ర ఉందని, అందుకే ఆ కేసు దస్త్రాలను పూర్తిస్థాయిలో ప్రభుత్వం విడుదల చేయడం లేదని ఆరోపించారు. ఈ పరిణామాల వేళ మస్క్ కొత్త పార్టీ చర్చ తీసుకురావడం ప్రాధాన్యం సంతరించుకుంది. 'ది అమెరికా పార్టీ' అంటూ ఆయన చేసిన పోస్ట్ చర్చనీయాంశమైంది.

# లాస్ ఏంజెలెస్‌లో అక్రమ వలసదారుల అరెస్టు.. ఆందోళనకారులపై టియర్ గ్యాస్

**విశ్వంభర, నేషనల్ బ్యూరో:**

అక్రమ వలసదారులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఉక్కుపాదం మోపుతున్న విషయం తెలిసిందే. తాజాగా ట్రంప్ ఆదేశాల మేరకు అక్రమ వలసదారుల ఏరివేతకు ఫెడరల్ అధికారులు శుక్రవారం లాస్ ఏంజెలెస్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నగరంలోని ఫ్యాషన్ డిస్ట్రిక్ట్‌లో ఫెడరల్ ఏజెంట్లు అక్రమ వలసదారుడనే కారణంతో ఒక దుస్తుల వ్యాపారిపై దాడి చేసి, అనేకమంది ఉద్యోగులను అదుపులోకి తీసుకున్నారు. దీంతో వారి చర్యలకు వ్యతిరేకంగా లాస్ ఏంజెలెస్‌లో ప్రజలు పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు. వందల సంఖ్యలో ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ.. రోడ్ల పైకి రావడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు లాఠీలు, టియర్ గ్యాస్ ప్రయోగించి ఆందోళనకారులను చెదరగొట్టారు. పదుల సంఖ్యలో నిరసనకారులను అదుపులోకి తీసుకున్నారు. సర్వీస్ ఎంప్లాయీస్ ఇంటర్నేషనల్ యూనియన్ కాలిఫోర్నియా అధ్యక్షుడు డేవిడ్ హుయెర్టాను కూడా అధికారులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో మరింత రెచ్చిపోయిన ఆందోళనకారులు లాస్ ఏంజెలెస్‌లోని ఫెడరల్ భవనం వెలుపల వందలాది మంది గుమిగూడి.. ఆయనను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళనకారులను అడ్డుకోవడానికి ఫెడరల్ అధికారులు వారిపై పెప్పర్ స్ప్రేను ఉపయోగించారని ప్రత్యక్ష సాక్షులు పేర్కొన్నారు. దీనిపై అధికారులు స్పందిస్తూ.. అక్రమ వలసదారులను దేశం నుంచి పంపడానికి అమెరికా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగానే వారిని అరెస్ట్ చేశామన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న అక్రమ వలసదారులను గుర్తించి రోజుకు కనీసం 3వేల మందిని అరెస్ట్ చేయాలని వైట్ హౌస్ సహాయకుడు స్టీఫెన్ మిల్లర్ తమకు ఆదేశాలు జారీ చేశారని అన్నారు. ఈ ఆపరేషన్‌లో భాగంగానే లాస్ ఏంజెలెస్‌లో దాదాపు 44 మంది అక్రమ వలసదారులను అరెస్ట్ చేశామని.. తమను అడ్డుకోవడానికి ప్రయత్నించిన మరో వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామని పేర్కొన్నారు.

# పోలీసుల వాదన కూడా వినాలి కదా.. తొక్కిసలాట ఘటనపై కిరణ్ బేడీ వ్యాఖ్యలు

**విశ్వంభర, బెంగళూరు:**




రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) ఐపీఎల్ విజయోత్సవం సందర్భంగా బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో బెంగళూరు పోలీస్ కమిషనర్ బి. దయానందను బదిలీ చేయడం చర్చనీయాంశమైంది. దీనిపై మాజీ లెఫ్టినెంట్ గవర్నర్, ఐపీఎస్ మాజీ అధికారిణి కిరణ్ బేడీ స్పందించారు. కార్యక్రమానికి పోలీసులు, రాజకీయ నాయకులు, అధికారులు నేతృత్వం వహించినప్పుడు.. ప్రమాదానికి కేవలం ఒక్కరినే బాధ్యులను చేయడం సమంజసం కాదని అభిప్రాయపడ్డారు.రాష్ట్రంలో శాంతిభద్రతల కేసు ప్రత్యేకమైనదని..అయితే ఏదైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు అది ఎందుకు జరిగిందనే విషయాన్ని చెప్పడానికి ఒకరు కావాలని అన్నారు. పోలీసు యంత్రాంగం మొత్తం కలిసి భద్రతా చర్యలు తీసుకున్నప్పుడు కమిషనర్‌ను మాత్రమే అందుకు బాధ్యుడిని చేయడం అన్యాయమని పేర్కొన్నారు. అధికారులు ఈ నిర్ణయం తీసుకునేటప్పుడు పోలీసుల వాదన కూడా వినాల్సిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యలు మొత్తం పోలీసు వ్యవస్థను నిరాశకు గురి చేశాయని కిరణ్ బేడీ అన్నారు.ఇటువంటి ఘటనలు నివారించడానికి ప్రభుత్వ ఉన్నతాధికారులు పోలీసులతో చర్చలు జరపాల్సిన అవసరం ఉందని అన్నారు. అంతా బాగా జరిగినప్పుడు తమ గొప్పదనంగా చెప్పుకునే అధికారులు..తప్పు జరిగినప్పుడు మాత్రం పోలీసులను బలిపశువులను చేస్తున్నారని ఆమె విమర్శించారు. బెంగళూరు మాజీ పోలీసు కమిషనర్ భాస్కర్ రావు మాట్లాడుతూ.. దయానంద లాంటి పోలీసు అధికారిని తొలగించడం ఆమోదయోగ్యం కాదన్నారు. ఆర్‌సీబీ విజయోత్సవ కార్యక్రమం కోసం ఆయన ముందు రోజు రాత్రంతా నిర్వహణ కార్యక్రమాలను పర్యవేక్షిస్తూ..బాధ్యతగా విధులు నిర్వహించారని అన్నారు. అందుకు బదులుగా సిద్ధరామయ్య ప్రభుత్వం ఆయనను బదిలీ చేసిందని విమర్శించారు. ఈ కేసులో ఎటువంటి రాజకీయ ఒత్తిడి లేకుండా పోలీసులు సమగ్ర దర్యాప్తు చేయాలని కోరారు.ఆర్సీబీ విజయోత్సవాల వేళ చిన్నస్వామి స్టేడియం వద్ద చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనలో పలువురు మృతి చెందిన విషయం తెలిసిందే. పోలీసుల నిర్లక్ష్యం కారణంగానే ఈ ఘటన జరిగిందని ఆరోపిస్తూ.. బెంగళూరు పోలీస్ కమిషనర్ దయానంద్, ఇంటెలిజెన్స్ చీఫ్ హేమంత్ నింబాల్కర్ సహా పలువురు కీలక పోలీసు అధికారులను బదిలీ చేశారు. మరో వైపు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రాజకీయ కార్యదర్శి కె.గోవిందరాజన్‌ను పదవి నుంచి తొలగించారు. ఆర్‌సీబీ మార్కెటింగ్ ప్రధానాధికారి నిఖిల్ సోసలె, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ డీఎన్‌ఏ సిబ్బంది సునీల్ మాథ్యూ, కిరణ్, సుమంత్‌లను అరెస్ట్ చేశారు.

## బీజేపీ 11 ఏళ్ళ పాలనను గుర్తు చేస్తూ మండల కార్యశాల



**విశ్వంభర, రామన్నపేట:** శనివారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి అధ్యక్షతన నరేంద్ర మోడీ ప్రభుత్వపు 11 ఏళ్ల పాలనని గుర్తు చేస్తూ మండల కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యశాలకి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న విచ్చేయడం జరిగింది. మండల వెంకన్న మాట్లాడుతూ నరేంద్ర మోడీ భారతదేశాన్ని అవినీతి రహిత దేశంగా పరిపాలిస్తూ, తన ప్రభుత్వంలో చిన్న మచ్చ లేకుండా ప్రజలకి మంచి పాలనని అందిస్తూ, నరేంద్ర మోడీ భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, అలాగే ఈరోజు చూసుకున్నట్లయితే గ్రామ పంచాయతీలో గాని భారతదేశంలో ఎక్కడ చూసిన ప్రతి పేద ప్రజలకు ప్రతి గడప గడపకు అభివృద్ధి ఫలాలు అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వమని, భారతదేశం విశ్వ గురువుగా ఎదుగుతుందని అన్నారు. భారత్ విశ్వ గురువుగా అవతరించబోతుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య, జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ గౌడ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య, మండల ప్రధాన కార్యదర్శులు జంగిలి సత్యనారాయణ, బెజ్జంకి శివకుమార్, మండల ఉపాధ్యక్షులు కంభంపాటి శివరంజని, బట్టే రమేష్, కార్యదర్శులు గన్నెబోయిన మధు, బాతుక నరేష్, బిజెపి సీనియర్ నాయకులు మద్దెలపూరి ఐలయ్య, గోపగోని అశోక్ గౌడ్, బెల్లి లింగస్వామి, రాములు, భైరబోయిన రమేష్, శక్తి కేంద్ర ఇన్చార్జీలు జల్ల లక్ష్మీ నారాయణ, మచ్చ మహేష్, బత్తుల మల్లేష్, పండుగ అశోక్, ఏనూతుల సురేష్, బూతు అధ్యక్షులు బోయపల్లి ప్రవీణ్, కైరంకొండ సంతోష్, పుట్టబత్తుల వెంకటేష్, బండమీది సుధాకర్, నరేష్, తిరుపాల అశోక్, ఐలాపురం అశోక్, నల్లబోతు మధు, మల్లేశం, శ్రీనివాస్, శివ గౌడ్, అశోక్, గణేష్, నరేష్, వెండి సత్యనారాయణ, వెంకటేష్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జీవన నైపుణ్యాలను అందించేవి ప్రభుత్వ పాఠశాలలే





**విశ్వంభర, మహబూబాబాద్ :** విద్యార్థులకు అభ్యసన సామర్థ్యాలే కాదు జీవన నైపుణ్యాలను అందించేవి కూడా ప్రభుత్వ పాఠశాలలే తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ ఉద్ఘాటన చేసారు. ప్రభుత్వ పాఠశాలలే నవ సమాజ నిర్మాణానికి అవసరమయ్యే ఉత్తమ పౌరులను తయారు చేయగలిగే దేవాలయాలని, కావున అందరూ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి అందుకు సహకరించాలని తెలంగాణ ప్రోగ్రోసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ పిలుపునిచ్చారు. బడి బాట లో భాగంగా కేసముద్రం గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శనివారం రోజు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ విద్యార్థులలో ఆశించిన అభ్యసన సామర్థ్యాలు పెంపొందించడమే కాకుండా తమ జీవితంలో ఎదురయ్యే ఇబ్బందులకు, ఒడిదుడుకులకు క్రుంగిపోకుండా, వాటిని ధైర్యంగా ఎదుర్కోవడానికి అవసరమయ్యే శక్తి యుక్తులను, సామర్థ్యాలను పొందడానికి, ఆ సమస్యలను తమంత తామే పరిష్కరించుకోగలిగే నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ప్రభుత్వ పాఠశాలలు మాత్రమే దోహదపడతాయని అన్నారు. బట్టి విద్యకు తావు లేదని అవగాహనతో కూడిన విద్య మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తారని అన్నారు. పిల్లలకు చదువుతో పాటు ప్రతిరోజు నీతి కథలు చెప్పడం, ఆటలు ఆడించడం వలన పిల్లల్లో సమాజానికి అవసరమయ్యే నైతిక విలువలు పెంపొందించడంతోపాటు సంపూర్ణ మూర్తిమత్వాభివృద్ధి కూడా జరుగుతుందని వివరించారు. ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు, సమాజం ఆలోచించాల్సిన తరుణం ఆసన్నమైందని అంతరించిపోతున్న మానవ సంబంధాలు, నైతిక విలువలు పెంచి కుటుంబం, సమాజం ఆరోగ్యకర వాతావరణంలో ఉండాలన్నా, తమ పిల్లలను ఉత్తమ భావి భారత పౌరులుగా, ప్రయోజకులుగా తీర్చిదిద్దాలన్నా అది కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే సాధ్యమవుతుందని ఉద్ఘాటించారు. కావున ప్రతి తల్లి,తండ్రి ఆలోచించాలని, అందరూ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీసం నర్సయ్య, వెలమాల భాస్కర్,అప్పాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



























## బక్రీద్ పండుగకు భారీ బందోబస్తు

**విశ్వంభర, సిద్దిపేట :** బక్రీద్ పండుగను పురస్కరించుకుని పోలీసులు జిల్లా వ్యాప్తంగా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటుచేశారు. సీపీ అనురాధ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో శాంతి భద్రతలను దగ్గరుండి పర్యవేక్షించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, ప్రశాంతంగా పండుగ జరుపుకొనేలా చర్యలు తీసుకున్నారు. జిల్లా కేంద్రంలోని ఇక్బాల్ మీనార్ మజీద్ వద్ద సీపీ ఆదేశాల మేరకు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సిద్దిపేటలో ఏసీపీ రవీందర్ రెడ్డి, గజ్వేల్‌లో నరసింహులు, హుస్నాబాద్‌లో సదానందం బందోబస్తులను పర్యవేక్షించారు. టాస్క్‌ఫోర్స్ ఏసీపీ రవీందర్, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ వాసుదేవరావు, టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఉపేందర్, సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ గజ్వేల్ ఇన్‌స్పెక్టర్ సైదా, గజ్వేల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మురళి, హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, పోలీస్ అధికారులు సిబ్బంది బందోబస్తులో పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు మొక్కల పంపిణీ



**విశ్వంభర, హైదరాబాదు :** ఊపిరి తీసే ప్రతి శ్వాసకి మొక్కలు ప్రాణాధారం. ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటితేనే భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన జీవనం అందుతుందని డా. జి.ఎస్. గోపాల్ రెడ్డి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాదు కాచిగూడ లోని జి.వి.ఆర్. కరాటే అకాడమీ డైరెక్టర్ డా. జి.ఎస్. గోపాల్ రెడ్డి విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అనే సంకల్పంతో, చిన్న వయస్సులోనే విద్యార్థుల్లో సహజ సౌందర్యాన్ని కాపాడాలనే భావనను నాటాలని ఉద్దేశించి ఈ కార్యక్రమం నిర్వహించామన్నాడు. విద్యార్థులను మొక్కల సంరక్షణకు ప్రోత్సహిస్తూ, ప్రకృతి మీద ప్రేమను అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అకాడమీ బ్లాక్ బెల్ట్ లు అమృత రెడ్డి ,ఘణ సంతోషిని రెడ్డి ,శాన్వి విద్యార్థులు పాల్గొని మొక్కలను అందుకుని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ చిన్న చర్య పెద్ద మార్పుకు నాంది అవుతుందని డా. జి.ఎస్. గోపాల్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## హన్మకొండ నగరంలో ముగిసిన చదరంగం పోటీలు



**విశ్వంభర, హనుమకొండ జిల్లా:** హన్మకొండ నగరం హంటర్ రోడ్డు విద్యుత్ నగర్ కాలనీలోని వంశీ ట్రస్ట్ భవన్ లో హనుమకొండ చదరంగం సంఘం ఆధ్వర్యంలో అండర్ 15 చదరంగం పోటీలను శనివారం నిర్వహించారు. ఈ చదరంగం పోటీలలో సుమారు 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ చెస్ పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ నుండి పదవ స్థానం వరకు గెలిచిన చెస్ క్రీడాకారులకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎన్ఆర్ఐ పాటిపెల్లి వివేక్ షీల్డ్స్,మెడల్స్ ప్రదానం చేశారు. అనంతరం ఎన్ఆర్ఐ పాటిపెల్లి వివేక్ మీడియాతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ చెస్ కోచర్ చిన్న రాములు శ్రీనివాస్, క్రీడాకారులు,తల్లిదండ్రులు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## లయన్ డా .యస్. రామ చంద్ర రావు కి ఘన సన్మానం



**విశ్వంభర, ఎల్బీ-నగర్ :** ఆచార్య అక్షర తపస్వి ఆచార్య యస్.ఎస్వి రామారావు 85వ జన్మదిన వేడుకలో యస్. ఆర్. ఆర్. చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లయన్ డా .యస్. రామ చంద్ర రావు ను నాంపల్లి లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో ఆచార్య యస్. వీ. రామ రావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ సేవలను గుర్తించి సన్మానించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్య కొలకలూరి ఇసాక్, అనంత పద్మ నాభ రావు, నిత్యానందరావు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలో బీఆర్ఎస్ విలీనం కాబోతుంది

### బీజేపీ అధిష్టానం డైరెక్షన్ లోనే ఈటల అలా మాట్లాడారు? : ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**విశ్వంభర, హైదరాబాద్ :** కేసీఆర్ కుటుంబాన్ని కాళేశ్వరం కేసు నుంచి బీజేపీ కాపాడుతోందని ఆరోపణ కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో బీజేపీ ద్వంద్వ వైఖరిని అవలంబిస్తోందని, కల్వకుంట్ల కుటుంబాన్ని అవినీతి ఆరోపణల నుంచి కాపాడే ప్రయత్నం చేస్తోందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర ఆరోపణలు చేశారు. గతంలో కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంగా మారిందని, అందులో భారీ అవినీతి జరిగిందని స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా అనేక సందర్భాల్లో విమర్శించారని ఆయన గుర్తు చేశారు. శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.



బీజేపీలో బీఆర్ఎస్ విలీనమయ్యేందుకు తెర వెనుక ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆది శ్రీనివాస్ సంచలన ఆరోపణ చేశారు. ఇటీవల బీఆర్ఎస్ నేత హరీశ్ రావు, బీజేపీ నేత ఈటల రాజేందర్ మధ్య జరిగిన సమావేశం ఈ అనుమానాలకు బలం చేకూరుస్తోందని అన్నారు. గతంలో తీవ్ర విమర్శలు చేసిన బీజేపీ నేతలు ఇప్పుడు అందుకు విరుద్ధంగా మాట్లాడుతుండటం ఆ రెండు పార్టీల మధ్య బంధం బలపడుతోందనడానికి నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు."ఎమ్మెల్సీ కవిత చెప్పినట్లుగా బీజేపీలో బీఆర్ఎస్ విలీనం కాబోతోందా? ఈ రెండు పార్టీలు కుమ్మక్కై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దొంగ దెబ్బ తీయాలని చూస్తున్నాయని మేము ఎప్పటినుంచో చెబుతున్నాం" అని ఆది శ్రీనివాస్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై గతంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఇప్పుడు ఈటల రాజేందర్ వ్యతిరేకిస్తున్నారా అని ప్రశ్నించారు. డీపీఆర్‌కు భిన్నంగా మేడిగడ్డ ప్రాజెక్టును ఐదు కిలోమీటర్ల దూరం ఎందుకు జరిపారో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

కాళేశ్వరం అంచనా వ్యయాన్ని రూ.30 వేల కోట్ల నుంచి ఏకంగా లక్ష కోట్లకు ఎందుకు పెంచారని నిలదీశారు. కాళేశ్వరం అవినీతి ఆరోపణల నుంచి కేసీఆర్ కుటుంబాన్ని బయటపడేసేందుకే బీజేపీ ఇలాంటి ఎత్తుగడలు వేస్తోందని ఆయన ఆరోపించారు.గతంలో కాళేశ్వరం నిర్మాణం మొత్తం కేసీఆర్ ఇష్టానుసారమే జరిగిందని, ఆయన తక్షణమే రాజీనామా చేయాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారని ఆయన గుర్తు చేశారు. "మరి ఇప్పుడు మంత్రివర్గం నిర్ణయం ప్రకారమే ప్రాజెక్టు నిర్మించారని ఈటల ఎందుకు అంటున్నారు? బీజేపీ గతంలో చేసిన ఆరోపణలపై ఇప్పుడు ఎందుకు యూటర్న్ తీసుకుంది?" అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాళేశ్వరం విషయంలో బీజేపీ నిజాయతీగా వ్యవహరించాలని, ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలని ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

**విశ్వంభర, చింతపల్లి :** ప్రధాన మంత్రి నరేంద్రమోడీ గడిచిన 11 సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధిని, కేంద్ర ప్రభుత్వ పథకాలను, పహల్గాం ఉగ్రదాడికి వ్యతిరేకంగా చేపట్టిన ఆపరేషన్ సింధూర్ సక్సెస్ లాంటి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని చింతపల్లి బీజేపీ మండల అధ్యక్షులు సముద్రాల నగేష్ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో మండల బీజేపీ బూత్ అధ్యక్షులు, శక్తికేంద్ర ఇంచార్జ్, మండల కమిటీ టీమ్ కు దిశా నిర్దేశం చేశారు. జరగబోయే యోగ డే, డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్, పర్యావరణ పరిరక్షణ దినోత్సవంలో భాగంగా ప్రతి ఒక్క బూత్ లలో మొక్కలు నాటే కార్యక్రమాలను కార్యాచరణ చేసారు. ఈ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా బీజేపీ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు విచ్చేసి రాష్ట్రంలో జరగబోయే స్థానిక ఎలక్షన్ గురించి పలు సూచనలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బీజేపీ నాయకులు, కార్యకర్తలు శక్తి వంచన లేకుండా పని చేయాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలం లోని పల్లె పల్లెలో బీజేపీ జెండా ఎగురవేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు శివర్ల రమేష్, కుకుడపు రామకృష్ణ, ఎగిరిశెట్టి అనిత, వెన్నం శేఖర్, గొడుగు శ్రీనివాస్, పున్న లావణ్య భీమేశ్వర్, బొడ్డు మహేష్, కట్ట సైదులు, వనం శేషు, గొడ్డేటి మధు, ఏర్పుల గిరి, గజ్జె అభినవ్, పాలకుర్ల రాజు, మోర వెంకటరమణ, కొడిదాల శ్రీను, మొగిలమోని మల్లేష్, ఉప్పరమోని కిరణ్, గంగలి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



## బాల సచ్చిదానంద చిన్నారులచే రత్నాకర శర్మకు నృత్యం నీరాజనం

**విశ్వంభర, హైదరాబాదు :** రత్నాకర్ శర్మ పేరున సాంస్కృతిక కార్యక్రమాలు ఆగవద్దని రత్నాకర శర్మ సేవలను కలకాల నిలిచి ఉండేలా చూడాలని బాలబంధు రసమయి అధినేత డాక్టర్ ఎంకే రాము అన్నారు. శ్రీ సచ్చిదానంద కళా పీఠం అధ్యక్షుడు సీనియర్ జర్నలిస్టు ఎం రత్నాకర్ శర్మ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఆండల్ కూచిపూడి నాట్యాలయ సంస్థ ఆధ్వర్యంలో ఆర్టీసీ ఎక్స్ రోడ్ వద్ద ఉన్నటువంటి సిటీ కల్చరల్ సెంటర్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంకే రాము మాట్లాడుతూ సాంస్కృతిక సాహిత్య కార్యక్రమాలను అనేకం నిర్వహించి ఎందరో చిన్నారులను గానసభ రవీంద్రభారతి తెలుగు యూనివర్సిటీ లాంటి గొప్ప వేదికల పై చిన్నారులకు అవకాశం కల్పించి వారిని మరో స్థాయి వైపుకు తీసుకువెళ్లే దిశగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని ఆయన ఆశయాలను ముందు కళాకారులను ప్రోత్సహించే కార్యక్రమాలను నిర్వహించాలని సంస్థ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బాల సచ్చిదానంద చిన్నారులచే రత్నాకర శర్మకు నృత్యం నీరాజనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మ వెంకట్ , వేణు, మాల్యాద్రి , అంజనీకుమారి ,శంభుని , మయూరి , నరేష్ దాదా తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ఆహుతులైన నృత్య గురువులు రాధా , రాజేశ్వరి, కృష్ణకుమారి, అనిత ప్రియదర్శిని, లావణ్య ,రేవతి లను సంస్థ నిర్వాహకురాలు కందాల హరిణి ముఖ్యఅతిథి డాక్టర్ ఎం కె రాము తో కలిసి వారిని సత్కరించారు.



## వికసిత్ కృషి అభియాన్ ద్వారా భూసార పరీక్షలపై అవగాహన

**విశ్వంభర, అనంతగిరి :** మండలంలోని రైతు వేదికలో వికసత కృషి అభియాన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించి నూతన వ్యవసాయ పద్ధతులపై దృష్టి సాధించాలని శాస్త్రవేత్తలు. రైతులు శాస్త్రీయంగా వ్యవసాయం చేస్తే ఆదాయాలు పెరుగుతాయని పేర్కొన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రైతులు పంటలు సాగు చేసుకోవాలని భారత వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ .గోబినాథ్ కే .వి.కే గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ.కిరణ్ తెలిపారు. రైతులకు రాపిడ్ మినీ సాయిల్ టెస్టు కిట్ ద్వారా మట్టిని పరీక్షించి రైతులకు పోషక లభ్యతను వివరించారు.శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ సీజన్ ను దృష్టిలో ఉంచుకుని పంటల సాగులో సుస్థిరమైన పద్ధతులు, శాస్త్రీయతపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పంట ఉత్పత్తి, నేల ఆరోగ్యం, వనరుల నిర్వహణను మెరుగుపరచడంపై రైతులు దృష్టి సారించాలన్నారు. వివిధ పంటలలో విత్తనోత్పత్తి లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పంటల సాగులో ప్రధానంగా వరి, పత్తి ఇతర పంటల విత్తన ఎంపిక లో మెళకువలు, కొనుగోలు సమయంలో పాటించవలసిన జాగ్రత్తలు వివరించారు. వరి సాగులో వెదజల్లే పద్ధతి ద్వారా రైతుల పెట్టుబడి తగ్గించి దిగుబడి పొందవచ్చని దాని వల్ల అధిక లాభాలు కలుగుతాయని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భారత వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ గోబీనాథ్, కే .వి.కే గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ.కిరణ్, ఫీల్ ఆఫీసర్ సంతోష్, రైతులు దితరులు పాల్గొన్నారు.

## అంబర్పేటలో బక్రీద్ వేడుకలు



**విశ్వంభర, హైదరాబాదు :** మేనేజింగ్ కమిటీ ఈద్గా అంబర్ శాబాబా అంబర్పేట ఆధ్వర్యంలో బక్రీద్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థన ఏర్పాట్లతో సజావుగా సాగిన ప్రార్థనలు. శనివారం ఉదయం అంబర్పేట మున్సిపల్ మైదానంలో ముస్లింలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పులి జగన్ ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఫరూక్ ద్దీన్, ఎంఐఎం నాయకుడు సమీముల్లా, సయ్యద్ రహీముద్దీన్, మోసిన్, మమ్మన్ హష్మీ, అఖిల్ బాబా, తాహెర్, అహ్మద్ ఖాన్, అబ్దుల్ ఖదీర్, అఫ్రోజ్ పటేల్ , సద్దాం తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలో పాల్గొన్న టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



**విశ్వంభర, సంగారెడ్డి:** సదాశివపేట మండలం పెద్దపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను తెలంగాణ పరిశ్రమల మౌలిక సదుపాయాల చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అర్హులైన ప్రతి పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చింది అన్నారు. పేదప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి,ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు,హౌసింగ్ ఏఈ మాధవరెడ్డి,కాంగ్రెస్ నాయకులు చింటూ గౌడ్,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## వర్తక వ్యాపారులతో ఎసిపి నర్సయ్య సమావేశం

### - రాజీవ్ చౌరస్తాలో సీసీ కెమెరాలు ప్రారంభించిన ఏసిపి నర్సయ్య



**విశ్వంభర, పాలకుర్తి:** నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదం చేస్తాయి అని వర్ధన్నపేట ఎసిపి నర్సయ్య తెలిపారు. శనివారం పాలకుర్తి మండలం కేంద్రంలో రాజీవ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రారంభించిన ఏసిపి నర్సయ్య స్థానిక వర్తక వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాలకుర్తి మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ప్రతి గ్రామంలో అవసరం ఉన్నా చోట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు వర్తక వ్యాపారులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సామాజిక బాధ్యతలో భాగంగా వ్యాపారులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని నేరాలను అరికట్టేందుకు తమ వంతు కృషి చేయాలని సూచించారు. సామాజిక కార్యకర్తల సహకారం తీసుకుని పాలకుర్తి మండలం పరిధిలోని ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని పర్యవేక్షించేలా స్థానిక పోలీస్ స్టేషన్ కు అనుసంధానించే ప్రయత్నం చేయాలి అని తెలిపారు. ఈ సమావేశంలో సీఐ మహేందర్ రెడ్డి,ఎస్ ఐ పవన్ కుమార్ స్థానిక వర్తక వ్యాపారులు పాల్గొన్నారు.




## వికసిత్ కృషి అభియాన్ ద్వారా భూసార పరీక్షలపై అవగాహన


**విశ్వంభర, అనంతగిరి :** మండలంలోని రైతువేదికలో వికసత కృషి అభియాన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించి నూతన వ్యవసాయ పద్ధతులపై దృష్టి సాధించాలని శాస్త్రవేత్తలు. రైతులు శాస్త్రీయంగా వ్యవసాయం చేస్తే ఆదాయాలు పెరుగుతాయని పేర్కొన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రైతులు పంటలు సాగు చేసుకోవాలని భారత వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ .గోబినాథ్ కే .వి.కే గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ.కిరణ్ తెలిపారు. రైతులకు రాపిడ్ మినీ సాయిల్ టెస్టు కిట్ ద్వారా మట్టిని పరీక్షించి రైతులకు పోషక లభ్యతను వివరించారు.శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ సీజన్ ను దృష్టిలో ఉంచుకుని పంటల సాగులో సుస్థిరమైన పద్ధతులు, శాస్త్రీయతపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

పంట ఉత్పత్తి, నేల ఆరోగ్యం, వనరుల నిర్వహణను మెరుగుపరచడంపై రైతులు దృష్టి సారించాలన్నారు. వివిధ పంటలలో విత్తనోత్పత్తి లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పంటల సాగులో ప్రధానంగా వరి, పత్తి ఇతర పంటల విత్తన ఎంపిక లో మెళకువలు, కొనుగోలు సమయంలో పాటించవలసిన జాగ్రత్తలు వివరించారు. వరి సాగులో వెదజల్లే పద్ధతి ద్వారా రైతుల పెట్టుబడి తగ్గించి దిగుబడి పొందవచ్చని దాని వల్ల అధిక లాభాలు కలుగుతాయని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భారత వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ గోబీనాథ్, కే.వి.కే గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ.కిరణ్, ఫీల్ ఆఫీసర్ సంతోష్, రైతులు దితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి మూడో వార్షికోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే



**విశ్వంభర, వలిగొండ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం శ్రీశ్రీశ్రీ శీతల పరమేశ్వ రి బొడ్రాయి మూడో వార్షికోత్సవ పూజా కార్యక్రమంలో కుటుంబ సమేతంగా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మార్కెట్ చైర్మన్ భీమ్లా నాయక్, మాజీ ఎంపీటీసీ బత్తిని కసిరెడ్డి నీరజ, సహదేవ్, కొండూరు భాస్కర్, వలిగొండ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




SOLIS
EYE CARE HOSPITALS
ECIL : +91 40 4002 8855, 9515999405
Malkajgiri: +91 40 4854 1234, 9515999407
Sainikpuri: +91 40 4950 7523, 9515999408
వైశ్య వికాస్ వేదిక
Values Vision Victory
ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగు
ప్రతిభ పురస్కారాలు - 2025
కార్యక్రమానికి విచ్చేయుచున్న
వైశ్య విద్యార్థినీ, విద్యార్థులకు,
కుల బాంధవులకు, మరియు అతిథులకు
స్వాగతం - సుస్వాగతం
ఎన్. రామాంజనేయులు (రాము)
చైర్మన్ - సోలిస్ ఐ హాస్పిటల్స్
SOLIS
సోలిస్ ఐ కేర్ హాస్పిటల్ ప్రై లిమిటెడ్.,
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్, హైదరాబాద్ - 500062. తెలంగాణ
www.soliseyecare.com | info@soliseyecare.com
NABH
ACCREDITED


వైశ్య వికాస్ వేదిక
ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగు
ప్రతిభ పురస్కారాలు - 2025
కార్యక్రమానికి విచ్చేయుచున్న
వైశ్య విద్యార్థినీ, విద్యార్థులకు,
కుల బాంధవులకు, మరియు అతిథులకు
స్వాగతం - సుస్వాగతం
Values Vision Victory
శ్రీ జారె ఆదినారాయణ గారు
ఎమ్మెల్యే - అశ్వారావుపేట
డా॥ కొదుమూరి దయాకర్ రావు
కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ స్టేట్ సెక్రెటరీ
సమాచార హక్కు వికాస సమితి ఉపాధ్యక్షులు
వైశ్య వికాస వేదిక ట్రస్టీ, టీఎఫ్‌సీసీ ఈసీ మెంబర్